# శకుంతల

(నాటికల సంపుటి)

ప్రొఫెసర్ ఎం.వి. రామశర్మ



తెలుగు విద్యార్థి

# శకుంతల

(నాటికల సంపుటి)

ఆంగ్లమూలం :

ప్రొఫెసర్ ఎం. ఎ. రామశర్మ

తెలుగుసేత :

అయినంపూడి గురునాథరావు

తెలుగు విద్యార్థి ప్రచురణలు
మచిలీపట్నం

ప్రతులు :
1000

ప్రథమ ముద్రణ :
1982

మూల్యం : రు. 10-00

ముద్రణ :
తెలుగు విద్యార్థి ప్రింటర్సు
మచిలీపట్నం

# శకుంతల

# పాత్రలు

1. దుష్యంతుడు
2. కణ్వుడు
3. శకుంతల
4. ప్రియంవద
5. అనసూయ
6. మునిబాలకులు
7. ముని బాలికలు
8. శార్ఙ్గవక్షి

# మనవి

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యాయులు ప్రొఫెసర్ యం.వి. రామశర్మ ఆంగ్లంలో వ్రాసిన "Sakuntala, Towards Marriage, Carnival" అనే మూడునాటికలకు ఆంధ్రానువాదం ఈ సంపుటి.

శకుంతల మూడంకాల నాటిక.. శర్మగారు దీన్ని కాళిదాసు అభిజ్ఞాన శాకుంతలాన్ని ఆధారంగా వ్రాసినా, పాత్రలచిత్రీకరణంలో ముఖ్యంగా శాకుంతలపాత్రను చిత్రీకరించడంలో వారు అనుసరించిన క్రొత్తపోకడలు ఇతివృత్తానికి ఎంతో వన్నెచేకూర్చాయి.

యౌవనారంభంలో అందాలు చిందిస్తున్న కన్యగా మొదటి అంకంలోనూ, పరిత్యక్తగా రెండవ అంకంలోనూ పరిపూర్ణ స్త్రీమూర్తిగా చివరిఅంకంలోనూ శకుంతలను వివిధస్థాయిలలో అతి రమ్యంగా పరిచయం చేశారు శర్మగారు.

రెండవనాటిక 'పెళ్లంటే' లో స్వల్పమైన స్పర్థలతో విడిపోయిన దంపతులను తిరిగి కలుపుతారు. చదువూ సంస్కారం గల కథానాయకుని ప్రియురాలు ప్రేమకు పరమార్థం త్యాగం కాని స్వార్థం కాదని ఉద్బోధిస్తుంది.

చివరినాటిక 'తిరునాళ్లు' జీవితానికి కొన్ని ఆదర్శాలు వుంటాయనీ, అదికేవలం వినోదభరితమైన తిరునాళ్లు కాదని వివాహమనేది సమాన స్థాయిలోని వ్యక్తులమధ్య జరగడం వాంఛనీయమని వ్యక్తంచేస్తుంది.

మొదటి రెండు నాటికలు లోగడ 'తెలుగు విద్యార్థి'లో ధారావాహికంగా ప్రకటించ బడ్డాయి- అత్యంత సరళమూ, మృదుమధురమూ అయిన తెలుగులో అనువదించ బడిన ఈ నాటికలు సహృదయ హృదయ రంజకం కాగలవని మా ఆకాంక్ష.

ఈ నాటికలను శ్రీ అయినంపూడి గురునాధరావుగారు అనువదించారు. వీరు తెలుగు సాహితీ లోకానికి అపరిచితులు కాదు. లోగడ శ్రీ శర్మగారి 'The Bliss of Life' అనే ఆంగ్ల నవలను 'క్షేత్రయ్య' పేరుతో వీరు చేసిన అనువాదం తెలుగు పాఠకులను ముగ్ధులను గావించిన విషయం సువిదితం. తెలుగు విద్యార్థి ప్రచురణగా దాన్ని కూడా మేమే ప్రచురించాం.

ప్రచురణ శాఖాధిపతి
తెలుగు విద్యార్థి ప్రచురణ

# శకుంతల

కణ్వాశ్రమం ప్రశాంతంగా అహ్లాదజనకంగా వుంది. మృగాలూ పక్షులూ నదురూ బెదురూ లేకుండా స్వేచ్ఛగా సంచరిస్తున్నాయి. మృగయుల వల్లగాని ఇతర ధానుష్కుల వల్లగాని వాటికి అక్కడ ఏ విధమైన భయమున్నూ లేదు. అది వసంతఋతువు. వసంతాగమంతో ప్రకృతి పులకించి తిరిగి పరువాన్ని సంతరించుకుంటోంది. ఆశ్రమభూమి అంతటా వికసించిన పూల వాసనలు గుభాళిస్తున్నాయి.

మృగయా వినోద పరిశ్రాంతుడైన దుష్యంత చక్రవర్తి కణ్వ మహర్షి ఆశీస్సులర్థించి మనోహరమైన ఆ తపోవనంలో అడుగుపెట్టాడు. ఆ సమయంలో అతడు రాజోచిత వస్త్రాభూషలను పరిత్యజించి వినీత వేషంలో వున్నాడు. ఆశ్రమ ప్రాంతంలో అడుగుపెట్టగానే అతని దక్షిణ నేత్రం స్పందించింది. అనూహ్యంగా అతనిలో ఏదో నూతనో త్తేజం

కలిగింది. తనకక్కడ ఏమి శుభం కలగనున్నదో అతనికి అవగతం కాలేదు.

ఒక మృదుల స్వరం వినవస్తూంది.

దుష్యంతుడు : (ఆత్మగతం) అహో! ఇక్కడ ఎవ్వరో ముని కన్యలున్నారు. ఏమి! ఆ సౌందర్యాతిశయం! (చెట్లచాటునుండి వారిని కుతూహలంతో పరికిస్తాడు.)

శకుంతల : (చెలికత్తెలతో) ఈ లతా నికుంజాలకు జలసేచనం చేసి మనం మన విధిని తొందరగా నిర్వర్తించుకొని పోదాం.

ప్రియం : ఏం? అంత తొందరేం వచ్చిందని?

శకుంతల : నిజమే. తొందర ఏమీ లేదులే. అస్తంగతుడవుతూన్న సూర్యుడూ ఉదయిస్తున్న చంద్రుడూ చూడు ఎంత ముగ్ధమోహనంగా ఉన్నారో?

దుష్యంతుడు : (ఆత్మగతం) వాస్తవంగా ఈమె అచ్చం ప్రకృతి కాంత అనుగుబిడ్డ.

ప్రియం : శకుంతలా! మీ జనకపాదులు కణ్వులకు నీ మీదకన్న ఈ సుమనికుంజాలమీదనే అధికానురాగం వున్నదనుకుంటా. లేకపోతే కుసుమ సుకుమారివైన నిన్నిట్టి కర్కశ విధికి వియోగిస్తారా?

దుష్యంతుడు : (ఆత్మగతం) నిజంగా ఈమెను సుమ కోమలాంగి అనడంలో అత్యుక్తిలేదు. దరవికసిత కుసుమాల్లోని సౌకుమార్యాన్నీ నైర్మల్యాన్నీ ఈమె పుణికి పుచ్చుకున్నది.

శకుంతల : ప్రియం! అలా అనకు. ఈ పూపొదరిండ్లు నా అనుగు సఖియలు. వీటికి దోహదం చెయ్యడంలో నాకు ఎంతో ఆత్మతృప్తి కలుగుతుంది. వీటిమీద నాకు సోదరీ ప్రేమవుంది.

ప్రియం: ఇదిగో! ఈ లతలను చూడు. అవి వికసించే ఋతువు ముగిసినట్లుంది.

శకుంతల: ఔను. నిజమే. (ఒకింత ఇబ్బందిని అభినయిస్తూ అనసూయ వంక తిరిగి) అనసూయా! ఇలారా. ఈ ముడి కొంచెం వదులు చెయ్యి. (రవిక వెనుకగా వున్న ముడి చూపిస్తూ) ప్రియం ముడిని గట్టిగా బిగించింది. అబ్బ!

ప్రియం: (నవ్వుతూ) కొంటెపిల్లా! నీవు నన్ను నిందిస్తావెందుకు? నీలో మొలకెత్తుతూన్న ఎల జవ్వనాన్ని నిందించాలి కాని.

దుష్యంతుడు: (స్వగతం) ఆమె అన్నదినిజం. శకుంతలలో ఇప్పుడు నవ యౌవనం తొంగిచూస్తోంది. ఆమె మందగమనమే ఆమె యౌవన ప్రాదుర్భావాన్ని వ్యక్తం చేస్తోంది.

శకుంతల: ప్రియం, అనసూ. ఆ చూతవృక్షాన్ని చూడండి. ఆపాద మస్తకం ఎలా విరియబూసిందో! ఇప్పుడేకదా! కోకిల మృదుమధురంగా స్వనించేది?

ప్రియం: ఆ చెట్లక్రింద వుండే నీవు సరిగ్గా దాన్ని అల్లుకొనిపోయిన లతలాగా వున్నావు.

శకుంతల: నీవేమీ పొగడనక్కరలేదులే,

దుష్యంతుడు: (కుతూహలంతో) ఏం? ఆమె నిజంగా ప్రియం అన్నట్లు గానే ఉంది. ఆమె బాహువులు సుకుమార లతల్లాగానూ, పెదవులు అరవిచ్చిన మొగల్లాగానూవున్నాయి.

ప్రియం: శకుంతలా! ఈ మల్లెతీగనుచూడు. బలిష్ఠంగా వున్న ఈ సహకార వృక్షాన్ని ఎలా పెనవేసుకుని పోయిందో!

శకుంతల : (దానివంక నిశితంగా చూస్తూ) హాయి, హాయి, విడదీయ డానికి వీలు లేకుండా అవి పరస్పరం గాఢంగా పెనవేసు కుని ఎంతో మనోజ్ఞంగావున్నాయి. దుర్భర వస్తువు బలపడా శ్రయాన్ని కాంక్షించటం సహజమే కదా! అబ్బ! ఎంత చక్కని జంట యిది!

ప్రియం : (ఫక్కుననవ్వి) అనసూయా! శకుంతల ఆ తీగెను అంత నిశితంగా ఎందుకు చూస్తోందో ఎలా పొంగిపోతోందో నీవు ఊహించావటే!

అనసూయ: లేదే! ఏం?

ప్రియం : ఆమె ఇప్పుడు ఎక్కడో వూహా లోకాల్లో ఎగిరిపోతోంది. ఆ లతలాగానే తానుకూడా తనకు ఆశ్రయ భూతుడైన ప్రియుణ్ణి చూచుకుని అతని సందిటలో కరిగిపోవాలని కలలుకంటోంది.

శకుంతల : నీకే అలాంటి కోరిక వుందేమో! నాకు ఏమీలేదు.

ప్రియం : శకుంతలా! అదిగో! ఆవాసంతలతికను చూడు. నీ తండ్రిగారికి దానిమీద అమితమైన అనురాగం.

శకుంతల : (దగ్గరగావెళ్ళి సంతోషంతో గంతులు వేస్తుంది) అకాలమైనా ఈ తీగె ఎంతమొగ్గ తొడిగిందే! అబ్బ! మనోహరంగా ఎంత వుందో: రండే. రండి.

ప్రియం : (అనసూయతో కలిసి అక్కడకు పరుగుపెట్టి) ఇది ఒక శుభారంభాన్ని సూచిస్తోంది. అదేదో తెలుసా? నీపరిణయం.

శకుంతల : (సిగ్గుతో) కొంటెతనం మాను. నీ వూహాలన్నీ ఈ రోజున ఎందుకో, ప్రేమమీదికి పెండ్లిమీదికి పోతున్నాయి?

ప్రియం : (గంభీరంగా) నేను నిజం చెపుతున్నా, నీ తండ్రిగారుఅలా అంటూండగా నేను విన్నాను.

అనసూయ : అంచేతనే శకుంతలకు ఆ తీగెమీద అంత ప్రత్యేకమైన ఆసక్తి.

శకుంతల : (ఆత్మ సమర్థనంకోసం) లేదు. అదేమీకాదు. నా దృష్టిలో అన్ని లతలూ ఒక్కటే.

దుష్యంతుడు: (స్వగతం) ఆహో! ఎంతటి రమణీయాకృతి! ఆమె అమాకత్వం. మనోజ్ఞకత్వం హృదయావర్జకంగా వున్నాయి. ఆమెపై తెరలుతెరలుగా వీచే పిల్లగాలుల్లాగా ఆమె ఊహాలు ఎంతో స్వేచ్ఛగా వున్నాయి. ఇది నా జీవితంలో ఒక శుభ దినం.

శకుంతల : ప్రియం. చూడు. సూర్యుడు అస్తంగతుడవుతున్నాడు. చంద్రుడు వుదయించబోతున్నాడు. అయిన ఆలస్యం ఏలాగో అయింది ఉదయచంద్రుని సౌందర్యం చూచి ఆనందిద్దాం. వృక్షావరోధం లేకుండా ఆ ఆరుబయటికి పోయి చూద్దాం. పదండి.

[దుష్యంతుడు అంతర్హితుడై వున్నవైపుకే వారు పరుగెత్తుకుని పోతారు. అతను వారి కంటబడకుండా తప్పించుకోవాలని యత్నిస్తాడు. కాని ఆ ప్రయత్నంలోనే అతను అనుకోకుండా వారికి అభిముఖంగా వస్తాడు. అతణ్ణి చూడగానే వారుఆశ్చర్యచకితులై నిలబడిపోతారు. దుష్యంతుడున్నూ కొంచెం తబ్బిబ్బుపడతాడు]

ప్రియం : (ధైర్యంతెచ్చుకొని) ఆర్యా! స్వాగతం. మా ఆశ్రమానికి దయచేయండి. అతిధిని సత్కరించటంమావిధి.అనసూయా! అతిధి పూజకు పువ్వులూ, పండ్లూ తీసుకునిరా. పో.

దుష్యంతుడు  వద్దు, వద్దు. మీ ముద్దుమాటలే చాలు. అతిథి సత్కారాలు అక్కరలేదు నారాక మీ ఆనందానికి అవరోధం కల్పించ లేదు కదా!

ప్రియం. లేదు లేదు. ఇది వెన్నెలరాత్రి అవడంచేత మా శకుంతల చంద్రోదయ రాగాన్ని చూడాలని ఉవ్విళ్ళూరుతోంది. అంచేత మేం ఆ శాద్వల ప్రదేశంలో కూర్చుండి చూడా లని బయలుదేరాం.

దుష్యంతుడు, అయితే వెళ్దాం, పదండి. నేను మిమ్మల్ని నిరోధించను.

[అందరూ పచ్చికబయలు చేరుకుంటారు. దుష్యంతుడు వుపవిష్టుడై వారిని కూడా కూర్చోమంటాడు. పచ్చికమీద వారందరూ అతనికి అభిముఖంగా కూర్చుంటారు.]

దుష్యంతుడు. (వారిని వుద్దేశించి) ఈ సుందరవనంలో మిమ్మల్ని చూడ డానికి సంతోషిస్తున్నాను. మీరు ఈ వన లతలను ఎంతో శ్రద్ధాశక్తులతో పరిపోషిస్తున్నారనుకుంటాను.

ప్రియం: ఆ ఖ్యాతి అంతా మా శకుంతలకే దక్కాలి. ఆమె అను రాగానికి పాత్రములైనవే ఈ లతలన్నీన్నీ.

శకుంతల: (బెరుకుబెరుకుగా చూస్తూ) ప్రియం. అతిశయోక్తులు చాలించు.

దుష్యంతుడు. అదివాస్తవం. అందులో సందేహానికి తావులేదు. ఈ ప్రాకృతిక సంపదమీద నీకుగల ఆదరాభిమానాల్ని నీ చూపులే అభివ్యక్తం చేస్తున్నాయి.

శకుంతల. (స్వగతం) కాని ఆ ఆదరం ఇప్పుడు అనురాగంగా మారుతోంది. ఏమిటీ వింత? నా హృదయాన్ని ఇట్టే హరించిన ఈ పరదేశి యెవ్వరో?

అనసూయ: ఆర్యా! మీరు మా యెడల ఎంతో సౌజన్యం చూపుతున్నారు. మీరు ఏ రాజవంశాన్ని అలంకరింవారో! ఇక్కడకు మీ రాకలోని అంతర్యం ఏమిటో మేం తెలుసుకోవచ్చునా?

శకుంతల. (స్వగతం) నేను తెలుసుకోదలచుకున్నది సరిగ్గా అదే! హృదయమా! నీవు అప్పుడే ఆతనికి లోబడ్డావు.

దుష్యంతుడు ఋష్యాశ్రమాలంటే నాకు అపారభక్తి. అందేత నేను కణ్వులవారిని దర్శించిపోదామని వచ్చాను. నాపేరు దుష్యంతుడు (అందరూ ఆశ్చర్యంతో ఒకరివంక ఒకరు చూస్తారు)

శకుంతల (తనలో) ఆఁ. ఈయన దుష్యంతమహారాజా!

దుష్యంతుడు: (అనసూయా ప్రియంవదలతో) మీచెలికత్తె వంశాధికాన్ని గురించి తెలుసుకోవాలని కుతూహల పడుతున్నాను మహర్షి కణ్వులు బ్రహ్మచర్య నిష్ఠాగరిష్ఠులుకదా! ఆయనకు ఈమె కుమార్తె ఎట్లు కాగలదు?

అనసూయ. ఈమె మేనకా కౌశికుల తనూజ. ఆరణ్య భూముల్లో విడిచి పెట్టబడిన ఈమెను కణ్వులు తీసుకొని వచ్చి పుత్రికాప్రాయంగా పెంచి పెద్దదాన్నిచేశారు. అలా ఈమె ఆయనకు దుహిత అయింది.

దుష్యంతుడు: అయితే ఈమెరాజర్షి విశ్వామిత్రునకు అప్సరోంగనయందు జన్మించినదన్నమాట. అందేతనే ఈమెలో రాజసమూ రాసిక్యమూ ఫుట్టిపడుతున్నాయి అందంలో రాణివాసాన్ని

మించింది. అతిసామాన్యాలైన నారచీరెలు ధరించినప్పటికీ ఈమె ఒక మహారాజ్ఞిలా ఎంతో ఠీవిగావుంది. ఒక అప్సర స్త్రీలా మనోజ్ఞంగా వుంది. (హఠాత్తుగా ఆగిపోతాడు)

ప్రియం : ఆర్యా! మీరింకేదో చెప్పాలనుకుంటూన్నట్లుంది!

శకుంతల : (వారిస్తుంది)

దుష్యంతుడు: ఔను, నేను అడగవలసిన ప్రశ్న ఇంకోటివుంది, ఏతావతా మీ చెలికత్తె ఆజన్మాంతం బ్రహ్మచారిణిగా ఈ ఆశ్రమం లోనే వుంటుందా? లేక....

ప్రియం : ఔను! మేం సహజంగా భౌతికసుఖాలు త్యజించి నియమ బద్ధమైన పవిత్ర జీవితాన్నే గడపవలసివుంటుంది. కాని కణ్వులు ఈమెకు వివాహం చెయ్యాలనే తలంపుతోనే వున్నారు.

దుష్యంతుడు: (స్వగతం) నేను నిజంగా అదృష్టవంతుణ్ణి. నా ఆశలు ఫలించే అవకాశంవుంది-ఉదయిస్తూన్న చంద్రుడు నా ఆశ లకు దోహదం కల్పిస్తూన్నాడు (ప్రకాశంగా) ఆ మాట వినడానికి నేను ఎంతో సంతోషిస్తూన్నాను.

శకుంతల : (సిగ్గుతో తలవంచుకొని ముంగోపం నటిస్తూ) ప్రియం. నేను వెళ్ళిపోతున్నా. ఈ రోజు నీ వాచాలతకు అంతు లేకుండా వుంది.

ప్రియం: (ఆమె చేయిపట్టుకొని) నీవు కూర్చోవా! హఠాత్తుగా లేచి పోయి అతిథిదేవుల్ని అవమానించటం తగదు.

దుష్యంతుడు: (శకుంతలతో) కొద్దిసేపుండమని నా అభ్యర్థన.

శకుంతల : (కూర్చుని తనలో) వాస్తవానికి ఈ ప్రదేశం విడిచి వెళ్ళా లని నాకెప్పుడూలేదు. ఇదినన్నెంతో వ్యామోహపరుస్తోంది

ప్రియం : (వేళాకోళంగా) శకుంతలా! నీవిప్పుడు విజితవయ్యావు. నేను వుండమంటే నీవు వినలేదు. కానిమహారాజులు ఆజ్ఞ ర్థిస్తే వుండిపోయావు.

శకుంతల : పో. పెంకెదానా! నీవెప్పుడూ ఇంతే!

అనసూయ : ఆర్యా! ఆలస్యం అవుతోంది. మా జనని గౌతమి మాకోసం ఎదురుచూస్తూ వుంటుంది. సెలవా?

ప్రియం: ఔను. వెళ్దాం.

శకుంతల : (వెళ్ళడానికి ఇష్టంలేక కొన్ని అడుగులువేసి) ప్రియం. నా చేలాంచలం పూపొద రెమ్మలకు పట్టుకున్నది. దాన్ని విడదీసుకుని వచ్చేదాకా ఆగండి. వస్తూన్నా. (ఆమె గ్రీవాభంగాభిరామంగా వెనుదిరిగి కావాలనిజాగుచేస్తూ దుష్యతుంణ్ణి ఒకసారి ఓరకంట చూస్తుంది. తర్వాత చెలికత్తెలను కలుసుకొని హృదయభారంతో వెళ్ళిపోతుంది)

దుష్యంతుడు: (నిట్టూర్పుతో) ఆమె వెళ్ళిపోయింది. కాని నేను ఈ ప్రదేశాన్ని విడిచి వెళ్ళలేకున్నాను. ఈ ప్రదేశం నాకు ఎంతో ఆహ్లాదజనకంగా అతిలోక రమణీయంగా వుంది శకుంతలా! నీవు నా పాలిటి అప్సరవు. విధి నిన్ను నా దేవేరిగా సృజించాడని నేను విశ్వసిస్తున్నాను. (విష్క్రమణం) [తెర.]

## మొదటి అంకం — రెండో దృశ్యం

(సాయంసమయం. ప్రశాంతంగా మనోమోహకంగా వుంది. వసంతం నిండు పరువం సంతరించుకుంది. కణ్వుని తపోవనం అంతా వికసించిన పువ్వులతో నయన పర్వంగా వుంది. తపోవనం మధ్యగా నిర్మలజలపూరితమైన సెలయేరు గలగలమని ప్రవహిస్తోంది.పక్షులు బృంద గానం చేస్తున్నాయి. హరిణ శాబకాలు అటూ ఇటూ స్వేచ్ఛగా తిరుగు తున్నాయి. పిచ్చుకలు కిచకిచ లాడుతున్నాయి. ఆశ్రమవనం అంతటా దివ్యానందం వెల్లివిరుస్తోంది. శకుంతల ఆశ్రమంలో అడుగు పెట్టింది. మల్లికా ప్రసూనాలు మాలతీసుమాలూ ఆమెకు స్వాగతం పలికాయి. ఆనందంతో పరవశించిపోతూన్న ఆమెతోపాటు ప్రకృతియావత్తూపులకించి పోయింది. మందపవనాలు ఆమె అరుణ కపోలాలను మృదువుగా స్పృశిస్తూ ఆమెలో తీయని కోర్కెలను రేకెత్తిస్తూన్నాయి. ఆమె కాషాయ వల్కలాలు ధరించివుంది. విరబూసిన మామిడి చెట్లమీద కోయిల కుహూ కుహూ రావాలు శ్రవణసుభగంగా వినవస్తూన్నాయి. శకుంతల ఆ కలకూజితాలను మధురస్వరంతో అనుకరిస్తోంది. వాటిల్లోని ఐంద్రజాలికశక్తి శకుంతలకు హృదయోత్తేజాన్ని కల్పిస్తోంది.)

శకుంతల : (ఆత్మగతం అహో! ఈపికస్వనం ఎంత మనోహరంజకంగావుంది. మహారాజా! నీవు నాలో ఏదో నవ్యావేశాన్ని రేకెత్తించావు. నాకు నీ దర్శనభాగ్యం కలగడానికి ముందు ఈ తరులతలు నాకు ఎంతో మనోనిర్వృతిని కల్పించేవి. నేనిప్పుడు అగతికను. ప్రేమకు దూరమయ్యాను. నీ సమక్షంలో నేను వాటి సాంగత్య సౌఖ్యాన్ని అనుభవించలేకుండా వున్నాను. (కొన్ని అడుగులు ముందుకు వేసి

సుమసౌరభాన్ని అఘ్రాణిస్తూ మందస్వనంతో) అతనిపై నేను ఎందుకు ఆశలు పెంచుకుంటున్నానో? నా వూహలకు అందకుండావుంది. యాదృచ్ఛికంగా నేడు కూడా నాకు ఆతని సమాగమంలభిస్తే ఎంతహాయిగా వుంటుంది! అపుడు పక్షుల మధురకూజితాలు మఱింత మధురంగా వుంటాయి. సుమసంతతుల మధుర సుగంధాలు మఱింత మధురంగా వుంటాయి. ప్రకృతి మఱింత అహ్లాద జనకంగావుంటుంది.

(అనసూయా ప్రియంవదా వచ్చి పరవశత్వంతో మైమరచివున్న శకుంతలను చూస్తారు. ప్రియంవద సవ్వడి చేయకుండా అడుగులో అడుగు వేస్తూ వెళ్ళి శకుంతల కళ్ళుమూస్తుంది)

ప్రియం: శకుంతలా! నేనెవ్వరినో చెప్పుకో.

శకుంతల: (చేతితో తడిమిచూస్తూ) ప్రియంవుకావూ!

ప్రియం: (కుతూహలంతో) నీవీరోజు ఏదోపారవశ్యంలో వున్నట్లున్నావ్. కోయిల నీకు మైమరపు కలిగించేంత మనోజ్ఞంగా వుందా?

శకుంతల: కోయిలకాదు. దాని కలకూజితం, అది నా శరీరంలోని నరనరాన్ని స్పందింపజేస్తోంది. ఆ మధురస్వరం నాలోఏవో మధురానుభూతులను ఉద్దీప్తం చేస్తోంది.

ప్రియం: మధురానుభూతులే! అయితే అది ప్రణయానురాగమై వుండాలి.

శకుంతల: (ఆత్మగతం) ఈమె నా హృదయగత భావాన్ని సరిగ్గా వ్యక్తంచేసింది. (ప్రకాశంగా) ప్రణయానురాగమేమిటే?

నాకేం తెలుసు? కాని ఎందుకో ప్రకృతిగత వస్తుజాలంమీద ఈనాడు నాకు ఒక గ్రుడ్డి అభిమానం ఏర్పడింది.

ప్రియం. నిజం. వన సీమల్లోనూ, కొండకోనల్లోనూ వుంటే నీ హృదయం ఆనందమగ్నమౌతుంది, మనశ్శాంతిలభిస్తుంది. చంద్రోదయం నీలో అవ్యక్తమైన ఆనందోత్సాహాన్ని ఉద్దీప్తం చేస్తూంది.

అనసూయ. శకుంతలా! నీ ఎలజవ్వనం నీకు మత్తెక్కిస్తోంది. యౌవనోద్రేకం నీలో పొంగి పొరలిపోతోంది.

ప్రియం. అనసూయా! నిజమే, అందులో అబ్బురమేముందే! ఆమెకిప్పుడు యౌవన ప్రాదుర్భావంయొక్క పరిపూర్ణానుభూతి కలిగిందికాబోలు! కోకిల కలస్వనం ఆమెను ఉత్తేజపరుస్తోంది. ఒకదానినొకటి గాఢంగా పెనవేసుకుని వున్నలతలు ఆమెకు జీవరాసుల పరస్పర ప్రణయానుబంధాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

శకుంతల ప్రియం నీవు నా సౌందర్యోపాసనను అతిశయింపజేసి వర్ణిస్తున్నావు.

అనసూయ. ప్రియం. నిన్న దుష్యంతచక్రవర్తి ఇక్కడకు రావడం నీకు జ్ఞాపకంలేదా! మన చెలిమీద ఆయనకెంత వ్యామోహమో! శకుంతలలో పొడచూపిన ఈ మార్పు అంతా ఆయన సందర్శన ఫలమే.

శకుంతల (ఏదో పరధ్యానంలో వుంటుంది)

ప్రియం. అనసూయా! నీవు పొరబడుతున్నావు. ప్రకృతి ధర్మాన్ని ఎవరు వుల్లంఘించగలరే? శిశిరం తర్వాత వసంతం

ఎందుకువస్తుంది? ప్రకృతి పరివర్తిన శీలం. ఆమెలో మొలకెత్తుతూన్న నవయౌవనం ఆమెలోని శృంగారాన్ని ఉద్దీతం చేస్తోంది.

అనసూయ: కాని నిప్పు దానంతట అది జ్వలింపదు. అలాగే ప్రేమ కూడా దుష్యంతుడు ఆమెలో ప్రేమజ్వాలను వుద్దీప్తం చేశాడు. ఆయన ఎంత గంభీరంగా వున్నాడే!

శకుంతల: (వెంటనే) ఔను. నిజం. (ఉద్రేకంలో) అతని వర్తన ఎంతో సౌమ్యంగా సరసంగా వుండి. మాట తీరు ఎంతో మృదులంగా ఆకర్షకంగా వుంది,

అనసూయ: (సాకూతంగా) ఈమె మాటలు కేవలం ప్రేమవ్యంజకాలే కాదు. ఈమె ప్రేమకు వశంవద అయినట్లున్ను తెలియ జేస్తున్నాయి.

శకుంతల : (తనలో) ఔను. నిజమే. (ప్రకాశంగా) నీవు నాకేవో లేని ఉద్దేశాలను ఆపాదిస్తున్నావు. అతనంటే నాకు ప్రత్యేకమైన అభిప్రాయమేమీ లేదు.

అనసూయ: అతనంటే ఎవరు? అతనిమీద నీకు ప్రణయానురాగమే లేకపోతే అతనిపేరు చెప్పరాదూ చూద్దాం.

శకుంతల: (బిడియపడుతూ) అతని పెరు చెప్పడం కేవలం ఇష్టాఇష్టాల మీద ఆధారపడి వుంటుంది.

అనసూయ: (అనురాగాన్ని వ్యంజింపజేసే స్వనంతో) శకుంతలా, మేమేదో అతనిమాట యెత్తితే నీవంత సిగ్గుతో ముడుచు కుని పోతావెందుకు? ప్రణయ వ్యంజకాలు కాకపోతేనూ

ఆ నిట్టూర్పులేమిటి? ఏదీ మృదుల స్వనంలో అతని పేరు పలకవూ!

శకుంతల: (వారి దృష్టిని మరల్చడానికి) అతని పేరు పలకడంలో విశేషాకర్షణ ఏముందే? తుమ్మెదఝుంకారంలో మాధుర్యం వుంటుంది. అదిగో తుమ్మెద (భీతినభినయిస్తూ) అది నా మీదికే వస్తోంది. రక్షించండి. రక్షించండి.

ప్రియం: (పరిహాసంగా) తుమ్మెద నీ వదనాన్ని చూచి పువ్వని భ్రమించినట్లుంది. అది మకరందాన్ని ఆస్వాదించాలని తపిస్తోంది. దాన్ని నిరుత్సాహపరచకు.

అనసూయ: (అదేదీ పట్టించుకోకుండా వెనుకటి ధోరణిలోనే) అతని పేరు చెప్పవూ! చెపితే మేం నీకు బాసటగా వుంటాం.

ప్రియం (దుష్యంతుణ్ణి దూరాన చూచి పరిహాసంగా) పోసీ దుష్యంతుణ్ణి అర్థించు. అతను నీకు తోడ్పడగలడు.

తుమ్మెద శకుంతల ముఖంమీదికి వస్తుంది. శకుంతల భయంతో వణికి పోతుంది చేతులతో తన ముఖాన్ని కప్పుకుని తుమ్మెద బారినుండి తప్పు కొనడానికి కొన్ని అడుగులు ముందుకు వేస్తుంది. దుష్యంతుడెదురుపడి తానే ఆమెను పలకరిస్తాడు. దూరాన్నుంచే ఆ దృశ్యాన్ని చూచినచెలికత్తె లిద్దరూ కిలకిల నవ్వుతూ ఆమెను విడిచి పారిపోతారు. శకుంతల సిగ్గుతో ముడుచుకుపోతుంది. ఆమె వినీల కేశపాశాలు ఆమె ముఖం మీద వ్రేలాడుతూ ఉంటాయి.

నేలవంక చూస్తూ ఆమె నిలబడిపోతుంది. ఆమె వశం పొంగి పోతుంది. పెదవులు కంపిస్తాయి. మంత్రముగ్ధుడైనట్లు దుష్యంతుడు ఆమెవంక నిర్నిమేషంగా చూస్తాడు. అతను కలలుగన్న కమనీయాకృతి

అతని కన్నెదుట నిలిచివుంది. వారి సమాగమానికి హర్షిస్తూ వారి చుట్టూ వున్న సుందర ప్రకృతి పులకాంచితమైంది. పరస్పరం భాషించుకుంటూ. న్నట్లున్న వారిచూపుల్లో అవ్యక్తానందం గోచరిస్తోంది ప్రణయముగ్ధాలైన చూపులను ఒకరిపైనొకరు ప్రసరింపజేసుకున్న ఫలితమే అది. ఆమె అప్పుడు అప్సరలా మెరిసిపోతోంది. మధ్య మధ్య ఆమె అతణ్ణి పులుకు పులుకున చూస్తోంది.

దుష్యంతుడు (మృదువుగా) సుకుమారీ! తుమ్మెద వెళ్ళిపోయింది. నీవింకా దాన్ని చూచే భయపడుతున్నావా

శకుంతల. (మౌనం)

దుష్యంతుడు: (ఆమెకు దగ్గరగా వచ్చి) రా. మనం ఆ మాలతీలత దగ్గరకు వెళ్ళి కూర్చుందాం (దుష్యంతుడు ఆమె చెయ్యి పట్టుకుని మాధవీలతా మంటపం దగ్గరకు తీసుకుని వెళ్తాడు. ఇరువురు దాని నీడలో కూర్చుంటారు (శకుంతల సిగ్గుతో తల వంచుకుని మౌనంగా వుంటుంది)

దుష్యంతుడు. (ఆమెతో) శకుంతలా! నీ స్పర్శ నన్ను పునీతం చేసింది. నాకు మహనీయత్వమున్నూ కల్పించింది.

శకుంతల (లజ్జాభారంతో) మహారాజా! నన్నలా కీర్తించకండి

దుష్యంతుడు: నిన్ను కీర్తించడంకాదు. అది యదార్థం

శకుంతల. ఏమనాలో నాకు తెలియకుండా వుంది.

దుష్యంతుడు. (యాదృచ్ఛికంగా నేలవంక చూస్తాడు అక్కడ శకుంతల చేతికి కంకణంగా ధరించే తమ్మి విరిదండ పడి వుంటుంది)

శకుంతలా! నీ హస్తకంకణం ఇక్కడ వున్నదేం (దాన్ని తీసికొని ముద్దు పెట్టుకుంటాడు)

శకుంతల : (వాల్చూపులతో చూస్తూ) బహుశా అది నా చేతి నుండి జారి వుంటుంది. దయచేసి దాన్ని నాకివ్వండి.

దుష్యంతుడు: [హేళనగా] లేదు. ఇవ్వను. అది నాకు దొరికింది. అది నాది.

శకుంతల: కాని వాస్తవానికి అది నాదే కదా!

దుష్యంతుడు: అయితే దాని స్థానంలో దాన్ని అలంకరించడానికి నీవు అనుమతిస్తే ఇస్తాను.

శకుంతల: [ఆత్మగతం] నేను అవకాశాలను [మౌనం]

దుష్యంతుడు: నీ మౌనాన్ని నేను అంగీకారంగా భావిస్తున్నాను [ఆమె చేతిని గ్రహించి] శకుంతలా! ఈ మాల చాలా వదులుగా వుంది [దాన్ని చేతిక కదుతూ జాగుచేస్తాడు]

శకుంతల: [అతని స్పర్శకు పులకించిపోతూ స్వగతం] ఇతని చేతుల్లో నేను కరిగిపోతున్నట్లు భావిస్తున్నాను. [ప్రకాశంగా]దయచేసి త్వరగా కట్టండి.

దుష్యంతుడు: [మాలను ఆమెచేతికి కళాత్మకంగా అలంకరించి] ఎంతో మనోహరంగా వుంది! ఈ విరిదండ ధాళధళ్యం చంద్రకాంతిని ధిక్కరిస్తోంది.

[వారి వైపు పెనుగాలి వీస్తుంది]

శకుంతల: [కళ్ళు నలుపుకుంటుంది]

దుష్యంతుడు: ఏమిటది? ఏమైంది?

శకుంతల: గాలి రివ్వుమని వీయడంచేత కర్ణాలంకారంగా ధరించిన తామరపూవులోని పుప్పొడి నా కళ్ళలో పడ్డది.

దుష్యంతుడు: [నవ్వుతూ] అయితే ఆ పుష్ప రజాన్ని నేను వూది వేయనా!

[శకుంతల సమాధానం చెప్పదు. దుష్యంతుడు ఆమె ముఖాన్ని పైకెత్త దానికి ప్రయత్నిస్తాడు. ఆమె కొంచెం ప్రతిఘటిస్తుంది. అయినా ఉదాసీనంగా వుండిపోతుంది.]

దుష్యంతుడు: సిగ్గుపడకు. [అతడు ఆమె ముఖాన్ని తన ముఖానికి అభిముఖంగా ఎత్తుతాడు. ఆమె అతనివంక ఒకసారి ఓరగా చూచి లజ్జాభరంతో వెంటనే క్రిందికి చూస్తుంది. అతను నెమ్మదిగా ఆమె కంటిలోని పుప్పొడిని వూదివేస్తాడు]

శకుంతల: ఇప్పుడు నొప్పిపోయింది. మీకు నా కృతజ్ఞత. [అతనివంక ఆకాస్ఫోరకంగా చూచి సిగ్గు నటిస్తుంది]

దుష్యంతుడు: ప్రియా! ఇది సిగ్గుపడదగిన తరుణం కాదు. తీవలూ, తరువులూ, పువ్వులూ, క్రిమికీటకాలూ అన్నీ ఈ నవ వసంతం తాలూకూ సహజ శోభకు పులకించి అహ్లాదిస్తున్నాయి. వాటి ఆనందంలో మనం కూడా పాలుపంచుకుందాం.

శకుంతల: [దుష్యంతుని వంక సాకూతంగా చూస్తూ] మీ మాటలు మృదుమధురమైన సంగీతంలాగా శ్రవణ సుఖంగా వున్నాయి.

దుష్యంతుడు: నా జీవిత లక్ష్యాలు రెండే రెండు వున్నాయి. పరిపాలించడానికి రాజ్యం. నీతోడిగా దాంపత్య జీవితం. రెండోది లభిస్తే మొదటిది నా దృష్టిలో అంత ప్రధానమైనది కాదు.

శకుంతల: [అతనివంక సానురాగంతో చూస్తూ] మీ మాటలు నాకు అమితానందాన్ని కలిగిస్తున్నాయి.

దుష్యంతుడు: [అదే ప్రణయ ధోరణిలో] తొలుతగా నీ కపోల పాళివి స్పృశించి అనంతరం నాపై ప్రసరిస్తూన్న ఈ పవనాంకురాలు నీ హృదయ గత ప్రణయాన్ని మెల్లగా నా చెవిని వేస్తున్నాయి.

శకుంతల: [కొంచెం బిగ్గరగా] మీరనేది నిజమే. కాని మన వుభయుల మధ్య అంతులేని అగాధం వుంది.

దుష్యంతుడు: [ఆతురతతో] అగాధమా! ఎందుకు? ఏమిటది?

శకుంతల: మీరు సార్వభౌములు. నేనొక సామాన్యమైన నిరుపేద....

దుష్యంతుడు: (వారించి) దయ యుంచి అటువంటి మాటలనబోకు. నీవు మునికన్యవు. నిన్ను నీవు కించపరచుకోవద్దు. నీ సరళ స్వభావం నన్ను ముగ్ధుణ్ణి చేసివేసింది.

శకుంతల: కాని మీ శుద్ధాంత కాంతలతో పోల్చుకుంటే నేనెంతటి దాన్ని?

దుష్యంతుడు: కృత్రిమత్వానికీ కాపట్యానికీ ఆలవాలమైన రాచఱికపు జీవితం నా దృష్టిలో హేయమైనది. నీ సమక్షంలో నాలో ఒక నవచేతన కలిగినట్లుంది. ప్రకృతి గత వస్తువుల్లో ఈనాడు నేనొక అవ్యక్తానందాన్ని అనుభవిస్తున్నాను.

శకుంతల: కుటీర జీవితపు సారళ్యాన్ని మీరు ఎంతగా అభినందిస్తున్నారండీ!

దుష్యంతుడు: కుటీర జీవితం అనకు. నీవు నా రాజ్ఞివి.

శకుంతల: నన్నెన్నో సంశయాలు పీడిస్తున్నాయి. నా తండ్రిగారి ఆగ్రహానికి గురి కావలసివస్తుంది.

దుష్యంతుడు: మనం గాంధర్వ విధిని పరిణయమాడుదాం. దీనికి పెద్దల అంగీకారంతో పనిలేదు.

శకుంతల: (కొంత సంతోషం కలిగినా ఇంకా సంశయిస్తూనే) నేను మా జనక పాదుల అంగీకారాన్ని పొందాలి.

దుష్యంతుడు: సందేహించకు. ఈ మాలతీ ఈ మాధవీ ఎలా పెనవేసుకుని వున్నవో పరిశీలించు. అలాగే మనం కూడా జీవితంలో కలిసి మెలిసి సహచరిద్దాం,

శకుంతల: (బాలహరిణాన్ని చూపిస్తూ) అది నావైపు ఎలా పరిగెత్తుకుని వస్తోందో చూడండి. అది నా పెంపుడు లేడి.

దుష్యంతుడు: (దానికి సైగచేస్తాడు. కాని అది తన దగ్గరకు రాదు)

శకుంతల: అది మీ దగ్గరకు రాదు, అది మీ వంక వింతగా చూస్తోంది.

దుష్యంతుడు: (పరిహాసంగా) మీరిద్దరూ ఒకే వర్గానికి చెందిన వారు. మీ ఇద్దరిమధ్య ఏదో అనుబంధం వుంది.

శకుంతల. (నవ్వుతూ) మృగయా ప్రియులైన నరేంద్రులనడంచేత అది బహుశా మిమ్మల్ని చూచి భయపడుతున్న దనుకుంటాను.

దుష్యంతుడు: నిజమే. నీవొక దివ్యాంగనవు. ఈ పక్షులనూ బాలహరిణాలనూ, సుమవంక్తులనూ, ఉపచరిస్తూ వాటికి దోహదం చేస్తూవుంటావు. నా కరగ్రహణం చేసి నన్ను సుఖపెట్టవా?

(తన అంగుళీయకాన్ని ఆమె వేలికి తొడుగుతాడు)

శకుంతల : (అంగుళీయకంమీద చెక్కబడిన దుష్యంతుని నామాక్షరాలు సంతోషంతో పరిశీలిస్తూ) ఆర్యపుత్రా! నేనిప్పుడు చరితార్థురాలనయ్యాను. ఇప్పుడు నాకెంతో ఆనందంగా వుంది. అదిగో ఆ కోకిల కలస్వనాన్ని వినండి.

దుష్యంతుడు: ఈ శుభక్షణంలో ప్రణయినీ ప్రణయులకు ప్రతిదీ మృదుమధురంగానే భాసిస్తుంది. మందపవనాలూ సెలయేటి జలజలలూ కలస్వనం చేస్తాయి. ఆ ధ్వనులు ఎంతో శ్రుతిమధురంగా వుంటాయి.

శకుంతల : తుమ్మెద ఝుంకారాలు క్రిమికీటకాల కిచకిచలూ పక్షుల కలరుతాలూ కూడా. అవి వినడానికి ఎంతో మధురంగా వుంటాయి.

దుష్యంతుడు: కాని వాటి అన్నింటికంటె మధురమైనది తొలివలపు. జీవితంలో దానికంటె వాంఛింపదగ్గది ఏదీ వుండదు. శకుంతలా! మన ఊహల్లో పరస్పరసామ్యం వుంది.

శకుంతల : దయామయా! మీ ప్రశంసోక్తులూ మీ గాఢానురాగమూ నన్ను నిరుత్తరనుగా చేసి వేస్తున్నాయి. నా వూహలను నిస్పష్టంగా వ్యక్తం చేయడంలో నేను మీకు సాటికాలేను.

దుష్యంతుడు. నీ స్వభావం సరళమైనదైనా ఉదాత్తమైనది.

శకుంతల : ఆర్యపుత్రా! నేను మీ సుఖదుఃఖాల్లో భాగస్వామినిగా వుంటాను. మీతో అన్నిటా ఏకీభవిస్తాను.

దుష్యంతుడు: నీ వూహలు ఉదారమైనవి. త్వరలోనే నిన్ను నా అంతఃపురానికి తీసికొని వెళతాను,

శకుంతల : (ఆశ్చర్యంతో కూడిన కుతూహలాన్ని వ్యక్తీకరిస్తూ) త్వర లోనా? అంటే? ఎప్పుడు?

దుష్యంతుడు: కాలగమనం, సెలయేటిజాలు, కనురెప్పపాటు-వీటి యంతటి త్వరలో.

శకుంతల : కాని నాపై మీకంత అనురాగం ఎందుకో చెప్పండి.

దుష్యంతుడు: మరులుగొలిపి నన్నాకర్షించిన నీలేగులాబీచెక్కిళ్ళనుఅడుగు. విసుగు లేకుండా ఏకాగ్రతగా నీ సుందరవదనారవిందాన్ని వీక్షించేలా నన్ను పురిగొల్పిన నీ విసీల నేత్రాలను మంద లించు. నీలో అణగియున్న ప్రణయ భావాలను ఉద్దీప్తం చేసిన ఈ కొంటె వసంతాన్ని దూషించు.

శకుంతల : (దుష్యంతుని వచోరీతికి ముగ్ధురాలై అతనివంక సాను రాగంగా చూస్తూ) మీరు చతురులు.

దుష్యంతుడు. లేదు. నాలో చాతుర్యం ఏమీలేదు. ఇంతకుముందు నీముఖం మీద వ్రాలిన తుమ్మెద ఎంత అమాయకమైనదో నేనూ అంత అమాయకుణ్ణే.

శకుంతల : అయితే మీరు నా హృదయ చోరులన్నమాట.

దుష్యంతుడు: (నవ్వుతూ) మహాపరాధమే సుమీ!

(దుష్యంతుడు ఆమెను దగ్గఱకు చేరదీసుకుంటాడు. అంతలో అనసూయా ప్రియంవదలు మొక్కలకు దోహదక్రియలు చేసి వస్తారు. శకుంతల సిగ్గుపడి నెమ్మదిగా అడుగులువేస్తూ వారిదగ్గరకు వెళ్తుంది. దుష్యంతుడు ఆ దృశ్యాన్ని ఆశ్యాసక్తితో చూస్తూ వుంటాడు.]

ప్రియం : (పరిహాసంగా) నీవిప్పుడు మా దానవుకాదు. మా దగ్గరకు రావడందేనికి వెళ్ళు. నీ హృదయేశ్వరునితోనే.

శకుంతల : (సంకోచిస్తుంది)

దుష్యంతుడు: ఈ చిక్కు నేను విడదీస్తాను. ఆమె నాదీకాదు. మీదీ కాదు. మనది.

(శకుంతల వుభయుల నడుమ నిలబడి వుంటుంది)

ప్రియం : ఇదొక వినోద జనకమైన కథ. ఈ కథను నేను ప్రసూన పాళికి చెప్పి ఒకానొక రాజు తన పరివారంతో వచ్చి ఒక కన్నియను ఎలా మోహించి పరిణయమాడిందీ వివరించి చెప్తాను.

శకుంతల : నా చెలిమికత్తెలైన సుమ సంతానానికి నా ప్రియసఖియలిద్దరూ ఆ రాజుగారి వలపు చూపులకు ఎరచేసి నన్ను ఎలా ఒంటరిగా విడిచిపెట్టి వెళ్ళింది విశదీకరించి నేనూ చెప్తాను.

ప్రియం: (శకుంతల చెక్కిళ్ళు మృదువుగా స్పృశిస్తూ) ప్రత్యుక్తి సమంజసంగా వుంది. శకుంతలా! పైని దేవతలూ, క్రింద భూదేవి, నలుపైపులా ప్రసరించే మందమారుతాలూ మీ ప్రణయానికి ప్రత్యక్ష సాక్షులు.

అనసూయ: మా చెలికత్తె ఒక మహారాజును చేపట్టిన ఈ శుభదినం మాకు ఎంతో వుల్లాస జనకంగా వుంది.

ప్రియం: (పక్షులనుద్దేశించి) పక్షుల్లారా! మంగళ గీతికల్ని ఆలపిస్తూ శకుంతలా దుష్యంతుల పరిణయ మహోత్సవాన్ని జరపండి.

## రెండో అంకం

### (మొదటి దృశ్యం)

### పరిత్యక్త

(పూర్వదిశ తొలిసంజె కెంజాయలు అలుముకున్నాయి. ఝుంఝూనిలం హోరుమని వీస్తోంది. ఆకాశం మేఘావృతమైవుంది. ప్రపంచం అంతటా మసకచీట్లు క్రమ్ముకున్నాయి. కాని పిడుగుపాటునకు ముందు వుండుండి తళుకుమని మెఱుస్తూన్న తటిల్లతలకు ఆ చిఱు చీకట్లు కొద్ది సేపు తొలగిపోతున్నాయి. ఆ వెలుగు నీడలు మానవ జీవితంలోని సుఖ దుఃఖాలను స్ఫురింపజేస్తున్నాయి.

శిశిర పవనాలు వాసంత శోభను హరించేశాయి. కణ్వాశ్రమ ప్రాంతంలోని ఉపవనం తన పూర్వపు వైభవాన్ని కోల్పోయింది. దీనావస్థలో వున్న అనాథల్లాగా ఆశ్రమ లతలు కంపించిపోతున్నాయి.కోయిల కలస్వనం మూగవోయింది.

కొద్దిరోజుల్లో శకుంతల అత్తవారింటికి వెళ్ళిపోతున్నదనే దుఃఖ భారంతో నెమిళ్ళు పురివిప్పి నాట్యం చెయ్యడం మానివేశాయి. అనసూయా ప్రియంవదలు హృదయభారంతో చింతాకులిత విలోకనాలతో తమ కుటీరాలు వదలి బయటకి వచ్చారు.)

ప్రియంవద: అనసూయా! ఇవ్వేళ శకుంతల మనల్ని విడిచి అత్తవారింటికి వెళ్తోంది. చూడు, అది కారణంగా ప్రకృతి యావత్తు ఎలా విలపిస్తున్నట్లు కనబడుతోందో!

అనసూయ: ఔను. ప్రియం, నాకెందుకో భయంగావుంది. బహుశా నీకు దుర్వాస మహర్షి శాపం జ్ఞాపకం వున్నదనుకుంటాను.

ప్రియం: ఔను జ్ఞాపకంవుంది. వాస్తవానికి శకుంతలకు అదొక విషమఘట్టం. దుష్యంతుని నిర్గమనానంతరం ఆమె విచారగ్రస్తంగా వుండిపోయింది. ఆ స్థితిలో ఆమె దుర్వాసునకు అతిథి సత్కారాలు చేయడంలో వుపేక్ష వహించింది.

అనసూయ: ఆమె మరింత సావధానంగా వుండవలసింది. 'కాని ఈమె ఎవర్ని స్మరిస్తూ తనకు అతిథి సత్కారాలు చేయకుండా వుపేక్ష వహించిందో అతను ఈమెను విస్మరిస్తాడు' అని ఆ మహర్షి శపించడం మాత్రం క్రూరత్వమే కాగలదు.

ప్రియం: అయినా మన అభ్యర్థన మన్నించి ఏదైనా అభిజ్ఞానం చూపిస్తే తెలివొంది అతను తిరిగి ఆమెను అంగీకరిస్తా'డని శాపోపశమన మార్గంకూడా తెలిపాడు కదా!

అనసూయ: ఔను. తెలిపాడు. కాని ఏంకానుందో ఎవరికి మాత్రం ఏం తెలుస్తుంది. చక్రవర్తి ఈమెను తన అంతఃపురానికి ఇంతవరకూ ఎందుకు తీసుకుని వెళ్ళలేదో నాకు అర్థం కాకుండా వుంది.

ప్రియం: లేని శంకలు తెచ్చిపెట్టకు. రాజులు నిరంతరం రాచకార్యాల్లో మునిగితేలుతూ వుంటారు, అది పరిపాటి. శకుంతలకు అంతా శుభమే కలుగుతుందని మనం ఆశిద్దాం.

అనసూయ: ఏమైనా ఈ విషయాన్ని ఆమె దృష్టికి తీసుకుని రాకుండా మనం తెలివిగానే వ్యవహరించాం అనుకుంటాను. ఆ పరిజ్ఞానం పరంలాంటిది. అదిగో: అటు చూడు. కణ్వుల వారు వస్తున్నారు.

(ఎదుటివైపు నుండి కణ్వులు వస్తారు. ఆయన ప్రసన్న వదనంలో ఆయన మనోవ్యధ ప్రస్ఫుటంగా ప్రతిబింబిస్తోంది)

కణ్వులు: (స్వగతం) నేను హృదయ భారంతో క్రుంగిపోతున్నాను. పుత్రికా వ్యామోహం ఆమెనుఇక్కడే వుండనిమ్మని ఆదేశిస్తోంది.కాని ఆమెఇపుడు గర్భవతి. కినుక భర్తృగృహానికి పంపివేయమని కర్తవ్యం నన్నుప్రుద్బోధిస్తోంది. నిజానికి ఆమె నన్ను విడిచిపోతున్నదనే భావనే నా ధైర్యసారాన్ని హరించివేస్తోంది.

ప్రియం: (అనసూయతో చెవిలో) కణ్వులవారు మోయలేని దుఃఖంతో ఎలా క్రుంగిపోయారో: చూడు.

కణ్వుడు: (తనలో) చిన్ననాటినుండి కళ్ళలో పెట్టుకుని చేతులమీదుగా పెంచిన పుత్రికా జనానాన్ని విడిచిపెట్టవలసి రావడం విధి విడంబనం. ఒక విచిత్ర పరిస్థితిలో నేను శకుంతలను దూతగా స్వీకరించి పెంచి పెద్దదాన్ని చేశాను. అంత మాత్రానికే నాకీ వియోగ దుఃఖం ఎంతో దుస్సహంగా వుంది.

**అనసూయ.** శకుంతల వియోగాన్ని భరించలేక ఆయన మనస్సు ఎలతో మధన పడి పోతున్నట్లుంది.

**ప్రియం :** (నెమ్మదిగా అనసూయతో) ఔను. అలాగే తోస్తోంది.

**కణ్వుడు :** (ఆత్మగతం) కనిపెంచిన ఆడుబిడ్డలను పరిత్యజించ వలసి వచ్చినపుడు ఆ తల్లిదండ్రులెంత తల్లడిల్లిపోతారో నేను ఊహించలేకుండా వున్నాను. అది మఱీదుర్భరం కాగలదు.

కణ్వుడు అనసూయా ప్రియంవదలను సమీపించి శకుంతలను గూర్చి ప్రశ్నిస్తాడు. శకుంతల అప్పుడే తన కుటీరంనుండి వెలుపలకు వస్తుంది. ఆమె పైకి ఉల్లాసంగా వున్నట్లు కనబడుతోంది.కాని ఆమె హృదయంలో మాత్రం ఝుంఝూనిలం చెలరేగుతోంది. కంపిత హృదయంతో ఆమె తన ఆప్తవర్గానికి వీడ్కోలు తెలుపుతోంది)

**శకుంతల :** (కణ్వుని సమీపించి) తండ్రీ! నేను నిన్ను విడచి ఎలా పోగలను?

**కణ్వుడు·** అమ్మా! నిరుత్సాహపడకు నీకు శుభం కలుగుతుంది. (లతలను ఉద్దేశించి) లతలారా! ఇన్నాళ్ళనుండి మిమ్మల్ని పెంచి పోషించిన శకుంతల ఈ రోజున భర్తృ గృహానికి వెళ్ళిపోతోంది. ఆమెకు మీరు మీ ప్రేమ సందేశాన్ని అందీయండి.

**శకుంతల.** (మాధవీలతను సమీపించి) మాధవీ! నీవు నా చిన్నారి పాపవు. ఏదీ ఒక్కసారి నన్ను కౌగలించుకోవూ!నువుతో నీవు వుక్కిరిబిక్కిరి అయ్యేదాకా నీ మీద ముద్దులు కురిపిస్తాను.

కణ్వుడు : ఎంతటి హృదయచ్ఛేదకమైన దృశ్యమిది? శకుంతలా! శోకోపహతమైన మాధవి నీ వియోగ తాపం భరించలేక ఎలా పసివాడిపోయిందో చూడు.

శకుంతల : ఔను. నిజం.

కణ్వుడు : ఆశ్రమవనం కాంతిహీనంగా వుంది. అసలే శిశిరం ఆ వన శోభలు హరించివేసింది. నీ విరహవార్త దాన్ని మరింత క్రుంగదీసింది.

శకుంతల : అగామి వసంతానికి ఈ లతలు తిరిగి స్వీయశోభను సంత రించుకుంటాయి. అప్పుడవి నా చిన్నారి తొక్కుపలుకులను అనుకరిస్తూ ఆనందముగ్ధాలౌతాయి (లతలనుద్దేశించి) అపుడు నా బిడ్డ హేలావిలాసాల్లో మునిగిపోయి మీరు నన్ను మరచేరు సుమీ!

కణ్వుడు : (పెంపుడు మృగాలను చూపిస్తూ) తల్లీ! ఆ పెంపుడు లేళ్లు దీనాతిదీనంగా నీవంకఎలా తేరిపార చూస్తున్నాయోచూడు. అనవరతోల్లాసంలో వర్తిస్తూ వుండే ఆ మయూరమిథునం ఎంత విషణ్ణంగా వున్నదో చూశావా? నిరంతరం కార్య వ్యగ్రంగా ఉండే తుమ్మెదను చూడు. మకరందాస్వాదనం మాని ఎలా విషాదగ్రస్తంగావుందో! పట్టరాని సంతోషంకో వినువీధుల్లో కెగిరిపోయే పారావతాలు క్రమ్మన్పడి ఎలా చూస్తున్నాయో చూడు.

శకుంతల : అవన్నీ విషాదభరితమైన నా వియోగాన్ని గూర్చే గుసగుస లాడుకుంటున్నాయి.

కణ్వుడు: ఔను ప్రకృతియావత్తు నీ విరహ వ్యధకు తల్లడిల్లి పోతోంది. పరిమళౌషధులు కూడా నీకు విషాద సందేశాన్నే అందిస్తున్నట్లు తోస్తోంది.

(శకుంతల దృష్టిని మరల్చడానికి హరిణశాబకం ఆమె చేలాంచలాన్ని లాగుతుంది).

శకుంతల : ఎవరూ! నా చేలాంచలాన్ని లాగేది!

కణ్వుడు : అది నీ అనుగుబిడ్డ. బాలహరిణం.

శకుంతల : (దాన్ని నిమురుతూ) ప్రియహరిణమా! నీవు నన్ను ఎందుకు అనుగమిస్తావు. నేను నిన్ను విడిచివెళ్ళక తప్పదు. నాకోసం విలపించబోకు. కాని నన్ను విస్మరించకు. (ధాన్ని ముద్దు పెట్టుకుంటూ కన్నీళ్ళతో) తండ్రీ! మనోహరమైన ఈ ప్రదేశానికి నేను ఎప్పుడు రాగలను?

కణ్వుడు : భగవంతుడు నీకు పుత్రసంతానాన్ని అనుగ్రహించిన అనంతరం. రాజాంతఃపురంలో నీవు సాధువర్తనకలిగి అందరికీ తలలో నాలుకలా మెలగాలి. నీ భర్త యెడల నీవు వినమ్రంగావుండాల. వృద్ధజనాన్ని గౌరవించాలి. నీవు నీ శీల పవిత్రతను కాపాడుకోవాలి. దుర్దమ విషయ వాంఛలకు నీవు బానిస కారాదు.

శకుంతల : అలాగే! నేను నా భర్తకు విధేయంగా వుంటానని వాగ్దానం చేస్తున్నాను.

ప్రియం : (కన్నీరు కారుస్తూ) శకుంతలా! మన సాంగత్యం గతదిన గాథ కారాదు.

అనసూయ : యాదృచ్ఛికమైన వూహగా లేక కల్పితమైన కలగా కూడా కారాదు.

శకుంతల : (నిట్టూర్పుతో) ప్రియసఖులారా! శూలాల్లాంటి మాటలతో నా హృదయాన్ని ఛేదించకండి. బాల్యంనుంచీ మనం కలిసి మెలిసి కేళీ విలాసాల్లో మునిగితేలాం. జలసేచనం చేసి సుమ నికుంజాలను ప్రోదిచేశాం. అతి విశాలమైన ఆశ్రమ వనసీమల్లో హాయిగా స్వేచ్ఛగా బంధవిముక్తమైన వన్య హరిణంలాగా విహరించాం.

ప్రియం : (ఆమె మాటలకు ఆనందించి) ఆపుడు మనకు ఎంతో మహా నందానుభూతి కలిగేది. ఆ హాసవిలాసాలు మనకు మత్తె క్కించేవి. నవ్వుతూ తుళ్ళుతూ కోయిల కలరుతాలకు పరవసిస్తూ తిరిగిన ఆ రోజులు అహ్లాద జనకంగా వుండేవి.

అనసూయ : (గత స్మృతులు నెమరువేసుకుంటూ) ఆశ్రమారామంలో మనం ఇక్కడా అక్కడా—ఉంటూ వుంచేవాళ్ళం. అనంత విహాయసంలో పక్షుల్లా, మబ్బుల్లా, పండుటాకుల్లా ఎగిరి పోవాలని కలలు కనేవాళ్ళం. వసంతంలో లే మొగ్గల్లాగ మనం కిలకిలలాడుతూ హాయిగా వుండేవాళ్ళం.

ప్రియం : ఔను. వాసంత సమీర్లాలాగా హాయిగా స్వేచ్ఛాగా....

శకుంతల : అదేకాదు. సెలయేటి జాలులా పక్షుల కలగానంలా బరవ సంగా ఆనందజనకంగా....

ప్రియం : మనోహరురాలైన ఆ ప్రకృతి దృశ్యాలు చూచినపుడు మనకు రోమాంచం కలిగేది, గగనవీధుల్లో ఇంద్రధనుస్సు సోయగాన్ని చూచినపుడు పారవశ్యంతో మనం నాట్యం చేసేవాళ్ళం.

అనసూయ : ఆ వైభవం ఇక చూడం. ఆ సంతోషమయ దినాలు తిరిగిరావు.

శకుంతల : ఆ సుందర దృశ్యాలు చూచి ఆ రోజుల్లో మనం పొందిన ఆనందం నా హృదయఫలకంమీద చెరగని ముద్రవేసింది. ఆ మధురానుభూతులు నా స్మృతి వీధిలో ఎప్పుడూ అభినవంగా వుంటాయి. నేను ఇక్కడకు తిరిగిరావాలని ఎంత గాఢంగా కాంక్షిస్తున్నానో!

కణ్వుడు : శకుంతలా! ప్రయాణానికి నిర్ణీతమైన శుభ ముహూర్తం దగ్గర పడుతోంది. (ముని బాలకులతో) ఈ నా సందేశాన్ని దుష్యంతచక్రవర్తికి అందించండి. "రాజా! మా అనుమతి లేకుండా నీవు పరిణయమాడిన శకుంతలను నీవు మహారాజ్ఞిగా అంగీకరించు. నీ విధిని నీకు జ్ఞప్తికితెస్తూ తపోధనుడనైన నేను పంపిన సందేశమిది."

శకుంతల : (రుద్ధకంఠంతో) వియోగాన్ని తలచుకుంటూంటే నాగుండెలు తీవ్రంగా కొట్టుకుంటున్నాయి. ఎంచేతనో అమంగళ సూచకమైన భీతి నన్ను ఆవహిస్తోంది.

(కణ్వుడు ఆమెను చేరదీసి గాఢంగా ఆలింగనం చేసుకుంటాడు. ఆయన కనులవెంట అయత్నంగా కన్నీరు బొటబొట ద్రవిస్తుంది)

కణ్వుడు : (ఆవేశంతో వణికిపోతూ) కుమారీ! దుఃఖించకు. ఎప్పుడైనా నీవు భర్తృ సాన్నిధ్యానికి వెళ్ళవలసిన దానివే.

(ఆశ్రమ వనప్రాంతం అంతటా విషాద గీతికల మందస్వనం వ్యాపిస్తుంది. మునిబాలకులు శకుంతలను వెంటబెట్టుకుని ఆశ్రమాన్ని విడిచి బయలుదేరుతారు. కణ్వులూ, ఇతర ఆశ్రమవాసులూ కనుచూపు మేర వరకూ వాళ్ళనుచూస్తూ విషణ్ణ వదనాలతో నిలబడిపోతారు)

మునిబాలకులు: శకుంతలా! రా వడివడిగా నడు. మనం తొందరగా దుష్యంతుని రాజప్రాసాదం చేరుకోవాలి.

(మునిబాలకులు వడివడిగా నడుస్తారు. కాని శకుంతల వెనుకబడిపోతుంది. వృద్ధగౌతమి ఆమెవెంట వుంటుంది)

## రెండో అంకం—రెండో దృశ్యం

దుష్యంతుని రాజప్రసాదంలో ఒక విశాలమైన గది. గాలీ వెలుతురూ ధారాళంగా ప్రసరిస్తున్నాయి. గది నలుమూలలా సువాసనలు గుభాళిస్తున్నాయి. దాని ఉపరితలం బంగారు తాపడంతో తళతళలాడుతూ మెరిసిపోతూంటుంది. దుష్యంతుడు హంసతూలికా తల్పంమీద ఆసీనుడై వున్నాడు. యువతులిద్దరు ఆయనకు అటూయిటూ నిలబడి సుకుమారంగా వింజామరలువీస్తూ ఆయనవంక కృతక ప్రేమతో చూస్తున్నారు. వారిచేతుల కదలికలు సుకుమారంగా వున్నాయి. కంఠస్వరాలు ఏదో అభ్యర్థిస్తున్నట్లున్నాయి. చూపుల్లో ఇచ్చకం తొంగిచూస్తోంది. ఇవన్నీ వారి కృత్రిమత్వానికి సూచకాలు. చూపుల్ని బాణాలుగా మలచి వారు విలువిద్య నభ్యసిస్తున్నట్లుంది. గోడలకు ప్రాచీన వీరపురుషుల చిత్రాలూ, దుష్యంతునకు పూర్వం పారిపాలించిన రాజచంద్రుల పటాలూ వ్రేలాడుతున్నాయి. కోర

మీసాలతో సుందర వదనారవిందాలతో వారు హుందాగా ఆకర్షణీయంగా వున్నారు. గదిలో అమర్చబడ్డ నిలువుటద్దాలు పౌరుష స్ఫోరకమైన దుష్యంతుని విశాల వదనంలోని అల్పాల్ప రేఖలను గూడ ప్రతిబింబింప జేస్తున్నాయి. ఆయన ఎంతో వుల్లాసంగా వున్నాడు.

ఒకకంఠం. ఓయీ మధులిహమా! మకరందాన్వేషణంలో తిరుగుతూ విరబూసిన మామిడి గున్నపై వ్రాలి తనివితీరా మధువు నాస్వాదించావు సరేకాని, కొలదికాలంక్రితం నిన్ను వలచి పిలిచిన సరోరుహాన్ని మరచిపోయావా?

దుష్యంతుడు: (అది విని హఠాత్తుగా తల్పంనుండి లేచి, తనలో) ఆ మాటల భావం ఏమైవుంటుంది? తమ ప్రియురాండ్రను కొద్దికాలం ప్రేమవాహినిలో ముంచెత్తి తర్వాత వారిని అలవోకగా పరిత్యజించెడి కృతఘ్నులను హెచ్చరిస్తున్నట్లున్నాయి ఆ మాటలు. అవి నాపైనే ప్రయోక్తాలైన బాణాలు కావుగదా! కాదు. కాదు. నేనెవరినీ ప్రేమించనూ లేదు. వంచించి పరిత్యజించినదీ లేదు.

శకుంతల మనోహరాకారం అప్పటికే అతనికి కనుమరుగైంది. చతురభాషణలతో కేళీ వికాసాలతో వడుచుదనపు మత్తుతో నిండిన నాటి స్వల్పకాలిక దృశ్యం అదృశ్యమైంది.

వైతాళికుడు. మహాప్రభూ! ఇద్దరు ముని బాలకులు నేవరవారి దర్శనం అర్థించి వచ్చారు. ఆస్థాన మండపంలో ప్రభువుల దర్శనం కొఱకు నిరీక్షిస్తున్నారు.

# రెండో అంకం—మూడో దృశ్యం

ఆలోచనామగ్నుడైన దుష్యంతుడు సచేతనుడై వైతాళికుడు ఉచ్చైస్స్వరంతో కైవారం చేస్తూ ముందు దారి చూపిస్తుండగా ఆస్థానానికి బయలుదేరాడు. మేఘపటలిని చీల్చుకుని బయటకువచ్చిన ఉష్ణాంశువులా దీప్తిమంతమైన ముఖంతో ఆయన ఆస్థానంలో అడుగుపెట్టాడు. ఆయన ధరించిన నిడుపాటి ఉపర్ణాంశుకం వెనుక నేలపై జీరాడుతోంది.ముత్యాలూ, వజ్రాలూ కూర్చిన మేలికట్టుతో మనోహరంగా వున్న రాజసింహాసనం మీద ఆయన ఆసీనుడై ముని బాలకులవంక గంభీరంగాచూస్తూ చేసైగతో వారికికూడా వుచితాసనాలు చూపించాడు.

మునిబాలకులు: రాజా స్వస్తి. మీకు కణ్వమహర్షుల ఆశీస్సులు.

దుష్యంతుడు : మునిబాలకులారా! మీకు నా సుస్వాగతం. మరి మీరు మా ఆస్థానానికి వేంచేసిన హేతువు....

మునిబాలకులు: మేము కణ్వమహర్షి కడనుండి మీకు ఒక సందేశం కొని తెచ్చాం. (శకుంతలను చూపిస్తూ) కణ్వుల పరోక్షంలో వారి అనుమతి లేకుండా మీరు పరిణయమాడిన వారి దుహిత శకుంతల ఈమె.ఈమెను మీరు మీ పట్టపురాణిగా స్వీకరించి మునిజనాన్ని గౌరవించవలసినదిగా కణ్వులు మిమ్ము ఆదేశిస్తున్నారు.

దుష్యంతుడు : శాంతిని భంగించే అవాంఛనీయ శక్తులనుండి ఆశ్రమ సంరక్షణం చెయ్యడం మా విధి. కాని కణ్వమహర్షి నాపై ఒక విచిత్రమైన బాధ్యత మోపుతున్నారు. నేను చేబట్టని యువతిని రాజ్ఞిగా నేనెలా స్వీకరించగలను? ఇది ఆశ్చర్యంగా లేదా?

మునిబాలకుడు(1) మీ నోటివెంట ఇటువంటి మాటలను వినడం వింతగా వుంది. ఎంతటి నిశిత శీలంగలదైనా స్త్రీ వివాహితఅయిన యువతి అత్తె ఎక్కువకాలం పుట్టినింట వుంటే లోకనింధకు పాల్పడక తప్పదు. అందుచేత పుత్రమైను మీ దేవేరిగా మీ జీవిత భాగస్వామినిగా పరిగ్రహించమని కణ్వుల్లు ఆదేశించారు.

శకుంతల : (ఆత్మగతం) నేను ఊహించలేకుండా వున్నాను. ఏమిటీ విధివిలాసం?

మునిబాలకుడు(2) : మీరు న్యాయాన్ని పాలిస్తారు. కాని న్యాయం ఎక్కడ వుంది? భార్యాపరిత్యాగంలోనా?

దుష్యంతుడు : (కోపంతో) ఏమిటీ ఈ పరుషభాషణం? నన్ను దాంభికునిగా కామాతురునిగా భ్రమించకండి. భార్యను పరిత్యజించాడనే అకారణ నిందను నా తలకు చుట్టకండి.

మునిబాలకుడు(2) : (వ్యంగ్యంగా) అది మీ దోషంకాదు. మానవ స్వభావమే అంతే. తుమ్మెద అభినవమైన ప్రతీ పుష్పం వెంటపడుతుంది. వైవిధ్యంలో మాధుర్యం వుంటుంది.

దుష్యంతుడు : విరసుకు వచ్చేలెదే నిరర్థక సంభాషణ అంతా?

మునిబాలకుడు(2) : ధగధగ మెరిసే ధనరాసులూ వెన్నెలాడులవిలాసమయ దృక్కులూ–ఇవన్నీ రాజుల మతిమరపునకు హేతువులు మిమ్మల్ని నిందించి ప్రయోజనంలేదు.

దుష్యంతుడు : (చురచుర చూస్తూ) మీరు నా మీద అహేతుకమైన అపవాదాన్ని వేస్తున్నారు.

మునిబాలకుడు(1) : గౌతమీ! శకుంతల మేలిముసుగును అపనయించు. ఆమెను ఆయన గుర్తించగలడు.

(గౌతమి శకుంతల మేలిముసుగును అపనయిస్తుంది. శకుంతల కాలిలో నేలను తట్టుతూ నిలబడివుంటుంది. అనుకోని రీతిలో పరిస్థితులు వక్రించడంవల్ల ఆమె దుఃఖంతో వణికిపోతోంది. భయంతో ఆమెముఖం వెలవెలపోతోంది)

మునిబాలకుడు(2) : రాజా! శకుంతలను గుర్తుపట్టారా?

దుష్యంతుడు : (గంభీరంగా) సంభావనీయులైన మునికుమారులారా! నేను అపరాధను. నాకు ఏమీ జ్ఞాపకంలేదు. ఆమెను నేను రాజ్ఞిగా అంగీకరించలేను.

శకుంతల : (ఆత్మగతం) ఘోరం! దురంతం! మహారాజనేది ఏమిటో నాకు అవగతం కావడంలేదు.

మునిబాలకుడు(2) : రాజా! మాటలు అపూర్వంగా వున్నాయి.

దుష్యంతుడు : (తీవ్రంగా) నేను ఈ మెను భార్యగా అంగీకరిస్తే అది నా చిత్త చాంచల్యాన్ని సూచించదా! నేను లోకనిందకు పాత్రుణ్ణి కావలసిరాదా! నా ప్రజలు పరిహాసానికి అవహేళనాపూర్వక దృక్పరిసారాలకూ నేను గురవు కాబోనా!

శకుంతల : (స్వగతం) సిగ్గు సిగ్గు. ఆయన బాహుబంధంలో చిక్కి ఆయన గుండెల్లో తలదాచుకొని లోకాన్నే విస్మరించిననేను

తియ్యని కలలెన్నో కన్నాను. ఆ బాహువులే నన్నిప్పుడు త్రోసిరాజంటున్నాయి.

మునిబాలకుడు(2) : మీరన్నది నిజమే. కాని మీరు శకుంతలను పరిణయ మాడిన విషయం విస్మరిస్తున్నారు.

దుష్యంతుడు : లేదు. నేనామెను పరిణయమాడలేదు.

శకుంతల . (ఆత్మగతం) ఎంతటి అశాఘంగానికి గురి అయ్యాను. ఆనందశిఖరాలనుండి దుఃఖకూపంలోకి త్రోయబడ్డాను.

మునిబాలకుడు(2) : (శకుంతలతో) గత స్మృతులను మహారాజు దృష్టికి తేవడానికి యత్నించు.

శకుంతల : (హీనస్వరంతో) గతస్మృతులు! అసలు పవిత్రప్రేమే భగ్నమైనపుడు గత విషయాలేవో ఏకరువుపెట్టి ఆయనకు నచ్చచెప్పగలనా?

మునిబాలకుడు(2) : అయినా యత్నించి చూడు.

శకుంతల : (ధైర్యం తెచ్చుకుని) ఆర్యపుత్రా? (రాజు రాణిని సంబోధిస్తూ అనదగిన ఆ మాటలు అన్నందుకు సంకోచిస్తూ) రాజా! తొలుతగా మీరు తపోవనంలో అడుగుపెట్టి మాతో ప్రియ సంభాషణ నెరపిన ఆ శుభ సమయం జ్ఞాపకం లేదూ! వలపు చూపులతో సరసాభినందనాలతో మీరు నా మనస్సును హరించలేదూ! మీరు ఇపుడు కాదంటున్నారు. ఇది న్యాయమా?

(నిశ్శబ్దం)

దుష్యంతుడు : (మండిపడుతూ) మునిభామినీ! నీ చతుర ప్రసంగాలతో నా హృదయాన్ని ఆకర్షించి నా రాచఠీకపు గౌరవాన్ని మంటకలపడానికి యత్నించకు. ప్రేమ అనీ పెండ్లి అనీ అనకు. అనుదినమూ నీవు నీ జీవితంలో కలలుగనే ప్రేమ కంటే మాకు మా జీవితంలో ఎన్నో ముఖ్య విషయా లుంటాయి.

శకుంతల : రాజా! ఆగ్రహించకండి.

దుష్యంతుడు : అధికారదండంచేదాల్చి న్యాయపాలన చేయడానికే మేం ఇక్కడున్నది.

శకుంతల : (ఎత్తిపొడుపుగా) అయితే మీరు న్యాయాన్ని చాలా కఠి నంగా శాసిస్తున్నారన్నమాట. మీరు ఎలుగెత్తి చాటుకుం టున్న మీ న్యాయవిధిలో భార్యాపరిత్యాగం కూడా ఒక భాగం అనుకుంటాను. ఒకరెప్పపాటుకాలంలో రహస్యాన్ని బట్టబయలుచేసి మీకు సంశయ నివృత్తి చేస్తాను చూడండి.

(రాజనామాంకితమైన ముద్రికకోసం శకుంతల ఆశాజనకంగా తన వ్రేలివంక చూస్తుంది. కాని వ్రేలికి అంగుళీయకంలేదు. ఆమె తెల్లబోయి నిశ్చేష్టురాలవుతుంది)

దుష్యంతుడు : (విజయగర్వంతో) భేష్. బాగుంది. స్త్రీలు సహజంగా చతురులు అనృతవాదినులు.

శకుంతల : (సిగ్గుతో తలవంచుకుని) నేను దురదృష్టవంతురాలను. అంగుళీయకం ఎక్కడో జారిపడిపోయి వుంటుంది.

దుష్యంతుడు : (పరిహాసంగా) ఆహా! అపూర్వం! [illegible] కట్టు [illegible] విలాస దృక్కు [illegible] కరిగి నీరయి [illegible] ఘట్టాలెన్నో వున్నాయి. నీవు [illegible] అన్నీ నేర్చిన జాణవు కాదా.

శకుంతల : (క్రుంగిపోయి) దయయుంచి నన్ను అవమానించకండి. బహుశా నేను సెలయేట్లు [illegible] నీటిలో పడిపోయిందేమో!

దుష్యంతుడు : (వ్యంగ్యంగా) అలాగా ఈ అపూర్వ [illegible] ప్రేమ గాధకు సాక్ష్యాధారం ఇంకేమైనా వుందేమో ఆలోచించు.

శకుంతల : [illegible] మన దగ్గర [illegible] నేను [illegible] వచ్చింది. [illegible]

(శకుంతల దుష్యంతునికి [illegible] చెప్పడం [illegible] వేస్తుంది)

దుష్యంతుడు : ఊ, చెప్పు. వింటూనే వున్నా.

శకుంతల : "నీ మాపులే నాకు [illegible] క్షణంలో నాకు దివ్యానందానుభూతి కలుగుతున్నదని మీరనలేదా [illegible] ఘటం [illegible]!

దుష్యంతుడు : భేష్. కవిత్వం బాగుంది. కాని దురదృష్టం. ఆ ఘట్టాల్లో నాకు ఒక్కటీ జ్ఞాపకంలేదు!

మునిబాలకుడు(2) : (మండిపడుతూ) శకుంతల మిమ్మల్ని వందేస్తున్న దంటారా? కలాకపటం ఏమాత్రం ఎరుగని స్త్రీ ఈమె. తాను కలుసుకున్న తొలి వ్యక్తికే హృదయాన్ని అర్పించిన అమాయకురాలు.

దుష్యంతుడు : నేను సామాన్యంగా స్త్రీ జాతిని ఉద్దేశించి మాట్లాడుతున్నాను. స్త్రీలకు వంచన అలంకారప్రాయం. నేను నా ప్రజాభీప్సితానికి కట్టుపడివుంటాను. నేనెన్నడైనా ఎవరి నైనా పరిణయమాడానేమో నా ప్రజలను చెప్పమనండి.

శకుంతల : (కోపంతో కంపిస్తూ) పూజ్యులైన సదస్యుల ఎదుట మీరు నన్ను తిరస్కరించారు. నేను మోసపోయాను. దూరపు కొండలు నున్నగా ఆకర్షణీయంగా వుంటాయి. మృదు వర్తన మాటున కౌటిల్యం వుంటుందని ఎవరికి తెలుసు?

దుష్యంతుడు : (వ్యంగ్యంగా) నిజమే!

శకుంతల : రాజా! నన్ను పరిహసించకండి. తురుచ్ఛాయల్లో పరవశించి క్రీడిస్తున్న అమాయక మృగం బెబ్బులిని చూచి అది తనపైబడి చీల్చిచెండాడటానికి నిరీక్షిస్తున్నదని శంకిస్తుందా? అదేరీతిగా నేను వంచింపబడ్డాను.

(ఆమె విశాల సుందర నయనాలనుండి దుఃఖాశ్రుపులొక్కటొకటే దిగజారి ఆమె వక్షంమీదపడి అక్కడనుండి కాల్వగాగట్టి ప్రవహిస్తున్నాయి.)

మునిబాలకుడు(2) : శకుంతలా! నీవుచేజేతా చేసుకున్నదానికి పరితపించు— రాజా! మీ యిష్టంవచ్చినట్లుచెయ్యండి. ఈమెను ఈమె దురదృష్టానికి విడిచిపెట్టి మేం మా ఆశ్రమపథానికి తిరిగి వెళ్ళిపోతున్నాం.

శకుంతల : (దుఃఖంతో) విధి నన్ను పరిహసిస్తోంది. నాపై కుట్రపన్నినట్లుంది.

మునిబాలకుడు(2) : శకుంతలా! నిన్ను మహారాజు పరిత్యజించాడు. ఇక దైవమే నీకు శరణ్యం. మేం వెళ్ళిపోతున్నాం.

శకుంతల ; (అవమానంతో క్రుంగిపోతుంది)

దుష్యంతుడు : (తన పరిజనంతో) ఈమెను నా అంతఃపురానికి తీసికొని వెళ్ళండి. ప్రసవించేదాకా అక్కడఆశ్రయం కల్పించండి.

శకుంతల : (చిరచిరలాడుతూ) సిగ్గు. అప్రతిష్ఠ. ఇది సహింపరాని విషయం, మీ చూపుల్లో ఎక్కడా అనురాగలేశం లేదు. మీ హృదయం పాషాణ కఠినం,

దుష్యంతుడు : (నిశ్చలంగా) నన్ను నిందించి ప్రయోజనంలేదు.

శకుంతల : (నిరాశతో) లోకం ఎంత విశ్వాస ఘాతుకమైనదో ఇప్పుడు తెలిసివచ్చింది. ఈ జీవితం ఒకశాపం. నేను పరిత్యక్తను. హతభాగ్యురాలను. పోయిపోయి జీవితపు ముళ్ళపొదలపై పడ్డాను. అగ్నిజ్వాలలా వరించిన ఇంటిలో ప్రవేశించాను. ఈ విశాల ప్రపంచంలో ముతెక్కడికైనా పోతాను. తల్లీ భూమాతా! నన్ను తిరిగి చేర తీసుకునిపో. (పెనుగాలి వీస్తుంది. శకుంతల లజ్జాభారంతో విలపిస్తూ నిష్క్రమిస్తుంది)

శ్రీ

# మూడో అంకం—మొదటిరంగం

సాయంసమయం. వాతావరణం ప్రశాంతంగా వుంది. పర్వత శిఖరాగ్రాలనుండి వంకరటింకరగా క్రిందికి ప్రవహిస్తున్న సెలయేటి నీటిలో అస్తమిస్తున్న సూర్యుడు ప్రతిబింబిస్తున్నాడు. నీటి వారగా బుగురుగా పెరిగిన వృక్షపంక్తులు శతత్కాలపు వినూత్న శోభను విరజిమ్ముతూన్నాయి. చెట్లు విరగపండి మనోహరంగా వున్నాయి.

వినీలాకాశం క్రింద ఆ పరిసర ప్రదేశం ఒక ద్వీపంలా వుంది స్వర్గఖండమన్నట్లు అది అందాలుచిందుతూ వుంది. అక్కడా అక్కడా కొద్దిమంది పశుల కాపరులను మినహాయిస్తే ఆ ప్రదేశం నిర్జనంగానే వుందని చెప్పవచ్చు. సెలయేటిజాలు స్పటికంలాగా నిర్మలంగానూ వుంది, ప్రాభాతవాయువులాగా ప్రసన్నంగానూ వుంది. గాలి చిరుకదలికలుకూడా మధుమధుర సంగీతంలాగా వినబడుతున్న సెలయేటి జలజలలతో శ్రుతులు కలుపుతున్నాయి. ఆలసాలసంగా వున్న ఝురీ ప్రవాహంలోపడ్డ తమ ప్రతిబింబాలను తీరవృక్షాలు ముద్దుపెట్టుకుంటూ అవధులు దాటిన తమ సౌందర్యానికి ముగ్ధులై మురిసిపోయే క్రొత్త పెండ్లి కూతుళ్ళలా వున్నాయి.

దుష్యంతుడు ఆ మనోహర దృశ్యాన్ని చూస్తూ కూర్చున్నాడు. దేవేంద్రుని సేవలు ముగించుకుని ఆయన ఆ సుందర ప్రదేశానికి వచ్చి ఏకాంతంగా కూర్చున్నాడు. రథచోదకుడు మాతలి ఎక్కడికో వెళ్ళాడు. దుష్యంతుడప్పుడు మౌనంగా తన విషాదగాథను సెలయేటికి చెప్పుకుంటూ

వట్లున్నాడు. ఆ సమయంలో ఆయన ధ్యానముగ్ధుడైన యోగి పుంగవుడు లాగా వున్నాడు. వనసీమల గుసగుసలు వింటూ అతనుతన ఎడమ భుజం నద కొంచెంగా వాలికూర్చున్నాడు. గాలి సుగంధ భరితంగా వుంది. నీరవమైన ఆ మునివీకటిలో క్రిమికీటకాల కిచకిచలు వినవస్తున్నాయి.

దుష్యంతుడు : (తన అంగుళీయకం వంక చూస్తూ) అంగుళీయకమా! నీవు అదృష్టశాలివి ఒక నిగూఢ స్వప్ననుండిం నీవు నన్ను మేల్కొలిపావు. శకుంతలను అలక్ష్యం చేయడంలో నేను చేసినతప్పిదాన్ని ఇప్పుడు గ్రహిస్తున్నాను. అప్పుడు నేనంతటి క్రౌర్యానికి ఒడికట్టానో! నిండు కొలువులో ఆమెను నిర్దయగా అవహేళన చేశాను. (ఉంగరాన్ని ముద్దుపెట్టుకుంటూ)

ఈ ఉంగరాన్ని నాకు తెచ్చియిచ్చిన జాలరి ధన్యుడు. ఉంగరం సెంయేటి నీటిలో జారిపడివుంటుందని శకుంతల చెప్పనేచెప్పింది. కాని అప్పుడు ఆమెమాటలు నేను నమ్మ లేదు. ఆనందముగ్ధాలైన ఆ గతసన్నివేశాలు నాకుఇప్పుడు కళ్ళకుకట్టినట్లు కనబడుతున్నాయి. యవనిక తొలగి పోయింది. ఆమెను నేనుపరిత్యజించి యెన్నోఏండ్లయింది. (చల్లని చిరుగాలి వీస్తుంది. అతను కొంత వ్యథచిత్తు డౌతాడు)

దుష్యంతుడు : (భావోద్వేగంతో) అమూల్యమైన ఓ అంగుళీయకమా! చెప్పు. చెప్పు. నా ప్రియురాలు ఎక్కడ వుందో? చింతా భారంతో కృశించిపోయిందా?....ఓహో నా నిరర్థక సంభాషణకు నీవు నవ్వుకుంటున్నావా? ఔను అగాధమైన నా మనోవేదన నీకెలా అర్థమౌతుంది?

సూర్యుడు పశ్చిమాబ్ధిలో క్రుంకుతున్నాడు. చంద్రుడు నభో వీధి నుండి అప్పుడే తొంగితొంగి చూస్తున్నాడు. అంతగా వెలుతురుగానీ చీకటిగానీ లేదు. వస్తుజాలం అస్పష్టంగా అస్తవ్యస్తంగా దృగ్గోచర మౌతుంది. దుష్యంతుని మానసికస్థితికూడా అలాగే వుంది,

దుష్యంతుడు : (ఆత్మగతం) అనతి కాలంలో చంద్రుడు తన చల్లని వెన్నెలతో లోకాన్ని నింపివేస్తాడు. అలాగే నా ప్రియవతి పునస్సమాగమనాన్ని గూర్చిన సుఖస్వప్నం నేను ఎందుకు కనకూడదూ!

(అప్పుడాయనకు అస్పష్టంగా ఏవోమాటలు వినబడతాయి. ఆయన ధ్యానం మళ్ళించబడుతుంది. అల్లంతదూరంలో ఒక బాలకుడు సింహశాబకంతో ఆటలాడుకుంటున్నాడు. ఇద్దఱు ముని బాలికలు ఆతణ్ణి వారిస్తున్నారు.)

మునిబాలికలు : (బాలునితో) పెంకెపిల్లవాడా! ఆ సింహకిశోరాన్ని విడిచి పెట్టు. దాన్ని ఏడిపించకు.

దుష్యంతుడు : ఇది కాశ్యపమహర్షి ఆశ్రమం. దివ్యాంగనా నివాసభూమి- ఆశ్రమ వాతావరణానికి ఈ తర్క వితర్కాలు అను గుణంగాలేవు. వీరి కంటబడకుండా నేను ఈ దృశ్యాన్ని పరిశీలిస్తాను.

(సింహపుపిల్ల తోకను మెలిపెడుతూ ఆ పిల్లవాడు దాన్ని నానా బాధలు పెడుతున్నాడు. అది బాధతో మూలుగుతోంది. దుష్యంతుడు ఒక చెట్టు చాటునుండి ఆ దృశ్యాన్ని చూస్తున్నాడు.]

మునిబాలిక [1] : బాబూ! దాన్ని విడిచిపెట్టు. దాన్నిబాధించకు. అది నీ మీద విరుచుకు పడుతుంది. దానితల్లి చూచిందా అది నిన్ను ముక్కలు ముక్కలుగా చీల్చివేస్తుంది.

బాలుడు: [నవ్వుతూ] మీరు నన్ను భయపెడుతున్నారా? నేనేమీ పిరికివాడనుకాను. నేను దాన్నేమీ బాధపెట్టటంలేదు. ఊరికే దాంతో ఆడుకుంటున్నా, అది నా నెచ్చెలి. [దాని వంక చూస్తూ] ఏం, నువ్వు నా ప్రియ మిత్రుడివి కావూ? [దాని చెవి మెలిపెడతాడు]

దుష్యంతుడు: (స్వగతం) ఏమి? ఈ అతిలోక సాహసం? భావస్ఫోరకమైన అతని నేత్రాల్లో సౌందర్యరేఖ కొట్టవచ్చినట్లు కనబడుతోంది. ఇతని కన్నతండ్రి ఎంత ధన్యాత్ముడో!

మునిబాలిక(1): (బుజ్జగిస్తూ) బాబూ! ఈ సింహకిశోరాన్ని విడిచి పెడితే ఆడుకునేందుకు చక్కని బొమ్మనిస్తా. దాన్ని వదిలేస్తావు కాదూ? ఏం?

బాలుడు: (చెయ్యిచాచి) ముందియ్యి. తర్వాత దాన్ని వదిలేస్తా.

దుష్యంతుడు: ఏదో ఒక అజ్ఞాతానుబంధం నన్ను అతని చేరువకు తీసుకుపోతోంది.

(మునిబాలికలు అతనికి ఆటబొమ్మ ఇవ్వలేకపోయారు)

బాలుడు: మీరు నాకు బొమ్మ ఇవ్వలేదు. అంచేత నేను దీనితోనే ఆడుకుంటా?

మునిబాలిక(1): (రెండవ బాలికతో) నీవు నెమలిబొమ్మ లిఖించావు కదా! పోయిదాన్ని తీసుకునిరా.

మునిబాలిక[2]: అలాగే! తీసుకుని వస్తా. [నిష్క్రమించి]

దుష్యంతుడు: [ఆత్మగతం] ఈ ఈ బాలుడునాకెందుకో ముద్దొస్తున్నాడు. ఇతడు బాలుడుకాదు. సూక్ష్మాంశలో వున్న మానవుడు. ఇతడొక యోధుడవుతాడు—నేనెంత అభాగ్యుణ్ణి. [ప్రేమో

ప్రాయనాలన్నిటికి నేను దూరంగతుడనయ్యాను. పితృహృదయం తపించే సుతచుంబనాదులకు నేను నోచుకోలేదు.

బహుశా పుత్త్రాధికారి లేకుండానే నేను కనుమూస్తానేమో!

[రెండవ మునిబాలిక నెమలి చిత్రం తీసుకుని వస్తుంది]

బాలుడు: [తలత్రిప్పుతూ] ఇంత ఆలస్యంగానా బొమ్మ తెచ్చేది? నాకక్కరలేదు, నేను ఈ సింహపుపిల్లను విడిచిపెట్టను. దానికి ఒళ్ళుమండి కోపం వచ్చేదాకా దాన్ని ఏడిపిస్తూనే వుంటా. పోండి. మీ యిష్టంవచ్చినట్లు చేసుకోండి.

దుష్యంతుడు : [చెట్టుచాటుననుండి బయటకు వచ్చి బాలుణ్ణి సమీపిస్తాడు]

మునిబాలికలు : [దుష్యంతుణ్ణి ఉద్దేశించి] ఆర్యా! ప్రమాదకరమైన ఈ ఆటనుండి వీనిదృష్టి మరల్చడానికి యత్నించండి.

[దుష్యంతుడు అతని దగ్గరగా వెళ్ళి అతణ్ణి బుజ్జగించే అవకాశం లభించినందుకు ఆనందిస్తాడు.]

దుష్యంతుడు : [బాలుని హస్తరేఖలు చూచి ఆత్మగతం] ఇతని చేతిలో చక్రవర్తి లక్షణాలున్నాయి. [బిగ్గరగా పిల్లవానితో] అబ్బాయీ, ప్రమాదకరమైన ఈ ఆటమానివెయ్యి. జీవకోటిని హింసించడం మునిబాలకుల లక్షణం కాదు,

మునిబాలిక[1]: ఆర్యా! ఇతణ్ణి మునిబాలకుడనకండి.

దుష్యంతుడు : (ఆశ్చర్యంతో) అతని గంభీరాకారాన్ని బట్టి ఆ సంగతి విదితమౌతూనేవుంది. అయితే అతనివంశం?

మునిబాలిక(1): అతను పురువంశ సంభూతుడు. ఒక విషాద పరిస్థితిలో ఇతని తల్లి ఈ ఆశ్రమానికి వచ్చి ఇక్కడే ప్రసవించింది.

దుష్యంతుడు : (ఆత్మగతం) మాదీ పురువంశమే (బాలికలతో) ఇతని తండ్రి యెవ్వరో?

మునిబాలిక(2): (తిరస్కారపూర్వకంగా) ఏమిటీ? ఈతని తండ్రినిగురించి మీరడుగుతున్నారా? ఆతనొక కిరాతకుడు. అభమూశుభమూ ఎరుగని అర్ధాంగిని అకారణంగా పరిత్యజించిన కర్కశ హృదయుడు. హేయమైన అతని పేరు ఉచ్చరించడానికి మేం సిగ్గుపడుతున్నాం.

దుష్యంతుడు : ఈ మాటలు బాణాల్లాగా గుచ్చుకొని నన్ను వేధిస్తున్నాయి. పోనీ ఇతని తల్లినిగూర్చి ప్రశ్నింతునో కాని అలా అడగడం ఔచితికి భంగంకాదా!

బాలుడు : (స్ఫురణకు వచ్చి) ఓ మా అమ్మ ఎక్కడుందీ? నేను ఆమె దగ్గరకు వెళ్ళాలి.

మునిబాలిక : (దుష్యంతునితో) పాపం. ఇతను తన తల్లిని శకుంతలను తప్ప ఎవ్వరినీ ఎరగరు. ఆమెకు ఇతనిమీద పల్లమాలిన ప్రేమ. బహుశా ఆమె ఇతడిని వెదుక్కుంటూ ఇటే వస్తుందేమో!

'శకుంతల' అనే మాట దుష్యంతుని చెవికి మధురమైన సంగీతం లాగా వినబడుతుంది. ఆ పేరు మళ్ళీ మళ్ళీ వినాలని వుబలాటపడతాడు. దిక్చక్రంలో శీతకిరణుడు వుదయిస్తున్నాడు. సంజెచీకట్లు తొలగిపోయాయి. మబ్బులువిడిపోయినాయి. గుడ్డివెన్నెలలో ఆతను తన ఎదుటగా తనప్రణయ స్వరూపిణి శకుంతల రావడం చూస్తాడు. ఆమె బిట్టలు

దుమ్ముకొట్టుకుని వున్నాయి. భర్తృహీనయైన కాంత పాటించవలసిన కఠోరనియమాలవల్ల ఆమె ముఖల కాంతి హీనంగా వుంది. అనుకోకుండా తటస్థించిన దుష్యంతుణ్ణి చూచి ఆమె తనకళ్ళను తానే నమ్మలేకపోయింది. తాను కల కంటున్నట్లు భావించింది. కాని అంతఃస్ఫురణలో వారి మనసులు మాట్లాడుకొనడం మొదలుపెట్టాయి. శకుంతల దుష్యంతులు హర్షపుల కాంకితులయ్యారు. ఇరువురి నేత్రాలనుండి ఆనందాశ్రువులు వస్తున్నాయి. పరస్పర నిందారోపణలకు అప్పుడు వారి హృదయాల్లో తావులేదు. గతించిపోయిందే అని తప్పకాలాన్నికూడా వారు తప్పుపట్ట లేదు. వారి పరస్పర విలోకనాలనుండివెల్వడి మాటలకంటే కూడ సమ్యగవబోధకలిగిన ఆ తుదిచూపు ఆమెను పుల కింపచేపింది. అప్పుడు ఆమెకెంతో మనస్స్వాస్థ్యం లభిం చింది. చంద్రుడూ నక్షత్రాలూ నిశ్చలజలాల్లో తమ ప్రతి బింబాలు చూచుకుని పట్టరాని సంతోషంతో మురిసిపోతు న్నాయి. శకుంతలాదుష్యంతులు సెలయేటి వొడ్డున నిలబం ఉండగా క్రింద అగాధ జలాల్లో వారినీడలు పరస్పరది పెనవేసుకున్నట్లున్నాయి. అమాయక శిశువుల్లాగా వారు ఆకాంక్షతో ఒకరినొకరు చూచుకుంటూ స్తంభించి నిలబడి పోయారు. ఇద్దఱికీ నోటివెంట మాట పెగిలి రావడంలేదు చివరికి దుష్యంతుడే మౌనాన్ని భంగించి రుద్ధ కంఠంతో అన్నాడు.

దుష్యంతుడు : ప్రియా! ప్రియాతిప్రియా! ...

(అతనికంఠస్వనం హీనపడిపోతోంది. శకుంతల మూర్తీభవిం చిన దివ్యత్వమా అన్నట్లు నిలబడివుంటుంది. ఆమె మెల్లగా అన్నది.)

శకుంతల : ఆర్యపుత్రా! నన్ను గ్రహించండి. నా సర్వస్వం గ్రహించండి.

(చిక్కు విడిపోయింది. తుఫాను తగ్గిపోయింది. భూమీ—ఆకాశం, కాలమూ, అంతరమూ, సుఖమూ, దుఃఖమూ, అన్నీ భరింపరాని ఒక మహానందంలో కలిసి లీనమైపోయినాయి. అదేమో అర్థంకాక ఆ బాలుడు ఒకసారి దుష్యంతునివంకా ఒకసారి తన తల్లివంకా సాభిప్రాయంగా చూస్తున్నాడు. ఆశ్రమవాసులందరికీ ఈ శుభవార్త విన్నవించడానికి ముని బాలకులు పరుగెత్తుకునిపోయారు. ఇటువంటి దృశ్యానికి అలవాటు పడని సింహకిశోరం ఆశ్చర్యంతో నోరు తెరుచుకుని చూస్తోంది)

బాలుడు : అమ్మా! నీవు ఈయన్ను చూచి కన్నీరు కారుస్తున్నా వెందుకు?

శకుంతల : (గద్గద స్వనంతో) ఆయన్ను అడుగు. నీ ఎదుట వున్న దెవ్వరో నీ విధిని అడుగు.

దుష్యంతుడు : (ఆమెకు చేరువగావచ్చి) ప్రియా! నేను ఘోరాపరాధం చేశాను. నేను నిన్ను నిర్దాక్షిణ్యంగా నా కొలువు కూటం నుండి తరిమివేసిన ఆ భయంకర దినం తలుచుకుంటూంటే గుండె ఝల్లుమంటోంది. నలుగురి సమక్షంలో నిన్ను అవమానించిన నిర్దయుణ్ణి నేను. నన్ను క్షమించు. (మోకరిస్తాడు.)

శకుంతల : (దుష్యంతుని లేవనెత్తి) ఆర్యపుత్రా! లెండి. మీ దురంత వర్తనకు మీరు బాధ్యులుకారు. ఏతావతా మనం మన విధికి కర్తలం కాదు కదా!

దుష్యంతుడు : (లేచి) శకుంతలా! నీ ఔదార్యం దయా గుణం నిరవధికాలు.

శకుంతల : ఆర్యపుత్రా! నేను నా దుర్విధిని నిందించుకోవాలి. కాని మిమ్మల్నికాదు. తిరిగి మీ సుందరవదనారవిందాన్ని చూచే అదృష్టం నాకు లభించింది. అదేచాలు.

దుష్యంతుడు : నీ ధైర్యస్థైర్యాలు ప్రశంసనీయాలు. నీ పవిత్రశీలం నన్నుకూడా పవిత్రుణ్ణిగా మలచింది. నీపట్ల నేనెంతోనిష్కరుణంగా ప్రవర్తించాను.

శకుంతల : (హీనస్వరంతో) గతించినదానికి విచారించి ప్రయోజనం లేదు. దాన్నిగూర్చి మనం ఆలోచించవద్దు. జీవితంలో తారసిల్లే కష్టసుఖాలను సహన భావంతో అనుభవించడమే మానవధర్మం. (కొడుకునుద్దేశించి) భరతా! మీ నాయనగారి ఆశీస్సులర్థించు.

(భరతుడు కొన్ని అడుగులు ముందుకువేయగా దుష్యంతుడు అతణ్ణి గాఢంగా కౌగలించుకుంటాడు)

దుష్యంతుడు : (వాని వీపు నిమురుతూ) నా కుమారా! నా ప్రతిరూపమా! నా ఉత్తరదాయీ! భరతా! భగవంతుడు నిన్నుఅనుగ్రహించుగాక.

శకుంతల : అతను నా కుమారుడు. నా ఆశాఫలం.

దుష్యంతుడు : కాదు. మనయిద్దరి కుమారుడు(దుష్యంతుడు తన చేతితో వారిద్దరినీ స్పృశిస్తాడు. వారు ఆ చేతిని ముద్దు పెట్టుకుంటారు)

దుష్యంతుడు : (ఆశ్చర్య సంభ్రమాలు పెనగొనగా శకుంతలతో) అదిగో! కాశ్యపర్షి పరివారసమేతలగా ఇటు వేంచేస్తున్నారు. ఆ ముఖంలో ఎంతటి సంయమనం?

(కాశ్యపులు సమీపించి వారిని ఆశీర్వదిస్తాడు)

కాశ్యపర్షి : శకుంతలా! మీ దిద్వ్యధికి కారణం మీకు తెలియదు. మీ కష్టపరంపరలన్నింటికీ కారణం దుర్వాస మహర్షి శాపం. మీకిది అగ్నిపరీక్ష.

(శాపవృత్తాంతం వారికి తెలియదు. అంచేత వారొకరి వంక నొకరు ఆశ్చర్యంతో చూచుకుంటారు)

దుష్యంతుడు : పూజ్యమహర్షీ! మీరు ఈ విషయం చెప్పినందుకు మీకు నా కృతజ్ఞత.

కాశ్యపర్షి : (శకుంతలా దుష్యంతులతో) నిష్కళంకమైన ప్రేమ మార్గం ఎప్పుడూ ఒడుదుడుకులతో కూడి వుంటుంది. ఆ సుడిగుండంలోనుండి మీరిప్పుడు బయటపడ్డారు. మీరిప్పుడు పవిత్రీకృతులయ్యారు. మీకు దివ్యత్వం లభించింది. యౌవనవసంతం యొక్క మత్తు విడిపోయింది. మీలో ఇప్పుడు పరిపక్వ ఫలాన్వితమైన శరత్కాల శోభ అభివ్యక్తం కావలసివుంది.

దుష్యంతుడు : (శకుంతలా ప్రణయఫలంఅయిన భరతుని వంక చూస్తాడు)

కాశ్యపర్షి : (అక్కడ చేరిన అందరినీ ఉద్దేశించి) సంతానోత్పత్తితో దృఢతరమైన ప్రేమ బంధమె ఉత్తమమైనది. గార్హస్థ్య జీవితానుబంధంవల్లనే స్త్రీయూ పురుషులూ ఊహల్లోనూ చేష్టల్లోనూ ఉత్కృష్టస్థాయికి చేరుకుంటారు. దాంపత్య ప్రణయం యొక్క ఉదాత్త ప్రభావంవల్లనే సామాన్య

భౌతిక జీవితంనుండి దివ్యజీవితంవైపు పురోగమించడం సాధ్యమౌతుంది.

దుష్యంతుడు : పూజ్యమహర్షీ! మీ మాటలు విజ్ఞానగర్భితాలు.

కాశ్యపర్షి : (శకుంతలా దుష్యంతులతో) సుఖశాంతులరో తులతూగేటట్లు భగవంతుడు మిమ్మల్ని అనుగ్రహించుగాక! దుష్యంతా! ఇక నీవు నీ సతీసుతులతో నీ రాజ్యానికితిరిగివెళ్ళు. న్యాయబద్ధంగా ప్రజారంజకంగా రాజ్యాన్ని పాలించు.

"దుష్యంత మహారాజు
చిరకాలం వర్ధిల్లు గాక"

అని కాశ్యపుల అనుచరులందరూ ముక్త కంఠంతో నినాదాలు చేస్తారు. శీతాంశువు వారినిచూచి వారి సంతోషంతో పాలుపంచుకుంటాడు. వారి ప్రక్కనే వున్న సెలయేరు మధురంగా నినదిస్తూ ప్రవహిస్తోంది— మందవాయువుల మృదునిస్వనం ఆ మనోహరదృశ్యశోభను ఇనుమడింప జేస్తోంది. ప్రకృతి ఉల్లాసంగా మహిమాన్వితంగా వుంది.

# పెళ్లంటే ?

# పాత్రలు

1) ప్రకాశ్
2) లలిత
3) బాబూరావ్
4) జయ
5) కేశవరావ్
6) సుశీల
7) లక్ష్మి
8) సుందరి
9) సరోజిని
10) కృష్ణ

# పెళ్లంటే?

(లలితా ప్రకాశ్‌ల వివాహంనాటి రాత్రి. తొమ్మిది గంటల వేళ. లలిత ఇంటిలో అదో చిన్నగది. అయినా అది ఆకర్షణీయంగా అలంకరింపబడివుంది. అంతటా పెండ్లి కళ ఉట్టిపడుతోంది. లలితా ప్రకాశ్‌లు చాలా విలువైన దుస్తులు ధరించి పొంగిపొరలుతూన్న నవయావనంలో స్వస్థంగా సముల్లాసంగా వున్నారు.)

ప్రకాశ్ : అమ్మయ్యా! ఆఖరికి మనకు ఎలాగో ఏకాంతం లభించింది. ఎందుకొచ్చిన రభస యిదంతా. (నవ్వుతూ) ఆ వృద్ధ పురోహితుడు మంత్రాలతో మన ప్రాణాలు తోడేశాడు. వాటి అర్థం కనీసం ఆయనకైనా తెలిసి వుంటుందని నేననుకోను. ఇక ఆ ముసలి ముత్తైదువలూ, వాళ్ళ వేళాకోళాలూ సరే సరి. మనస్థితిని అర్థంచేసుకొని మనపట్ల సానుభూతి గల వాళ్ళెవరూ అందులోలేరు. ఇంకానయం. ఇప్పటికైనా ఎలాగో అలా వాళ్లు మనల్ని విడిచిపెట్టారు. అదే పదివేలు.

లలిత : (నవ్వుతూ) ఏమిటో అంత తొందర? మీరు బొత్తిగా సహనం కోల్పోయినట్లున్నారు.

ప్రకాశ్   కాకమరేమిటి? నా స్తవానికి మనకు ఇప్పుడే వివాహం జరిగింది, ఈ శుభఘడియ కోసం మనం నెల రోజులుగా వేచి వుండాల్సి వచ్చింది.

(ఆమెను అతడు చెయ్యి పట్టుకొని సోఫా మీద కూర్చోపెట్టు కుంటాడు.)

లలిత :  ఊఁ, ఇప్పుడు చెప్పండి. మీ విశ్వవిద్యాలయ జీవితం గురించి, ఎలా గడిపారో

ప్రకాశ్ .  నా విశ్వవిద్యాలయ జీవితమా! అద్భుతం  ఎన్నో కార్యకలాపాలూ, సభలు సమావేశాలూ.

లలిత :  అవిసరే! అమ్మాయిల సంగతి.

ప్రకాశ్   అమ్మాయిలా? చిలిపిగా మాట్లాడకు.

లలిత :  (ఉడికిస్తూ) మిమ్మల్ని నేను నమ్మను.

ప్రకాశ్ .  ఏమో అబ్బ! నాకు ఏ అమ్మాయి అన్నా ప్రత్యేకమైన ఆసక్తి ఏమీలేదు. వా స్తవానికి నేనింతవరకు చూచిన అమ్మాయిల్లో నీ వంటి అందక త్తె లేదు.

లలిత .  మరీ పొగిడేయకండి.

ప్రకాశ్   లేదు—లెదు. (లేచి ఆమె యెదుట నిలబడి) నిన్ను పొగడటంకాదు. నీ అందచందాల్లో శృంగారాత్మకమైన అద్భుతాకర్షణ యేదో వుంది. నిన్ను చూస్తుంటే కళానస్రష్టలైన అ ప్రాచీన చిత్రకారుల మనోహర చిత్రాలు నా స్మృతివీధిలో మెదలుతున్నాయి. నీ అవయవ రేఖలు తీర్చిదిద్దినట్లుంటాయి. ఉందా, లేదా అనిపించే నీ సన్నని నడుమూ

లలిత   చాల్లెండి మీ పొగ డ్తలకు నేను అర్హురాలను కాను.

ప్రకాశ్ : కవిలో వుండే కాల్పనికశక్తి, చిత్రకారునిలో వుండే కళాహృదయమూ రెండూ వున్నాయి నాలో. అంచేతనే నేను నిన్నొక అదర్శమూర్తిగా ఆరాధ్యదేవతగా కలలుకంటూ వుంటాను.

లలిత : నామీద మీకింత ప్రేమాభిమానాలున్నందుకు నాకు సంతోషంగా వుంది.

(ప్రకాశ్ ఆమె ప్రక్కన కూర్చుండి తన చేతిని ఆమె నడుం చుట్టూ పోనిచ్చి దగ్గరకు తీసుకుంటాడు)

ప్రకాశ్ : ఇంతకాలానికి నీతో ఏకాంతంగా ఇప్పుడు మాట్లాడ గలుగుతున్నాను. ఇంతకుముందు నీతో ఎన్నోసార్లు మాట్లాడాలని ప్రయత్నించాను. కాని నీ చెల్లెళ్ల ఎప్పుడూ పొంచి చూస్తూందేవాళ్ళు.

లలిత : (నవ్వుతూ) అంచేత మీకు నాతో మాట్లాడడానికి అవకాశం చిక్కలేదన్నమాట. పాపం.

ప్రకాశ్ : లలితా! నీ సంగతేమిటి? అపుడు నీకు మాత్రం నాతో మాట్లాడాలని అనిపించేది కాదా!

లలిత : కాకేం. అది సహజం. కాని మా అమ్మమ్మలేదూ! ఆవిడకు ఇటువంటివి గిట్టవు.

ప్రకాశ్ : అందుకనే ఇంట్లో ముసలమ్మలు తిరుగుతూ వుంటే నాకు మంటగా వుంటుంది.

లలిత : (నవ్వుతూ) ఒకనాటికి మీకు మాత్రం ముసలితనం రాదూ?

ప్రకాశ్ : రావచ్చు. కాని వయసులో వున్నవారి ఏకాంతానికి నేను అడ్డురాను.

ప్రకాశ్ : కవిలో వుండే కాల్పనికశక్తి, చిత్రకారునిలో వుండే కళాహృదయమూ రెండూ వున్నాయి నాలో. అంచేతనే నేను నిన్నొక ఆదర్శమూర్తిగా ఆరాధ్యదేవతగా కలలుకంటూ వుంటాను.

లలిత : నామీద మీకింత ప్రేమాభిమానాలున్నందుకు నాకు సంతోషంగా వుంది.

(ప్రకాశ్ ఆమె ప్రక్కన కూర్చుండి తన చేతిని ఆమె నడుం చుట్టూ పోనిచ్చి దగ్గరకు తీసుకుంటాడు)

ప్రకాశ్ : ఇంతకాలానికి నీతో ఏకాంతంగా ఇప్పుడు మాట్లాడ గలుగుతున్నాను. ఇంతకుముందు నీతో ఎన్నోసార్లు మాట్లాడాలని ప్రయత్నించాను. కాని నీ చెల్లెళ్ళు ఎప్పుడూ పొంచి చూస్తూండేవాళ్ళు.

లలిత : (నవ్వుతూ) అంచేత మీకు నాతో మాట్లాడడానికి అవకాశం చిక్కలేదన్నమాట. పాపం.

ప్రకాశ్ : లలితా! నీ సంగతేమిటి? అపుడు నీకు మాత్రం నాతో మాట్లాడాలని అనిపించేది కాదా!

లలిత : కాకేం. అది సహజం. కాని మా అమ్మమ్మ లేదూ! ఆవిడకు ఇటువంటివి గిట్టవు.

ప్రకాశ్ : అందుకనే ఇంట్లో ముసలమ్మలు తిరుగుతూ వుంటే నాకు మంటగా వుంటుంది.

లలిత : (నవ్వుతూ) ఒకనాటికి మీకు మాత్రం ముసలితనం రాదూ?

ప్రకాశ్ : రావచ్చు. కాని వయసులో వున్నవారి ఏకాంతానికి నేను అడ్డురాను.

లలిత . అది మీ ఇప్పటి వూహ!

ప్రకాశ్ : కాదు-కాదు. సరే దానికేంగాని మనం ఏదైనా తీసుకుందాం.

(దగ్గరలో టేబిల్ మీద రకరకాల స్వాదిష్టపదార్థాలు, ప్లాస్కులో టీ వున్నాయి. ప్రకాశ్ రెండు కప్పులతో టీ తీసుకొని వస్తాడు. ఒక కుర్చీ సోఫా దగ్గరకు లాక్కుని దానిమీద తాను కూర్చుంటాడు. ఆ దగ్గరలోనే వున్న మరో చిన్న టేబిల్ మీద ఖాద్య వస్తువులూ, టీ కప్పులూ ఉంచుతాడు. లలిత అతనికి అభిముఖంగా సోఫామీదనే కూర్చుని వుంటుంది. అతను నెమ్మదిగా టీ ఒక్కొక్క గుటకేస్తూ చప్పరిస్తూ వుంటే లలిత కూడా నాజూగ్గా అతన్ని అనుకరిస్తూ వుంటుంది. అలా త్రాగడం అయిపోయిన తర్వాత నెమ్మదిగా ఆ కప్పులుతిరిగి టేబిల్ మీద పెట్టిఇద్దరూ పసిపిల్లల్లాగా అమాయకంగా నవ్వుకుంటారు ఆలా ఒకక్షణం మనసారానవ్వుకున్న తర్వాత తిరిగిగంభీరంగా వుండిపోతారు. అతనొక తీపివస్తువుతీసి ఆమెనోటికిఅందిస్తాడు.కొంచెం ఇబ్బందినటిస్తూఆమె లేచిపోవడానికి ప్రయత్నిస్తుంది కాని అతను ఆమెను బలాత్కారంగా గెంటి సోఫా మీద కూర్చోపెడతాడు )

లలిత (ఉడికిస్తూ) అబ్బ చంపారండి.

ప్రకాశ్ : అరెరే! అలాగా! నేను నిజంగా విచారిస్తున్నాను.నీకు బాధ కలిగించాలని నా ఆశయంకాదు.

లలిత ఫరవాలేదులెండి. (అతనివంక ప్రణయ పురస్పరంగా చూస్తూ) ఇప్పుడు చెప్పండి. మీ యిష్టాయిష్టాలేమిటో?

ప్రకాశ్ నా యిష్టాయిష్టాలా?

లలిత ఔను

ప్రకాశ్ : (నవ్వుతూ) లావుపాటి ఆడవాళ్ళంటే నాకు రోత.

లలిత : (అతని వీపుమీద కొట్టి) కొంటెగా మాట్లాడకండి.

ప్రకాశ్ : (నవ్వుతూ) అందంగా ముచ్చటగా ముద్దులు మూట గడుతూ వుండే పెళ్ళాం అంటే నాకు ఎంతో యిష్టం. ఇంకా ఎన్నో ఇతర.....

లలిత : (వారించి) చాలు. చాలు. ఆపండి.

ప్రకాశ్ : నువ్వు తెలుసుకోవాలనుకుంది అదేగా? కాదూ!

లలిత : కాదు. మీరు ఏ ఉద్యోగం చేయాలనుకుంటున్నారో అని.

ప్రకాశ్ : ఉద్యోగాలూ, సద్యోగాలూ నాకు పనికిరావు.

లలిత : ఏమిటీ? ఉద్యోగం చెయ్యరూ! పేళాకోళం కట్టిపెట్టండి.

ప్రకాశ్ : నేనో మహాకవిగా దిగంత ఖ్యాతి గడించాలనుకుంటున్నాను.

లలిత : ఓహో! అలాగా (ఉడికిస్తూ) మీరు కవీ, నేను కవిగారి భార్యనూ! భేష్-అమోఘం. అయ్యో! కవిగారూ! మీరు ప్రణయ గీతాలు వ్రాసి నాకు అంకితం ఇస్తారుకదూ!

ప్రకాశ్ : నీవు కావాలనుకుంటే అలాగే చేస్తాను.

లలిత : (మరింత ఉడికిస్తూ) కవులకుకొంత విశృంఖలత్వమూ కొంత తిక్కా ఉంటుంది. ఆడవాళ్ళంటే మరీ వెఱ్ఱి. ఊరికే వాళ్ళ వెంట పడతారు.

ప్రకాశ్ : (నవ్వుతూ) నేను సౌందర్యారాధకుణ్ణన్నమాట నిజమే. కాని కళాదృష్టితోనే నేను ఆడవాళ్ళఅందచందాలను అభినుతిస్తూ ఉంటాను.

లలిత : (నవ్వుతూ వ్యంగ్యంగా) ఔను. ఔను. పాపం. కేవల సౌందర్య పిపాసతో....

ప్రకాశ్ : పరిహసించకు. (గంభీరంగా) ఏదో ఒకనాడు నాకు దిగంతఖ్యాతి కల్పించే కవిత నేను తప్పక వ్రాస్తాను.

లలిత : కవిత్వమూ! ఖ్యాతీ! ఊ!! ఇంకా....

ప్రకాశ్ : (నిశ్చలంగా) లలితా! మనం ప్రశాంతంగా ఆనందమయంగా కాలం గడుపుదాం. సాయం సమయాల్లో మనం మన గృహారామంలో కూర్చుందాం. నేను నా కవితాగానం చేస్తూ వుంటాను. నీవు పారవశ్యంతో వింటూంటావు. 'వీరు ఎవరై వుంటారా!' అని ఆశ్చర్యపోతూ శకుంత సంతానాలు వచ్చి మనదగ్గర వాలి మనతో కలిసిపోతాయి. అప్పుడు....

లలిత : (ఉడికిస్తూ) మీరేమీ బాధపడకండి. మీరు కవిశేఖరులని నేను చెప్తాను. అపుడయినా మీ స్వాతిశయానికి సంతృప్తి లభిస్తుందా మరి? ఏమండీ! నిజంగా మీరొక మహాకవి కాగలననే అనుకుంటున్నారా?

ప్రకాశ్ : నిస్సందేహంగా! (లలిత ఆవులించడం చూసి) నిద్ర వస్తోందా?

లలిత : కొంచెం.

ప్రకాశ్ : అయితే లోనికి వెళ్దాం.

(నిష్క్రమణ)

ప్రకాశ్ : (నవ్వుతూ) నేను సౌందర్యారాధకుణ్ణన్నమాట నిజమే. కాని కళాదృష్టితోనే నేను ఆడవాళ్ళఅందచందాలను అభినుతిస్తూ ఉంటాను.

లలిత : (నవ్వుతూ వ్యంగ్యంగా) ఔను. ఔను, పాపం. కేవల సౌందర్య పిపాసతో ..

ప్రకాశ్ : పరిహసించకు. (గంభీరంగా) ఏదో ఒకనాడు నాకు దిగంతఖ్యాతి కల్పించే కవిత నేను తప్పక వ్రాస్తాను.

లలిత : కవిత్వమూ! ఖ్యాతీ! ఊఁ! ఇంకా

ప్రకాశ్ : (నిశ్చలంగా) లలితా! మనం ప్రశాంతంగా ఆనందమయంగా కాలం గడుపుదాం. సాయం సమయాల్లో మనం మన గృహారామంలో కూర్చుందాం. నేను నా కవితాగానం చేస్తూ వుంటాను. నీవు పారవశ్యంతో వింటూంటావు. 'వీరు ఎవరై వుంటారా!' అని ఆశ్చర్యపోతూ శకుంత సంతానాలు వచ్చి మనదగ్గర వాలి మనతో కలిసిపోతాయి. అప్పుడు. ..

లలిత : (ఉడికిస్తూ) మీరేమీ బాధపడకండి. మీరు కవిశేఖరులని నేను చెప్తాను. అపుడయినా మీ స్వాతిశయానికి సంతృప్తి లభిస్తుందా మరి? ఏమండీ! నిజంగా మీరొక మహాకవి కాగలననే అనుకుంటున్నారా?

ప్రకాశ్ : నిస్సందేహంగా! (లలిత ఆవులించడం చూసి) నిద్ర వస్తోందా?

లలిత : కొంచెం.

ప్రకాశ్ : అయితే లోనికి వెళ్దాం.

(నిష్క్రమణ)

## మొదటి అంకం - రెండో దృశ్యం

(కొన్ని నెలల తర్వాత—ఒక సాయంత్రం నాలుగు గంటలవేళ. 23 సంవత్సరాల తరుణ వయస్సులో వున్న ప్రకాశ్ తన ఏకాంత మందిరంలో గ్రంథావలోకనంలో నిమగ్నుడై వుంటాడు. అతణ్ణి ఒక అందగాడికింద పరిగణించవచ్చు. తాను సృజించుకున్న ఒక ఊహా జగత్తులో-ఒక స్వాప్నిక జగత్తులో అతను పారవశ్యంతో విహరిస్తూ వుంటాడు. అతనిభార్య లలితకు 21 సంవత్సరాల వయస్సుంటుంది. ఆమె ఒక సాధారణయువతి. తన భర్త కవితారుచులను ఆమె ఏమీ పట్టించుకోదు. ఆమె గదిలో ప్రవేశిస్తుంది. ప్రకాశ్ ఏవో ఆలోచనల్లో నిమగ్నుడై వుంటాడు. ఆమె అతణ్ణి సమీపించి అతని భుజాలు పట్టుకొని కుదుపుతూ టీకప్పు అందిస్తుంది. అతనుదాన్ని యాంత్రికంగా తీసుకొని తన టేబిల్ మీద పెట్టి మళ్ళీ పుస్తకంవంక అదేక ధ్యానంలో చూడడం మొదలుపెడతాడు. ఒకక్షణం లలిత అతణ్ణి పరిశీలనగా చూచి అతనిధ్యాస మరల్చడానికి ప్రయత్నిస్తుంది.)

లలిత : (గొంతు సవరించుకుని మెల్లగా దగ్గుతూ) టీ చల్లారిపోతోంది.

ప్రకాశ్ : (ఉలికిపడి) ఓః మరచిపోయాను.

(ఒక గుటకలో కప్పు ఖాళీచేసి తిరిగి గ్రంథపఠనంలో మునిగిపోతాడు. అతనికి ధ్యానభంగం కలిగించి, యెలాగైనా మాట్లాడించాలనే పట్టుదలతో లలిత అతనికి ఎదురుగా ఒకకుర్చీలో కూర్చుంటుంది)

లలిత . ఏమండీ! నేనొకదాన్ని ఇక్కడ వున్నాననే గ్రహింపు మీకేమైనా ఉందా?

ప్రకాశ్ : (పుస్తకంపేపే విర్విమేషంగా చూస్తూ) ఆc! ఆc, లేకేం వుంది. వుంది

లలిత : ఏమిటి వుంది, నా మొహం. అయితే నాతో మాట్లాడరేం!

ప్రకాశ్ నేనేదో కార్యవ్యగ్రుడనై ఉన్నాను కదా. ఊరికే నిన్ను కదిపి నా మనస్సుకు ఉపహతి కల్పించకు

లలిత : (మెఱుపు కొట్టినట్టయి) నేను ఇప్పుడు మీతో మాట్లాడాలి.

ప్రకాశ్ (విసువుతో పుస్తకం మూసివేసి) సరే. దేన్ని గూర్చి?

లలిత నా ప్రయాణాన్ని గూర్చి.

ప్రకాశ్ (త్రుళ్ళిపడి) నీ ప్రయాణాన్ని గురించా? ఎక్కడికి వెళ్లాలనుకుంటున్నావు?

లలిత : నా పుట్టింటికి, మార్పుకోసం.

ప్రకాశ్ వేళాకోళమాడకు. నీవిక్కడకు వచ్చి ఆరు నెలలు కూడా కాలేదు. నిన్ను అర్థంచేసుకోవడానికి నేనింకా ప్రయత్నిస్తూనే వున్నాను. అయినా, నీమీద మీ 'అమ్మ' వర్ధీయెక్కువ.

లలిత : (చిరుకోపంతో) ఎవరి పిల్లలమీద వారి తల్లులకు సహజంగా వ్యామోహం ఉంటుంది. అలాగే మా అమ్మకూడాను. మీ అమ్మగారికికూడా మీ మీద బహుశా అంతటి వ్యామోహం ఉండి ఉంటుంది.

ప్రకాశ్ : నువ్వనేది నిజమేకావచ్చు కాని నీ మీద మీ అమ్మ ప్రభావం మాత్రం సరియైందికాదు. మీ అమ్మ పెంపకంలో నీవు మొండిగా నిరంకుశంగా తయారయ్యావ్. నీయంతటివారు లేరని నీ భావన.

లలిత . (కుర్చీలోంచి లేచి) నేను ఇది ఇక ఏ మాత్రమూ సహించలేను. మీ రెప్పుడూ నా తల్లిదండ్రులను విమర్శిస్తూనేవుంటారు. మీకు అహంభావం ఎక్కువ. యుక్తాయుక్తవిచక్షణలేని మేధ మీది. (కొంచెం ఆగి కోపంపట్టలేక) మీకంటే పశువు . .

ప్రకాశ్ : (నిగ్రహంతో ఆమెను ఒప్పించాలని ప్రయత్నిస్తూ) నా మాట విను. కూర్చో. వృధా కోపంతెచ్చుకోకు. నేను ఈనాడే పెళ్ళి చేసుకొనడం తటస్థిస్తే నీవంటిదాన్ని పొరపాటున కూడా ఎంచుకునేవాణ్ణి కాదు.

లలిత . ఓహో! నేను మాత్రం నీవంటివాడి ముఖంకూడా చూచే దాన్నికాదు. నీలో దయాదాక్షిణ్యాలు మృగ్యం. కవిత్వం ఉంటే చాలు. ఇక ఏమీ అక్కర్లేదు.

ప్రకాశ్ . (ఆమె దగ్గరగావచ్చి ఆమెచేతిని తనచేతితో నొక్కుతూ మృదుస్వరంతో) లలితా! నీవు నా గురించి దురభిప్రాయపడకు, నీవు

నా అర్ధాంగివి కనుక నిన్ను సుఖపెట్టడం నా విధి. నీకు కావలసిన ఏ విధమైన భౌతిక సుఖాన్నయినా అందిస్తాను. కాని నీకు నా హృదయాన్ని మాత్రం అర్పించలేను.

లలిత : బాగుంది. ప్రకాశ్! నేను నీతో నిజంగా విసిగివేసారిపోయాను. నేను నా పుట్టింటికి తిరిగి వెళ్ళిపోతాను. ఇక్కడ నాకు జీవితం హాయిగా వుంటుంది. నాకు మనోహ్లాదం కలిగించేది ఇక్కడ ఏమీలేదు, దయాశూన్యమైన నీ కఠిన స్వభావం నేను సహించలేకుండా వున్నాను.

ప్రకాశ్ : లలితా! నిన్ను చూస్తే నిజంగా నాకు జాలివేస్తోంది. నీకోసం నేను నా కవితోపాసనకు స్వస్తిచెప్పలేను. కాని చూడు. గగనతలంమీద ఇంద్రధనువును చూస్తే నీకు పారవశ్యం కలగటం లేదూ! మందపవనం వీస్తున్నప్పుడూ, మిలమిలలాడే వెన్నెల విశ్వమంతటా పరచినట్లున్నప్పుడూ పరవశించి గొంతెత్తి పాడాలనిపించదూ?

లలిత : (వెక్కిరింపుగా) నేను వెఱ్ఱిదాన్ని కాదు.

ప్రకాశ్ : (తెల్లబోయి) అంటే నీ ఉద్దేశ్యం?

లలిత : నేనో సరళ స్వభావంగల సామాన్య యువతిని. (ఏహ్యభావాన్ని సూచిస్తూ) చంద్రబింబాలూ, ఇంద్రధనువులూ నాకక్కరలేదు. నాక్కావలసింది సరసుడూ సహృదయుడూ అయిన భర్త. ప్రశాంతంగా చక్కగా వుండేయిల్లు.

ప్రకాశ్ : నిజమే. నేనూ అంగీకరిస్తాను. నన్ను మెప్పించి నా హృదయాన్ని ఆకర్షింపగల ఏదో విశిష్ట గుణంలేని ఆడదాన్ని మాత్రం నేనెన్నడూ ప్రేమించలేను. కేవల శారీరక సౌందర్యం కాదు నాకు కావలసింది.

లలిత : స్త్రీ హృదయాన్ని అర్థంచేసుకొని ఆదరించగల మనిషి కనికెవరికైనా మానాన్న నన్నిచ్చి పెళ్ళి చేయవలసింది.

ప్రకాశ్ : (దెబ్బతిన్నట్లయి) లలితా! నీవలాఅనడం అన్యాయం. సాధ్యమైనంతవరకు నేను నీకు అనుకూలంగా ఉండాలనే యత్నిస్తున్నాను. కాని మన యిద్దరిమధ్యా ఎప్పుడూ ఏదో అవరోధం వచ్చి పడుతూనే వుంటుంది. నా ఆశయాలూ, ఆవేశాలూ గోడతోచెప్పుకున్నా సమాధానం వస్తుందేమోకాని, నీదగ్గర ఎంత మొరపెట్టుకున్నా ప్రయోజనం శూన్యం.

లలిత : (కోపంతో) అంత దారుణంగా మాటలాడడానికి నీకెంత గుండె!

(ఆవేశంతో టీకప్పు అతనిమీద గిరాటుపెడుతుంది. అతను దాన్ని తప్పించుకుంటాడు. అది నేలమీదపడి ముక్కలు ముక్కలు అవుతుంది.)

ప్రకాశ్ : (కొంచెం కోపంతెచ్చుకుని) నీ ప్రవర్తన ఎలా వున్నాసరే నేను సరిపెట్టుకొనిపోతాననుకుంటున్నావేమో, అది అసంభవం. నీవు నీ పద్ధతులు మార్చుకోవాలి. నీ మంకుతనం, ముంగోపం, దురహంకారం నేను ఇక ఏమాత్రం సహించేదిలేదు–నీవు ఇలాగేవుంటే నీ తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళిపోవలసి వుంటుంది.

లలిత : (నిర్లక్ష్యంగా) నేను అక్కడే హాయిగా వుంటాను. జీవితాంతం నేను అక్కడ వున్నా నాకు ఏమీ ఫరవాలేదు.

ప్రకాశ్ : (కొంచెం చల్లబడి) సరే. నీకు నీ తల్లిదండ్రులంటే మోజులావుంది. నిన్ను నిందించి ప్రయోజనంలేదు. అయినా పరస్పర సదవగాహనకోసం మనం ఇంకా కొంత యత్నించటం బాగుంటుందేమో! అందుకు కొంతకాలం పట్టవచ్చు.

లలిత : మన మధ్య అంతులేని అగాధం వుంది. పరస్పర సదవగాహన మనకు సాధ్యమౌతుందని నేననుకోను.

ప్రకాశ్ : అనుల్లంఘనీయమైన ఈ వివాహబంధంలో మనం శాశ్వతంగా చిక్కుకొనిపోయినందుకు నేను నిజంగా విచారిస్తున్నాను. మన వైవాహిక విధానంలోనే ఈలోపం వుందని నాఊహ. విభిన్నస్వభావాలూ, అభిరుచులూకల స్త్రీ పురుషులకు మెడలు విరిచి పెళ్ళిచేస్తారు.

లలిత . నేనలా అనుకోను.

ప్రకాశ్ : (వ్యంగ్యంగా) అయితే మన వివాహం ఇంత లక్షణంగా ఉండడానికి కారణమేమిటంటావ్?

లలిత : నీవో వింతవ్యక్తివి కనక. నీకు భావావేశం ఎక్కువ, నీవో వూహాప్రపంచాన్ని సృజించుకొని అందులో విహరిస్తూ వుంటావు. ఆ ప్రపంచంలో మల్లెలూ, మొల్లలూ, గులాబీలూ తప్ప, ఇంకేవీ నీకు దృగ్గోచరంకావు. కాని గులాబీలకు ముళ్లుంటాయనీ, మల్లెరేకుల క్రింద కీటకాలుంటాయనీ నాకుతెలుసు.

ప్రకాశ్ : జీవితంలో వికారంగా వుండే మరోవైపు నేనెరుగనిదికాదు, కాని నా కంటికి గోచరమయ్యేది జీవితసౌందర్యం మాత్రమే. ఎందుకంటే నేనుకేవలం సౌందర్యోపాసకుణ్ణికనుక. అయినా ప్రపంచంలో వికృతంగా అపరిణతంగా వుండే వస్తుజాలాన్ని చూచి కూడా నేను సహించగలను. అంచేతనే నేను నీ యెడల ఇంతకాలమూ సహనం వహించివున్నా.

లలిత : (మండిపడి) నాకు పరిపూర్ణ జ్ఞానంలేదనీ, నాలో ఏవో అరగొరలున్నాయనీకదా నీ భావన! (ఎత్తిపొడుపుగా) 'నీవు మూర్తీభవించిన పరిపూర్ణత్వానివనీ, నా ఆరాధ్యదేవతవనీ ఒకప్పుడు నీవేకదా అంది (అతనివంక ఆశాజనకంగా చూస్తుంది)

ప్రకాశ్ : (ఆమె వలపుచూపులకు చలించకుండా) ఔను. అన్నాను. అది భౌతికంగా, మానసికంగా కాదు.

లలిత : అలాగా, (ఒక క్షణంఆగి) నీ ఊహాలోకాల్లో నీతోపాటు విహరించడానికి నాకు అర్హత లేదని నీవు భావిస్తున్నప్పుడు నిన్ను నీ ఊహలకు వదలివేయడమే నాకు ఉచితంగా తోస్తోంది.

(తిరస్కారభావంతో అతన్నివదలి ఆమె వెళ్ళిపోతూ తలుపు గభాలునవేస్తుంది. ప్రకాశ్ భుజాలు ఎగరవేస్తూ ఆమె వెళ్ళిపోయినందుకు ఎంతో ఆనందిస్తాడు. అక్కడ ఇంకెవరూ లేరని నిర్ధారించుకునేందుకు తలుపువంక ఒకసారి చూచి అతను తిరిగి పుస్తక పఠనంలో మునిగి పోతాడు)

## రెండో అంకం - మొదటి దృశ్యం

(కొన్నాళ్ళ తర్వాత-అది సిటీక్లబ్బు. దానిలో ఒక విశాలమైన గది. దానినిండా కుర్చీలు సోఫాలుంటాయి. ఆ గదిలో మూలగా ఒక టేబిల్ మీద కొన్ని వారపత్రికలూ కొన్ని మాసపత్రికలూ ఉంటాయి. సభ్యుల రాకపోకలతో క్లబ్బంతా హడావిడిగా వుంటుంది. అది సాయంకాలం అయిదుగంటలవేళ. ప్రకాశ్ రాజారావు ప్రవేశిస్తారు. రాజారావు క్లబ్బు కార్యదర్శి. ప్రకాశ్ ఆబాల్య మిత్రుడు)

రాజారావ్ : మనం వెళ్ళి టెన్నిస్ చూద్దామా? ఇవాళ అది మా క్లబ్బుతాలూకూ టోర్నమెంట్

ప్రకాశ్ : నీవు ఏమీ అనుకోకుండా వుంటే ఈ పత్రికలు చదువుకుంటూ ఉంటాను. నీవు వెళ్ళి ఆటనుచూడు.

రాజా : సరే, నేను తర్వాత వచ్చి నిన్ను కలుసుకుంటాను.

రాజారావు అక్కడినుండి వెళ్ళిపోతాడు. ప్రకాశ్ ఒక వారపత్రిక తీసుకుని సోఫామీద కూర్చుండి చదువుతూ వుంటాడు. ఇంతలో 20 సంవత్సరాల యువతి రావడంతో అతని ఏకాగ్రతకు భంగం కలుగుతుంది. ఆమె అంత పొడగరికాదు, పొట్టికాదు. ఆమె అవయవాలు తీర్చి దిద్దినట్లు సమవిభక్తంగా వున్నాయి. శరీరపు వంపుసొంపులను చక్కగా ప్రదర్శించడానికి అనువుగా వుంది ఆమె వస్త్రాలంకరణ. ఆమె పాశ్చాత్య రీతిలో జుత్తుక త్తిరించుకునివుంది. ఆమె గదిలో ప్రవేశిస్తూనే ప్రకాశ్ వంక ప్రేమగా చూస్తుంది.

ప్రకాశ్ : (లేచినిలబడి) హల్లో!

ఆమె : (నవ్వుతూ) హల్లో! మిమ్మల్ని నేను ఇదివరకు ఎప్పుడూ చూచినట్లులేదే?

ప్రకాశ్ : లేదు. నేను ఇక్కడకు ఈ రోజే వచ్చాను. ఈ క్లబ్బు సెక్రటరీ నా చిరమిత్రుడు.

ఆమె : ఓ, అలానా! అయితే మీరు మాకు అతిధులన్నమాట.

ప్రకాశ్ : ఔను. మీరు....ఈ క్లబ్బు సభ్యులా?

ఆమె : ఔను. నేను ఇక్కడకు ఒకవారం క్రితమే వచ్చాను. నా పేరు జయ. (ప్రకాశ్‌తో కరచాలనం చేస్తుంది. ఇద్దరూ కూర్చుంటారు.)

ప్రకాశ్ : నా పేరు ప్రకాశ్.

ఆమె : (ఆశ్చర్యంగా) ప్రకాశ్. మీరు-మీరు ప్రఖ్యాత కవి ప్రకాశ్ కాదు గదా!

ప్రకాశ్ : (నవ్వుతూ) ఔను-నేనే.

జయ : (అభినందిస్తున్నట్లు) మిమ్మల్ని కలుసుకున్నందుకు నాకు చాలా ఆనందంగావుంది. మీ రచనలు నేను కొన్ని చదివాను. అవి

భావగర్భితంగా ఆశాస్యోకరంగా వున్నాయి. అవి మీలో వున్న సృజనాత్మకశక్తిని వ్యక్తం చేస్తున్నాయి.

ప్రకాశ్ : మీరు ఆలా అంటూంటే వినడానికి చాలా కుతూహలంగావుంది. ఈ రోజున మిమ్మల్ని కలిసికొనడం నా అదృష్టం. మీరెవరో, ఏం చేస్తూవుంటారో నేను తెలుసుకోవచ్చా?

జయ : ఓ, దానికేం—తప్పక తెలుసుకోవచ్చు. ఇటీవలనే నేను నా డిగ్రీ తీసుకున్నాను.

ప్రకాశ్ : అయితే ఉద్యోగాన్వేషణలో ఉన్నారనుకుంటాను.

జయ : పాక్షికంగాగాక రోజంతా వుండే ఉద్యోగంఏదైనా....

ప్రకాశ్ : (కుతూహలంగా) అంటే మీ ఉద్దేశ్యం?

జయ : (అతనివంక చూచి తృప్తిగా నవ్వుతూ) వివాహం.

ప్రకాశ్ : (విస్మయంతో) వివాహం! చాలా చక్కని ఉద్యోగం. అయితే మీకుతగ్గ సరియైనవాణ్ణి ఎన్నుకోగలిగితే....

జయ : (కొంచెం నిరుత్సాహంతో) సరియైనవాణ్ణా? నిజమే—ప్రకాశ్! ఓ, సారీ! నేను మిమ్మల్ని ఆలా పిలవవచ్చా?

ప్రకాశ్ : ఓ, దానికేం. నిరభ్యంతరంగా. నేనీ లాంఛనాలూ గట్రా ఏమీ పాటించను. ఇవాళ క్లబ్బు తాలూకు టెన్నిస్ టోర్నమెంటు ఉందిట. మీరు చూడాలనుకుంటున్నారా?

జయ : లేదు—నేను ఇక్కడ మీతోనే కాలక్షేపం చేస్తాను. ఈ క్లబ్బు సభ్యులంటే నాకు అంత ఇష్టంఉండదు. అందరందరూ వాగుడు గాయలు. ఎప్పుడు ఏవో గొడవపడుతూనే వుంటారు. మీరు వారిలాకాదు. ప్రశాంతంగా వుంటారు. మీ యీ ప్రశాంతత మీ విజ్ఞానానికి సంకేతం అనుకుంటాను.

ప్రకాశ్ మీరలా నన్నభినందిస్తున్నందుకు నాకెంతో ఆనందంగా వుంది. నా భార్య నాతో ఇలా అభినందన పురస్సరంగా మాట్లాడితే ఎంతగానో ఆనందించేవాణ్ణి.

జయ : (తెల్లబోయి నిరుత్సాహంతో) ఓ, మీ భార్య! అయితే మీరు వివాహితులా?

ప్రకాశ్ ఔను—అది మీకు చిత్రంగా తోస్తోందా?

జయ : ఔను, కొంచెం.

(జయ అతని చరిత్ర సాంతం తెలుసుకోవాలని తాపత్రపడుతుంది. కాని అటు చూచి మెంబర్లంతా బిలబిలలాడుతూ తిరిగి క్లబ్బుకు రావడంతో అవరోధం కలుగుతుంది వారందరూ ఉల్లాసంగా చిన్నగా ఏవో కబుర్లుచెప్పుకుంటూ వుంటారు)

కేశవరావు (ప్రవేశించి) ఆట అద్భుతంగా వుంది. శీలా! కృష్ణా! ఈరోజు ఆటలో మిమ్మల్ని జయలక్ష్మి వరించినందుకు మీకు నా హార్దికాభివందనాలు.

జయ, కృష్ణ : మీకు మా ధన్యవాదాలు.

కేశవ : సోదర సోదరీమణులారా! ఇప్పుడు మనం విజయోత్సవం జరుపుకుందాం. ఏవైనా పానీయాలు సేవిద్దాం

రాజా : (సభ్యులనుద్దేశించి) ఈ ఈరాత్రి ఇక్కడ మన మధ్య వున్న ప్రఖ్యాత కవి ప్రకాశ్‌గారిని మీకు పరిచయం చెయ్యడానికి కుతూహల పడుతున్నాను.

(అందరు ప్రకాశ్‌వంక ఆదర పూర్వకంగా చూస్తూ నమస్కారం చేస్తారు ప్రకాశ్ నిలబడి వారి అభినందనలు స్వీకరిస్తాడు అందరూ కూర్చుంటారు. బాయ్ పానీయాలు తెచ్చి అందరికి అందిస్తాడు. ప్రకాశ్‌కు కూడా ఇవ్వబోతారు. కాని అతను తీసుకోడు)

కేశవ : (ఆశ్చర్యంతో) పానీయం తీసుకోరూ! (నవ్వుతూ) ఏాదకద్రవ్యాలు ఏవీ ముట్టుకోరా యేం?

ప్రకాశ్ : ఔను.

(ఇతర సభ్యులు ఒకరి చెవిలో ఒకరు ఏవో గుస గుస లాడు కుంటారు. కాని యెవ్వరూ ఏమీ వ్యాఖ్యానించరు)

కేశవ : పోనీలెండి. మేం సేవిస్తే మీకేమీ అభ్యంతరం లేదుగా!

ప్రకాశ్ : అది మీ యిష్టం. నాకేం అభ్యంతరం?

(జయ, ప్రకాశ్ తప్ప అందరు తాగుతారు)

కేశవ : నాకు తాగడం అన్నా, నాట్యం అన్నా సరదా!

ప్రకాశ్ : పాశ్చాత్య సభ్యతపట్లగల మన దౌర్బల్యాన్ని అది సూచిస్తుంది.

కేశవ : (నవ్వుతూ) దౌర్బల్యమా! ఎంత చక్కని అవకాశాన్ని పోగొట్టుకుంటున్నారో మీకు తెలియకుండా వుంది తాగుడు, నాట్యం - ఈ రెండూ లేకపోతే జీవితం నిస్సారం. నిరర్థకం,

ప్రకాశ్ : నిజమే. కాని మన భారతీయులకుకాదు. మనం ఆంగ్లేయుల దురభ్యాసాలను అనుకరిస్తాం. కాని వారి సదాచార సంపత్తిని మాత్రం అలవర్చుకోం. ఇది మన దురదృష్టం.

జయ : ప్రకాశ్ చెప్పింది వాస్తవం ఆంగ్లేయుల జీవితంలో దోషభూయిష్ఠంగా ఉండే కొసనుండి మనం మన జీవితాన్ని ఆరంభిస్తాం.

సుశీల : కాని జీవితంలో మనకు కొంతవినోదం అక్కర్లేదా? మనం మహర్షులం కాదు.

లక్ష్మి : ఏదో సరదాగా కాలక్షేపం చెయ్యడానికి మిత్రబృందంతో

కలిసి మెలిసి వినోదించడానికీ, అనుదిన జీవితంలో కలిగే మనోవైక ల్యాన్ని మరచిపోవడానికీ, మనం క్లబ్బుకు వస్తూంటాం.

సుశీల : త్రాగుడూ, ఇంకా ఇతర వినోదాలూ చాలా అవసరం. అవి లేకపోతే మనం ప్రౌఢవయసులోనే ముసలివాళ్ళం అయిపోతాం.

సుందరి : అంతేకాదు. ముప్పై ఏండ్లు నిండక ముందే చచ్చి పోతాంకూడా!

సుశీల : అదేంకాదు. నేను లండన్‌లో వున్నప్పుడు తాగేదాన్ని. అంచేత ఇక్కడకూడా నేను ఆ అలవాటు మానలేకుండా వున్నాను. అదీ గాక నా యిష్టంవచ్చినట్లు చేసే అధికారం నాకుంది

ప్రకాశ్ : ఔను. మీ యిష్టంవచ్చినట్లు ప్రవర్తించే అధికారం మీకుంది. కాని త్రాగడం మాత్రం కేవలం నిష్ప్రయోజనం. మీకు డబ్బుంటే మీరు దాన్ని సద్వినియోగం చెయ్యడానికి ఎన్నో యితర మార్గాలున్నాయి.

సుశీల : ఎలాంటివంటే....

ప్రకాశ్ : (వ్యంగ్యంగా) పేదలను పేదలుగా వుంచితేనే మనం భాగ్యవంతుల మయ్యేది.

రాజారావ్ ; మీ సంభాషణకు అంతరాయం కల్పిస్తున్నందుకు విచారిస్తున్నాను. అప్పుడే ఎనిమిది అయింది. ప్రక్కగదిలో నాట్యాలుంటాయి. మీరందరూ ఆ నాట్యాల్లో పొల్గొని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి. (అందరూవెళ్ళిపోతారు. జయ-ప్రకాశ్ మాత్రం వుండిపోతారు) ప్రకాశ్. నీవు రావా!

ప్రకాశ్ : సారీ. రాజా! నాటనం చెయ్యడం నాచేతకాదు.

రాజా ; జయా! నీసంగతి యేమిటి ?

జయ : నేను ప్రకాశ్‌తో మాట్లాడటానికి కుతూహలపడుతున్నాను మీరు ఏమీ అనుకోకుండా వుంటే నేనూ వుండిపోతాను.

రాజా : సరే. ప్రకాశ్ నలుగురితో బాగా కలుపుగోరుతనంగా వుండేలా చూడు.

(రాజారావు వారిని వదలి నాట్యానికివెళ్తాడు- ప్రక్కగదిలోనుంచి సంగీతం వినబడుతుంది.)

జయ - (ఆ స్వరం వింటూ) అది వాల్ట్జు ఒక విధమైన పాశ్చాత్యనాట్యం.

ప్రకాశ్ - అయితే నీవీ రాత్రి అక్కడకు ఎందుకు వెళ్ళలేదు-

జయ : ఏం ఫరవాలేదు. నేను, ఎక్కడున్నానో నాకుతెలుసు. ప్రకాశ్ : నీ వేదోలా వున్నావ్. ఉల్లాసంగా వున్నట్టులేదు. నేను నీకు ఏదైన చేయదగిన సాయం వుంటే చెప్పు-

ప్రకాశ్ : లేదు లేదు. నీకు నేను కేవలమూ ఓ పరాయి వ్యక్తిని. నేనంటే నీకంత ఆసక్తి ఏమిటో చెప్పు.

జయ : నీవు మహామేధావివి కనక, మేధావుల సాంగత్యాన్ని అందరూ అభిలషించరు. సామాన్యులు వారిని అర్థంచేసుకోరు.

ప్రకాశ్ : (ఆమె మాటలకు సంతృప్తిపడుతూ) జయా! నీ తెలివి తేటలు అద్భుతం. నీకు ఊహాశక్తి వుంది. అవగాహన చేసుకోగల శక్తివుంది అదిగాక నీలో సానుభూతి గుణం కూడా వుంది.

జయ : (ఉబ్బిపోతూ) నీవుఆలాఅనడం నీమృదు స్వభావాన్ని తెలియచేస్తోంది. ప్రకాశ్ : నీలో ఏదో తీరని ఆవేదన వ్యక్తమౌతోంది. నేను నీస్నేహితురాలినిగా వుండడానికి గర్విస్తున్నాను. ప్రకాశ్ : ఇప్పుడు నీ చరిత్ర అంతా, నాకు ఆమూలాగ్రంగా చెప్పాలి. బహుశా నేను నీకు కొంత తోడ్పడగలనేమో!

ప్రకాశ్ : (ఆవేశంతో ఉక్కిరి బిక్కిరి అవుతూ) జయా ! నీకు నా ధన్యవాదాలు. కాని నాకు నీ సహాయం ఏమీ అవసరంలేదు. నేను ఇలాగే ఒంటరిగా వుండగలను. ఏకాంతానికి నేను అలవాటుపడిపోయాను నాలో నేను మాట్లాడుకోగలను. క్షమించు. నేను వెళ్ళాలి.

(ప్రకాశ్ వెళ్లాలని ప్రయత్నిస్తాడు. జయ అతనికి వెనగ్గా వడి వడిగా వెళ్ళి పట్టుకొని కూర్చోపెడుతుంది. సోఫామీద అతని ప్రక్కనే కూర్చుండి అతనిచెయ్యి పట్టుకొని, అతని కళ్ళలోకి నిశితంగా తేరిపార చూస్తుంది)

జయ : ప్రకాశ్ ! నీ స్నేహితురాలివిగా భావించి నీవు నన్ను విశ్వసించు. నేను నీకు తప్పక సాయంచేస్తాను.

ప్రకాశ్ : ఎందుకు ?

జయ : నీవో సృజనాత్మకశక్తిగల కళాతపస్వివి. కవితారూపంలో నీవు ప్రపంచానికి అందించేది శిక్షా ప్రదంగా హృదయావర్జకంగా వుంటుంది. నీ జీవితం అమూల్యమైంది. నీ హృదయగతమైన ప్రతిదీ అర్ధవంతంగా, సారగర్భితంగావుంటుంది. ఉదాసీనంగా వుంటే నీజీవితం ఉల్లాసంగా వుండదు. అది నీ కవితారాధనకు తీరనిలోటు కల్పిస్తుంది.

ప్రకాశ్ : జయా, నీవు సామాన్య స్త్రీవికాదు. నీలాంటిదాన్ని నేను ఇంతకు ముందు ఎన్నడూ కలిసికోలేదు.

జయ : ప్రకాశ్ ! నీవు విచారగ్రస్తంగా విషణ్ణంగా వుండడంలో అర్ధంలేదు నీవు నిండుయౌవనంలో వున్నావ్. చక్కని శారీరక సౌష్ఠవంవుంది. డబ్బూ దస్కానికికూడా లోపంలేదని నా భావన. కవి అయ్యే అదృష్టం ఏ కొద్దిమందికో లభిస్తుంది. నీ కెంత వుజ్జ్వలభవిష్యత్తుంది. నీఅంటి అదృష్టశాలి ఉండడు.

ప్రకాశ్ : (సందేహిస్తూ) ఔను. ఆ దృష్టితోచూస్తే నేను అదృష్టశాలినే. నీ వన్నవన్నీ నాలోవున్నాయ్. ఒక్కటితప్ప—

జయ : ఏదితప్పు ?

ప్రకాశ్ : నన్ను అర్థంచేసుకొని నన్నుసుఖపెట్టే అర్ధాంగితప్పు.

జయ ప్రకాశ్ నిజంగా అది విచారకరమైన విషయం. నేను నీకు సహకరించగలననుకుంటాను. నీకు మానసికంగా ఉల్లాసాన్ని కలిగించే మతో ఎవరినైనా ప్రేమించకూడదా ?

ప్రకాశ్ : (నవ్వుతూ) ప్రేమించడమా ! నేను ఇదివరకే వివాహితుడను. వివాహం అంటే ఏదో వినోదంగా భావించే బాల్యదశ లోనే నా వివాహం అయిపోయింది.

జయ : నీమనోవ్యథ నేను అర్థంచేసుకోగలను. కాని నీఆశయాలకు అనుగుణంగావుండే ఎవరినైనా నీవు ప్రేమించకతప్పదు.

ప్రకాశ్ : కావచ్చు. కాని నాకు తెలియదు. సానుభూతిపూర్వకమైన నీ సంభాషణకు నా ధన్యవాదాలు. అప్పుడుప్పుడూ నేను నిన్ను కలిసికోడానికీ ప్రయత్నిస్తాను.

జయ : ఓ, తప్పక. నేను నీతో మాట్లాడడానికి ఎంతో ముచ్చటపడుతూ ఉంటాను.

ప్రకాశ్ : గుడ్‌నైట్. జయా !

(అతడు నిలబడతాడు. ఆమెకూడా లేచి అతనికి అభిముఖంగా నిలబడుతుంది. అతడు ముద్దుపెట్టుకుంటాడేమోనని ఆశిస్తుంది. ప్రకాశ్ ఆమె ఊహను గ్రహిస్తాడు. కాని ఆమెకోర్కెను అతను తీర్చదు)

జయ : (కొంచెం ఆశాభంగం చెందినట్లయి) గుడ్‌నైట్ ప్రకాశ్ !

(ప్రకాశ్ ఆమెచేతిని గట్టిగా నొక్కి వెళ్ళిపోతాడు)

## రెండో అంకం - రెండో దృశ్యం

కొన్నిమాసాల అనంతరం ప్రసన్నంగావున్న ఒక సాయంవేళ జయఇంటిలో ఒకగది, కొన్ని కుర్చీలున్నాయి వాతావరణం ప్రశాంతగా నిరాడంబరంగావుంది ఆనాడు ఆమె అమితోల్లాసంగావుంది. మధుమంత్ర స్వరంలో సంగీతాలాపన చేస్తోంది. ఆమె ప్రతి చూపూ, ప్రతివూహా ఆమె మనోనందాన్ని వ్యక్తంచేస్తూన్నాయి తలుపు తట్టిన చప్పుడు— ప్రకాశ్ ప్రవేశిస్తున్నాడు

జయ . హల్లో ! ప్రకాశ్ ! మీరాక నాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది. ఎలావున్నారు ?

ప్రకాశ్ : బాగానేవున్నా నీకు నా ధన్యవాదాలు,

జయ . (అతని చేతిలో కొన్ని కాగితాలుచూచి) ఇంకేమైనా కవితలు వ్రాశారా ?

ప్రకాశ్ ఔను అందాలరాశి నాప్రియురాలి నుద్దేశించి కొన్ని భావగీతికలు రచించాను

జయ (సుకుమారంగా) అవి నే చూడవచ్చా ?

ప్రకాశ్ దానికేం తప్పక (జయ ఒక కవిత చదువుతుంది)

జయ : (నవ్వుతూ) ఈ కవితా ఖండికలో అభివర్ణించిన ఆ ఒయ్యారి యెవ్వరో (ఉడికిస్తూ) నాకు ఈర్ష్యకలుగుతోంది.

ప్రకాశ్ . (కవితాధోరణిలో) ఈకవిత రచించమని నాలో ఆవేశాన్ని ఉద్దీప్తంచేసిన ఒక ముద్దరాలు ఆమె—ఊహాకందని మధురాతి మధురమైన దరహాసంతో ఆమె యించు మించు నన్ను పూర్తిగా అధీనం చేసుకున్నది. నేను కన్నుమూసినా తెరిచినా ఆమె నా యెదుట ప్రత్యక్షమౌతుంది, నేను ఆమెను నా కౌగిట్లో బంధించాలని ప్రయత్నిస్తాను. కాని అది కేవలం భ్రాంతిగా మారుతుంది, ఆమెను చూచినట్లే ఉంటాను.

కాని చూపలేను. ఆమెను యెరిగినట్లే గోచరిస్తుంది. కాని ఎరగను. ఆమెను నేను అర్థంచేసుకోలేకుండా వున్నాను.

జయ నన్ను పంపక ఆ పగలాడి ఎవ్వరో తొందరగా చెపుదూ!

ప్రకాశ్ . ఆమెయెవ్వరో నీవు వూహించలేవా? ఆమె నాహృదయేశ్వరి జయ.

(చేతులు చాస్తాడు. ఆమె అతని దగ్గరకు వస్తుంది. ఇద్దరూ సోఫామీద కూర్చుంటారు ప్రకాశ్ ఆమెను తన కౌగిలిలోనికి తీసుకుంటాడు. ఆమె అతని భుజంమీద వ్రాలిపోతుంది. ఆమె నయనాలు అర్ధనిమీలితంగా వున్నాయి ఆ సమయంలో జీవితంలోని అనుక్షణమూ ఆమెకు ఏదో మధురానుభూతిని అందిస్తున్నట్లుంటుంది)

ప్రకాశ్ : ఆనంద తన్మయత్వమా ?

జయ ఔను; నీ సాన్నిధ్యంలో నా కెంతో సంతోషము సంతృప్తి కలుగుతోంది. నాలోనేను ఎప్పుడూ అనుకుంటూ వుంటాను. నీవు ఎంతో సహృదయుడవని

ప్రకాశ్ : ప్రియా, నీ సాంగత్యంలో నా జీవితానికి ఎంతో ఉద్దీపన కలిగింది. నా హృదయాన్ని ఇట్టే దోచుకోగలిగిన ఆకర్షణ నీలో ఏదో వుంది, అది బహుశా నీ బుద్ధి వైశిష్ట్యం కావచ్చు. లేదా నా యెడల నీకున్న ఔదార్య భరితమైన అభిమానమూ కావచ్చు కాని ఒక విషయం మాత్రం నిజం; నేను నిన్ను ప్రేమిస్తున్నాను. హృదయపూర్వకంగా ప్రేమిస్తున్నాను.

జయ . (అతని చేతిని గట్టిగా నొక్కి) మళ్ళీ మళ్ళీ నీవు ఆ మాట అంటూంటే వినడానికి నేను ఎంతో ఉబలాట పడుతున్నాను నా చెవికి అది సంగీతంలా మధురంగా వినబడుతోంది. (అతనివంక ఆర్ద్రంగా చూస్తుంది)

ప్రకాశ్ : (ఆమె పలపు చూపులు తప్పించుకుంటాడు.)

జయ : ప్రకాశ్ ! నీవు నావంక చూడవేం ! నేను అందంగా లేనా ?

ప్రకాశ్ : (నవ్వుతూ) చిలిపిగా మాట్లాడకు. నీవు ఎంతో రమణీయంగా ఆకర్షణీయంగా వుంటావు. కాని నేను నీవంక చూస్తే నిన్ను ముద్దులతో ఉక్కిరిబిక్కిరిచేస్తూ అలాగే వుండిపోవాలనిపిస్తుందేమో అని నా భయం. కాని ఎప్పుడూ నిన్ను ముద్దాడుతూ వుండలేనుకదా !

జయ : ఏం. ఎందుకుండలేవు ?

ప్రకాశ్ : నీ మనోల్లాసం కోసం నేనేమైనా చేస్తాను.

(అతను ఆమెవంక ప్రణయ భావంతో చూస్తాడు. వారిద్దరూ మనోనందనంతో పరవశించిపోతారు. ప్రపంచంలో వారిదృష్టికి ఇంకేమీ గోచరం కావడంలేదు. హఠాత్తుగా పరిచారిక ట్రేలో టీ, బిస్కట్లూ తెస్తుంది. ఇద్దరూ తత్తరపడిపోతారు.)

పరిచారిక : (దగ్గుతూ) అమ్మా ! టీ చల్లారిపోతోంది.

(సిగ్గుతో జయా ముఖం ఎర్రబడుతుంది. ప్రకాశ్ కంగారుపడిపోతాడు. పరిచారిక ట్రేను టేబిల్ మీద పెట్టి నవ్వుకుంటూ బయటకు వెళ్ళిపోతుంది)

జయ : దొంగలం పట్టుబడ్డాం (అతణ్ణి ఉడికిస్తూ) ఇందులో నా తప్పేమీలేదు. అంతబాధ్యతా నీదే. నా పరువూ ప్రతిష్ఠా మంటగలిసిపోయాయి.

ప్రకాశ్ : జరిగిన దానికి నిజంగా నాకు చాలా బాధగా వుంది వాస్తవానికి నీతో ఇలా అక్రమంగా వ్యవహరించడం నా అభిమతంకాదు నిన్ను పెళ్ళి చేసుకోవాలనే నావూహ.

జయ : (అతణ్ణి లాలిస్తూ) అది నాకు తెలుసు.

ప్రకాశ్ : కాని నిన్ను ప్రేమించడం ఏదో అపరాధంగా భావిస్తున్నాను. నాభార్యతో ఇదంతా చెప్పడం భావ్యంగా వుంటుందేమో?

జయ : అలా అయితే ఏమైనాగొడవలు తలెత్తవచ్చు. నీవు నన్ను అసలు కలుసుకునే అవకాశంకూడా లేకుండాపోవచ్చు. నీవే నా సర్వస్వం. నీవు ప్రక్కన వుంటే నేనీ ప్రపంచాన్ని లెక్కచెయ్యను. లేకపోతే నా బ్రతుకు వ్యర్థమే. నేను అగతికనే.

ప్రకాశ్ : (ఆమెను దగ్గరకుతీసుకొని) నీ మాటలు ఎంత మధురంగా వున్నాయో ? నీవు నన్ను అంత గాఢంగా ప్రేమించి ఆదరిస్తున్నందుకు నేను ఎంతో గర్విస్తున్నాను. కాని సాఘింకంగా మనం కొన్ని బాధ్యతలు నిర్వర్తించక తప్పదు.

జయ : నీవు కవివి. ఈ సంప్రదాయాలకన్నింటికీ నీవు అతీతుడవు.

ప్రకాశ్ : అలా అనకు.కవిని కనుకనే సాంఘిక బాధ్యతలను అందరికంటె ఎక్కువగా పాటించడం నా విధి.

జయ : ఏ రీతిగా?

ప్రకాశ్ : కేవలం పాఠకుల మనోల్లాసం కోసం కాకుండా వారికి శిక్షప్రదంగా కవి తన కలాన్ని సాగించాలి. తనలో ఏదో విశిష్టత లేకపోతే అతడు తనతోడి మానవులకు ఆదర్శప్రాయంగాఉండడు. అతని శీలం నిర్దుష్టంగా ఇతరులకు ఒరవడిగా వుండాలి.

జయ : (నవ్వుతూ) అలాగే. మీరు ఎలా చెయ్యదలుచుకుంటే అలా చెయ్యండి.

ప్రకాశ్ : ఏమైనా నేను నాభార్యకు ఈ విషయం అంతా చెప్పి పరిణామం ఎలా ఉంటుందో చూస్తాను.

జయ . కాని నన్ను విడిచిపెట్టి నాకుమాత్రం ఆశాభంగం కల్పించేవు సుమా!

ప్రకాశ్ ; నిన్ను విడిచిపెట్టడమా? అసంభవం నా సాంగత్యం నీకెలాగో నీ సాంగత్యం కూడా నాకు అనివార్యం పరస్పరానందంకోసం మనం అభిన్నులం.

జయ : కాని జీవితం ఒక చిక్కుసమస్య లాంటిది. అది మనకు ఆనందాన్ని ఆశపెడుతోంది. ఉజ్జ్వలమైన భవిష్యత్తును పూరిస్తుంది. కాని తీరా అనుభవించడానికి వచ్చేశరికి ఏదో అవరోధం కల్పిస్తుంది. అది యించు మించు మనకు ఎంతో వ్యథ కలిగిస్తుంది. ఏంజరుగుతుందో మనం ఏమీ చెప్పలేం.

ప్రకాశ్ · ఔను అది నిజమే. కాని జీవితంలోని మాధుర్యం అదే. నిరీక్షణంలో నిర్వృతి వుంటుంది సంగ్రామంలోనే సంతోషం వుంటుంది. సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించగలవాడే వాస్తవానికి పరిణతాడు.

జయ . (మెచ్చుకోలుగా) నీకు ఇంతటి ధీశైశిత్యం, విజ్ఞానం ఎలా వుపలబ్ధమైనవో నాకు ఆశ్చర్యంగా వుంది. నీవు నిజంగా మహా మేధావివి. (అతనివంక ముచ్చటగాచూస్తూ మృదులస్వరంతో) నీతో-నన్నెప్పుడూ బాహుబంధంలో బిగించుకొని నా పెదవులపై నిరంతరం ముద్దులు కురిపిస్తూ వుండే నీతో-కలిసి వుండడానికి అనునిముషమూ ఉవ్విళ్ళూరుతూ వుంటాను.

రెండో అంకం - మూడో దృశ్యం

(మరునాటి సాయం కాలం. ప్రకాశ్ ఇల్లు) అతను తన గదిలో మనశ్శాంతి లేనివాడిలా అటూ ఇటూ తిరుగుతూ వుంటాడు. ఏదో అందోళనతో వికలంగా వున్నాడు. వుండుండి షెల్ఫులోనుంచి ఏదో పుస్తకం తీసి విసుగుతో తిరిగి దాన్ని గిరాటువేస్తాడు- అతనిభార్య లలిత చప్పుడు చెయ్యకుండా గదిలో అడుగు పెడుతుంది.

లలిత : మీరు ఏదో వికలమనస్కులై నట్లున్నారు. ఎందుకో?

ప్రకాశ్ · ఏమీలేదు.

లలిత ఏమీలేదూ తప్పకుండా ఏదోవుంది. రాత్రింతా మీరు నిలకడ లేకుండా ప్రక్కమీద అటూ యిటూ పొలిగింతలు పెట్టడం నేను చూడలేదనుకున్నారా? మీకేదో తీరని వ్యధకలిగి నట్టుంది.

ప్రకాశ్ · లేదు. నాకేవ్యధాలేదు. ఏదో ఆలోచిస్తూ అలాపడుకుని వుంటాను.

లలిత ఆ వెఱ్ఱిమొఱ్ఱి కవిత్వంతో బుఱ్ఱ వెడగొట్టుకోవద్దని నేను ఎన్నో సార్లు చెప్పాను అది మిమ్మల్ని ఎక్కడంటా చేర్చదు. దానివల్ల ఇన్నాళ్ళనుండి మీరు ఒక చిల్లిగవ్వ కూడా సంపాదించలేదు, (అభ్యర్థిస్తు న్నట్లు) నా మాట వినండి ఏదైనా మంచి ఉద్యోగం చూచుకోండి.

ప్రకాశ్ : (తీవ్రంగా) లలితా! నీ సలహాకు నా హృదయ పూర్వక అభినందనాలు. ఈ ధోరణిలో నీవు నాతో మాట్లాడడంవల్ల బహుశా ఎంత్రమాత్రం కూడా ప్రయోజనం వుండదని నీకుతెలుసు నూటికి నూరు పాళ్ళు నే కవిగా జీవితం గడపడమే నా ఆశయం. ఆ ఆశయసాఫల్యా నికి నా కెవ్వరూ అవరోధం కల్పించలేరు.

లలిత . (దీనంగా చూస్తూ) నేనంటే మీకు లక్ష్యంలేదు. ఈ యింట్లో నాకు స్థానం లేదు. (కటువుగా) నేను మిమ్మల్ని అసలు పెండ్లి చేసుకోకుండా వుంటే బాగుండేదని అప్పుడప్పుడూ అనిపిస్తుంది.

ప్రకాశ్ : (కొంచెం విచలితుడై) లలితా! అలా మాట్లాడకు నిన్ను సంతోష పెట్టాలనే ఎంతో యత్నించాను కాని ఏమీ ప్రయో జనం లేకపోయింది. నేను నిన్ను ప్రేమించలేను.

లలిత . (ఆశ్చర్యంతో) ఏమిటీ నన్ను ప్రేమించలేదా? మీకేదో

పిచ్చెక్కినట్లుంది. మన ఇద్దరం సంవత్సరంనుండి కాపురం చేస్తున్నాం కాని 'నిన్ను ప్రేమించ లేకుండా వున్నా' నని ఇప్పుడంటున్నారా?

ప్రకాశ్ : ఔను. అది యథార్థం.

లలిత : ఛేష్. ఛేష్. కవులకు తిక్క, చాదస్తమూ అధిక మవడంలో ఆశ్చర్యం ఏమీలేదు. మీపిచ్చిపిచ్చివూహలు నాకు నవ్వు తెప్పిస్తున్నాయి, నన్ను ప్రేమించకపోతే మీరు నాతో కాపరం చెయ్యడం ఎందుకు?

ప్రకాశ్ : తప్పదుకాబట్టి. అలా చెయ్యడం నావిధి. నీ మెళ్ళో మూడుముళ్ళువేసిన అపరాధానికి నేను నీతో విడిగావుండి నిన్ను సుఖపెట్టి తీరాలి. కాని దురదృష్టవశాత్తూ భౌతిక సంబంధంఒకటి తప్ప నీకు నాకు ఎక్కడా ఇంకో రకమైన సామ్యంలేదు. కాని భౌతికపరమైన ఆ శారీరక సంబంధం నాకంత ప్రధానం కాదని నీకు తెలుసు.

లలిత : ప్రకాశ్ ! నీకు నిజంగా తిక్క తలకెక్కింది. నీకేదో పిచ్చి పట్టుకుంది. విషయవాంఛలను తీర్చుకోడంతప్ప పవిత్రమైన మన వైవాహిక విధికి ఇంకా ప్రయోజనమే లేదంటావు నీవు.

ప్రకాశ్ : కాకమేం! నీకు నాయెడల యేమైనా సానుభూతి వుందీ. నీదో దక్షిణధృవం. నాదో ఉత్తరధృవం. ఒక్కొక్కప్పుడు నీతో పశుజీవితం గడుపుతూన్నందుకు నాకు అసహ్యమేస్తూంది.

లలిత : (తెల్లబోయి కోపంతో) పశు జీవితమా; అంటే నీ ఆశయం!

ప్రకాశ్ : ఔను! పశు జీవితమే. విషయవాంఛలు తీర్చుకోవడం తప్ప ఇంకేమీ ప్రయోజనంలేనిది పశుజీవితంకాక మరేమిటి? నిన్ను చూస్తుంటే నాకు తలతిరిగిపోతోంది నాకు విసుగెత్తిపోయింది.

లలిత ; (చిరచిరలాడుతూ) నీ మాటలు నాకు చికాకు కలిగిస్తు న్నాయి. నీవో మహా మేధావివని నీఊహ. కాని నీవో అహంకారివి. మూర్ఖుడవు....

ప్రకాశ్ : (కొంచెం దెబ్బ తిన్నట్లయి) నీ జీవితాన్ని దుఃఖం మయంగా చేసినందుకు నేను విచారిస్తున్నాను. కాని మనమిద్దరము కూడా ఈ వ్యవహారాన్ని తప్పనిసరిగా తుదిదాకా లాగడానికే తొందరపడు తూన్నట్లు తోస్తోంది.

లలిత : తుదిదాకా అంటే?

ప్రకాశ్ : విడిపోయేదాకా.

లలిత : (తెల్లబోయి) విడిపోవడమా?

ప్రకాశ్ : నేను నీకు తొందరలో విడాకులివ్వడానికి సిద్ధంగా వున్నాను.

లలిత : ఏమిటీ నీవనేది? నీ బుద్ధి చెడిపోయింది.

ప్రకాశ్ : (ప్రశాంతంగా) లేదు. నీవెంత స్పష్టంగా వున్నావో నేనూ అంత స్పష్టంగానే వున్నాను. నేను నిష్కపటంగా చెప్తున్నా విను. నేను నిన్ను ప్రేమించడంలేదు. నీ మూలాన నా మనస్సు ఎంతో వికలమై పోయింది. దైవికంగా ఒకరు అడ్డుపడకుండా వుంటే నిరాశా విస్పృహ లతో ఈసరికి నేను ఆత్మహత్య కూడా చేసుకునేవాడినేమో!

లలిత : దైవికంగా అడ్డుపడ్డారా! ఎవరది?

ప్రకాశ్ : కొలది మాసాల క్రిందట అనూహ్యంగా నేనొక యువతిని చూశాను. అందుచేత దైవికమన్నాను.

లలిత : కాని ఆమె నీ జీవిత భాగస్వామిని ఎలా కాగలదు ?

ప్రకాశ్ : సహజ మార్గంలోనే. ఆమెనుచూడగానే విధి ఆమెను నా భార్యగా నిర్ణయించాననుకున్నాను.

లలిత : (ఏవగించుకుంటూ) భగవంతుడి నిర్ణయమా! నీకు ఏ మాత్రమో మతిభ్రమణం కలిగింది. ఇతర స్త్రీల్లాంటిదే ఆమెకూడా. అదో విధి నిర్ణయమనుకోవడం నీమధురోహ. అనవసరంగా చిక్కులు కొని తెచ్చుకుంటున్నావు. ఆమెను నీవో దేవత అనుకుంటున్నావు కాబోలు.

ప్రకాశ్ : లేదు. ఆమె దేవతకాదు. ఓ సామాన్య వనిత. నన్ను అర్థంచేసుకొని నన్ను సుఖపెట్టగల ఒక సామాన్య వనిత.

లలిత : ఆమె నిన్ను బహుశా ఇంద్రుడని, చంద్రుడనని పొగిడేసి వుంటుంది. ఏ ఆడదైనా నిన్ను ఇట్టే ఆకాశానికి ఎత్తేస్తుంది.

ప్రకాశ్ : కావచ్చు. కాని ఆమె అలాంటిదికాదు. ఆమె చదువూ సంస్కారము కలది.

లలిత : (తిరస్కార భావంతో) చదువూ, సంస్కారమూ! ఇటువంటి వాళ్ళు సంఘానికి చీడపురుగులు. వివాహితుల వెంటపడి తమ చవకబారుతనాన్ని చాటుకుంటారు సంస్కారం ముసుగులో ఇలా స్వేచ్ఛగా తిరిగే వాళ్ళంటే నాకు అణుమాత్రంకూడా ఆదరభావంలేదు.

ప్రకాశ్ : నీకుంటుందని నేననుకోను. అయినా నా నాకదేమి పట్టుదలో. ఆమెకు నా హృదయం ఇచ్చాను, ఆమెను నేను వివాహం చేసుకోబోతున్నాను.

లలిత : (మండిపడి) నువ్వో పశువ్వి. కాకపోతే ఇలా మాట్లాడడానికి నీకు ఎంత గుండెవుండాలి? నీలో మహాకవి వనుకుంటున్నావ్. నీ కంటే చదువూ సంధ్యాలేని మూర్ఖుడు నయం.

ప్రకాశ్ : (ఆమెవంక నిర్భయంగా చూస్తూ) నీ యిష్టం వచ్చినట్లు అను. కాని నీనుండి విడిపోవడమే నేను చేయగదగిన తెలివిగల పని అనే నా నిశ్చయం.

లలిత : అయితే ఆ వగలాడి ఎవరో నిన్ను వెఱ్ఱివాడి క్రింద జమకట్టి ఆడిస్తోందన్నమాట. నీవు ఆమెకు పాదాక్రాంతుడవయ్యా

పన్నమాట వెళ్లు—వెళ్లు ఆమెకాళ్ళ దగ్గరకేపో (అతనిమీదకు ఒకపుస్తకం గిరాటు వేస్తూంది.) నిన్ను చూస్తే నాకు అసహ్యంగావుంది. (పట్టరాని కోపంతో వెళ్ళిపోతూంది.)

## మూడో అంకం - ఒకటో దృశ్యం

(కొన్ని నెలల అనంతరం స్థలం సిటీక్లబ్. సాయంత్రం 6 గంట లవుతుంది. కొందఱు పేకాట ఆడుతూ ఉంటారు. మఱి కొందరు చదరంగంలో నిమగ్నులై వుంటారు. వారంతా గుంపులు గుంపులుగా వున్నారు కాని యిద్దఱు మాత్రం ఒక మూలవారి ధోరణిలోవారు. ఆనంద పారవశ్యంలో వున్నారు. ఉండుండి మిగతా సభ్యులు ఆ యిద్దరివంకా కౌతుకంతో చూస్తున్నారు. పేకాట బల్లదగ్గర వున్న వాళ్ళు మాత్రం ఏదో గుసగుసలు మొదలు పెట్టారు.)

సరోజిని : శీలా! అటు చూడు. అరుగో జయ, ప్రకాశ్. వారు పరస్పరం ప్రేమ కలాపాల్లో పడ్డట్టుంది.

సుశీల : అదే అయ్యుంటుంది. నేను వాళ్ళను చూచిన తొలి నాటి రాత్రే ఆ మాత్రం వూహించ గలిగాను.

సుందరి : నీవెంత తెలివిగలదానివే. కాని అది సాధ్యమని నేను ఎన్నడూ వూహించనైనా వూహించలేదు సుమా!

సుశీల : ఏం. ఎందుకని ?

సుందరి : ప్రకాశ్‌కు పెళ్ళయింది కదూ ?

సుశీల : అయితే ఏం? శారీరకంగా పెళ్ళి అనేది ఒక అవసరం. స్త్రీకి గాని పురుషునికి గాని దీనివల్ల ఏదైనా ఇబ్బంది కలిగినప్పుడు తగిన మతో జోడును చూసుకుంటారు.

లక్ష్మి · నీవు చెప్పింది కొంతమటుకు నిజమే. కాని మన వివాహ విషయంలో శారీరకావసరంకంటే ఉత్కృష్టమైనదేదో వుందనిపించుకోపడం లేదా ! సహచరత్వమూ . ఇంకా

సుశీల సహచరత్వమా ! సింగినాదమా ! అదంతా కవుల భాషన అందగత్తె కాని ఆడదాన్ని ఎవ్వడూ ఆశించడు. మనో సంబంధమనీ అదనీఇదనీ కవి అయినవాడు అంటే అనవచ్చును. కాని అతన్నికుడా ఆకర్షించేది సౌందర్యమే. ప్రకాశ్‌ని చూడు.

లక్ష్మి ఔను ! జయ అందంగా వుంటుంది. కాని.

సుశీల · కాని ఏమిటి? నా మొహం.

లక్ష్మి . ఆమె మేధావిని కూడాను

సుశీల · జయ సౌందర్యవతి కాదనుకో. ప్రకాశ్ ఆమె కొంగు పట్టుకు తిరిగేవాడా?

లక్ష్మి · నిజమే తిరిగేవాడు కాడనే నేనూ అనుకుంటా.

సరోజిని , ( ఈర్ష్య నపిస్తూ ) ప్రకాశ్ అద్భుతంగా వుంటాడు జయ అదృష్టవంతురాలు. అతణ్ణి బుట్టలో వేసుకుంది

సుశీల . ఓ పెద్దమనిషీ ! ఊరికే కలలుకనకు తొలిదశలో ప్రేమ మధురంగానే ఉంటుంది కాని కొన్నాళ్ళయాక అది తల నొప్పి కలిస్తుంది. లండన్‌లో నా అనుభవాన్నిబట్టి

(వైటర్ పానీయాలు తీసుకొని రావడంలో ఆమె సంభాషణకు అంతరాయం కలుగుతుంది వాళ్ల నలుగురూ నాలుగు గ్లాసులతో ద్రాక్ష రసం తీసుకొని నాకు మూరంగా చప్పరిస్తూ ఆనందిస్తూ వుంటారు. చదరంగం ఆడుతున్న యిద్దఱు పెద్ద మనుష్యులుకూడా జయ, ప్రకాశంలకే ఆసక్తితో చూస్తూ వుంటారు )

కృష్ణ : (కేశవరావుతో) నీవు ఆటలో పరాగ్గావున్నావు. ఏమిటీ కథ? జాగ్రత్తగా ఆడకపోతే నీ మంత్రిగారి పని గోవిందా అవుతుంది.

కేశవ : (తమాయించుకుని) కృష్ణా! సారీ. నేను జయ, ప్రకాశ్‌ల వంక చూస్తున్నాను.

కృష్ణ : ఎందుకు? అందులో వింతేముంది. వాళ్లిద్దరూ స్నేహితులు.

కేశవ : ఏమీలేదు. వాళ్ల స్నేహితులకంటె పిసరంత ఎక్కువ అంటే ప్రేమికులని నా వూహ. అంతకంటె మరేమీలేదూ.

కృష్ణ : (ఆశ్చర్యంతో) నీ వుద్దేశ్యం అదికాదు.

కేశవ : అదే ఎవరైనా రహస్యంగా గుసగుసలాడుతూవుంటే నాకు మంట.

కృష్ణ : నీ మాటలు నేను నమ్ముతాను. కాని ప్రకాశ్‌కు భార్య వుంది. ఆమె నతడు ఎలా సమాధానపరచగలడు? అతను నాకు మిత్రుడు. నేనతని వివాహానికికూడా వెళ్లాను. అతని భార్య అందంగా వుంటుంది కూడా. కాని ఎందుచేతనో అతను మాత్రం ఆమెతో సుఖంగా వుండడంలేదు.

కేశవ : ఎందుకో నాకు తెలుసు.

కృష్ణ : (ఆశ్చర్యంతో) ఏమిటీ నీకు తెలుసా? ఎలా?

కేశవ : ప్రకాశ్ కవి. అందరి కవుల్లాగానే అతనిలోనూ భావావేశంవుంది. అతను వూహా లోకాల్లో విహరిస్తూవుంటాడు. కాని కవుల చాదస్తాన్నీ, చపలత్వాన్నీ అర్థంచేసుకోలేని సామాన్యవనిత అయ్యుంటుంది అతని భార్య.

కృష్ణ : నీవనేది నిజమనే నాకు తోస్తోంది. అయినా అతని

చూ నాకు జాలి వేస్తోంది. జయతో పలకకుండా అతను తిరిగి తన భార్య దగ్గరకు వెళ్లితేనే బాగుంటుందనుకుంటాను

కేశవ : చూద్దాం. ఈ వ్యవహారం ఎలా పరిణమిస్తుందో! ఇక ఆట చూడు. (కృష్ణ మౌనంగా వుంటాడు. ఇద్దరూ తిరిగి ఆట మొదలు పెడతారు. వరండా వెలుపల జయ ప్రకాశ్ ఇద్దరూ కూర్చునివుంటారు. అక్కడ ఇంకెవ్వరూలేరు. ఒకరికి ఒకరు సన్నిహితంగా ఏకాంతంగా వున్నామనే భావన వాళ్లకు హృదయాహ్లాదం కలిగిస్తుంది )

జయ : (నవ్వుతూ) ప్రకాశ్! మన ప్రణయ కలాపం ఎంతో మధురంగా అద్భుతంగావుంది. నేను నిన్ను వలచిన తొలిరోజే నా జీవితంలో ఒక నూతన శకం. నా అదృష్టాన్ని చూచి నేనే ఒక్కొక్కప్పుడు ఈర్ష్యహిస్తూవుంటాను.

ప్రకాశ్ జయా! నీవో అద్భుతవ్యక్తివి. నీవు నాకు ఎంతో సంతోషాన్ని సంతృప్తినీ అందిస్తున్నావు - ఒక విధంగా మనం చాలా అదృష్టవంతులం కదూ!

జయ : ఔను, లలిత పుట్టింటికి పోయి పరిస్థితిని సులభతరం చేసింది. (విచారంగా) ఒక్కొక్కప్పుడు నేను నేరం చేస్తున్నట్లు భావిస్తూంటాను.

ప్రకాశ్ : అలా అనకు. నీవు నా జీవితాన్ని కాపాడావు. నాలోని విస్పృహత్వాన్ని, చలనరాహిత్యాన్ని పారద్రోలి ఆదుకున్నావు. నాలో నవజీవనం నింపావు. నీవు నా యెడల ఎంతో కారుణ్యం చూపావు. నేను నీ ఋణం ఎలా తీర్చుకోగలను ?

(జయ ప్రకాశ్ వంక చిఱునవ్వులు చిందిస్తూ సానురాగంగా చూస్తుంది. అతనూ ఆమెవంక నిశితంగా చూస్తాడు. ఇంతలో ఏవో కొద్దిపాటి రణగొణ ధ్వని వినబడుతుంది. పేకాట ఆడుతూన్న స్త్రీలు మళ్లీ మాట్లాడుకొనడం మొదలు పెట్టారు. )

సుందరి : సుశీలా ! చూడు. ప్రకాశ్ జయను ముద్దుపెట్టు కుంటున్నట్లున్నాడు.

సుశీల : తల్లీ! మన కెందుకు ఆగొడవ. వాళ్లను అలా వదిలెయ్

సుందరి : వాళ్లు ప్రేమించుకున్నట్లున్నారే. చూడు. నాకూ ఒక ప్రణయమూర్తి లభిస్తే బాగుంటుందను కుంటున్నాను.

లక్ష్మి నేనూ అదేకోరుకుంటున్నా.

సరోజిని : నేనుమాత్రం అటువంటి ఆలోచనలకు స్వస్తిచెప్పా లనుకుంటున్నాను. లోగడ నాకు ఎందరో ప్రేమికులుండేవాళ్లు ఎందుకూ? పనికిరాని ఒట్టు. వాళ్లల్లో నన్ను మెప్పించిన వెధవ ఒక్కడూ లేడు.

లక్ష్మి . అయితే. తల్లీ! నీవు అందరి ఆడవాళ్లలాంటి దానివి కావు.

సరోజిని . ఊరుకోవోయ్. కాని ఎందుకో ఈనాటికీవాళ్లల్లో ఎవడిమీదా నేను మోజు పెంచుకోలేకపోయాను.

సుశీల : (గంభీరంగా) లండన్‌లో వున్నప్పుడు నేనోఅందగాడి మీద వలపు పెంచుకున్నా. ఆతడు చాలా తెలివిగలవాడు. నేనంటే పడి చచ్చేవాడు కాని ఎందుకు ? వట్టి చవట. ప్రేమపరంగా ఆతడు నాలో ఎన్నడూ ఉద్రేకాన్ని రెచ్చగొట్టలేక పోయాడు.

సరోజిని : పాపం నీమూలాన అవమానంతో ఆతడు ప్రాణం తీసేసుకున్నాడు కాదు.

సుశీల : తీసుకోనీ ! నన్ను కావాలని మెచ్చుకొని వెంటపడే వాళ్లు చాలామంది వున్నారు. ఓ! లండన్‌లోవున్నప్పుడు కాలం ఎంత సరదాగా గడిచిపోయేదనుకున్నావ్.

(ఎవరి స్వీయాలోచనల్లో వారు పడి అందరూ హఠాత్తుగా కాసేపు మౌనంగా వుంటారు. జయ, ప్రకాశ్ అక్కడఅలాగే కూర్చునివుంటారు.)

జయ : (ప్రకాశ్ వంక చూస్తూ) ప్రకాష్ ! నీముఖం ముచ్చటగా ముద్దొస్తూ వుంటుంది

ప్రకాశ్ : నేనూ నీ అందాన్ని పొగడాలని అదొక సూచన కాదుగదా ! నీకళ్ళల్లో ఏదో ఐంద్రజాలికశక్తివుంది. నీ పెదవులు మృదువుగా వుద్రేక జనకంగా

జయ : కాని నాముక్కు కొనతేలి వుంటుంది. పెదవులు వణకుతూ వుంటాయి.

ప్రకాశ్ : అవి నీసోయగాన్ని ఇంకా అధికం చేస్తున్నాయి.

జయ అంటే నా తెలివితేటల కంటే నా అందచందాలే నిన్ను ఎక్కువ ఆకర్షిస్తున్నయ్యన్న మాట

ప్రకాశ్ , కాదు. రెండూనూ, నీవు సంభాషించే సరళి,ఇవన్నీ నీ అందానికి మరింత దోహదం చెస్తున్నాయి. నీ బుద్ధి నైశిత్యం నీశారీరక సౌందర్యం నన్నెంతో స్పందింప జేస్తున్నాయి.

జయ · (నవ్వుతూ) వైవాహిక జీవితంనుండి అంతగాఆశించడం తగదు.

ప్రకాశ్ · (నవ్వుతూ) కానచ్చు కాని, నీవు నాకు లభించడం నా అదృష్టం అంద చందాలున్న ఆడది పురుషుణ్ణి ఎక్కువ అకర్షించే మాట వాస్తవమే. కాని ఆమె తన అందంతోనూ వలపు చూపులతోనూ పురుషుణ్ణి కొంత కాలం మాత్రమే అలరిస్తుంది. యౌవనం జారిపోయి అందం అడుగంటి నప్పుడు ఆమెలో మరేదో విశేషం వుంటే తప్ప మగ

వానికి ఆమెపై అంత మక్కువవుండదు. ఆమెతో విశేషమైన సంస్కారమూ, తెలివితేటలూ ఉండాలి.

జయ : నేనూ నీతో ఏకీభవిస్తాను. భౌతికాకర్షణ ఒక్కటే జీవిత పరమావధికాదు. అది దానికి సాధనమాత్రమే. స్త్రీ పురుషుల ఆలోచనల్లో పొందికా పొంతనా వుంటేనే దానికి పుష్టిచేకూరుతుంది.

ప్రకాశ్ . ఎన్నో యేండ్లనుండి నీలాంటి విద్యావతి కోసం తపిస్తున్నాను. కాని మన సమాగమం ఎంతో అనూహ్యంగా ఎంతో ఆశ్చర్య జనకంగా జరిగింది.

జయ : ఔను, అది అసాధారణమే. ఒకరి మాధ్యస్తంతో నిమిత్తం లేకుండా మనమే పరస్పరం పరిచితుల మయ్యాం.

ప్రకాశ్ : (నవ్వుతూ) యువహృదయానికి సాటిలేని నీసౌందర్యమే స్వయంపరిచయాన్ని కల్పిస్తుంది.

జయ . (నవ్వుతూ) కవుల నాల్క మీద పదువులు ఊరుతూ వుంటయ్యనుకుంటాను.

ప్రకాశ్ : స్త్రీలకో! పురుషుల్ని ఇట్టే ఆకర్షించే పద్మాల్లాంటి ముఖాలూ

(జయ ప్రకాశ్ నవ్వుకుంటూ ఒకరినొకరు అర్ధ్రంగా చూచుకుంటూ వుంటారు

జయ : (తన చేతిగడియారం వంక చూచుకుని) అమ్మయ్యో! చాలా ఆలస్యమైంది ఇకవెళ్లాలి,

ప్రకాశ్ . ఔను, రేపురాత్రి యేదున్నర గంటలకు మనం తిరిగి మాయింటి దగ్గర కలుసు కుందాం,

## మూడో అంకం-రెండో దృశ్యం

మరుచటి దినం రాత్రి ఏడుగంటల వేళ-ప్రకాశ్ తన డ్రాయింగు రూమ్‌లో మహోల్లాసంగా వుంటాడు. ఎవరికోసమో నిరీక్షిస్తున్నట్లున్నాడు! ప్రతి అరనిమిషానికీ చేతిగడియారం చూచుకుంటూ వుంటాడు, దగ్గరలో ఎక్కడో ఆకులుకాస్త గల గల లాడినా వులిక్కిపడుతూ వుంటాడు.

ప్రకాశ్ : (సోఫామీద కూర్చుండి ఆలోచనా మగ్నుడైనట్లుండి) జయా ! నా ప్రియమైన జయా! ఈ రాత్రి నా కెంతహాయో ! నా జీవితంలో అంతకంటె మధురక్షణం ఇంకోటి వుండదు.

(నిమీలిత నేత్రాలతో ఏదో కలకంటూన్నట్లు పరవశంగా వుంటాడు తలుపు అరవాకిలిగాతీసి వుంటుంది. అతని భార్య లలిత ని కి వస్తుంది. ఆమె అతని వెనక నిలబడి అతణ్ణి మృదువుగా స్పృశిస్తుంది, ప్రకాశ్ చకితుడై అరవిచ్చిన నేత్రాలతో గొణుగుతూ వుంటాడు)

ప్రకాశ్ : అయితే నీవు వచ్చావా?

(అతనింకా మత్తులోనే వుంటాడు. లలిత చేతిని తీసుకొని మృదువుగా నొక్కుతాడు)

లలిత : (నెమ్మదిగా) ఔను. వచ్చాను.

ప్రకాశ్ : జయా ! ఈ రాత్రిమన ఆనందానికి ఎవరూ అంతరాయం కల్పించేరు, మనం తనివిదీరా సంతోషామృతాన్ని ఆస్వాదిద్దాం. ఓ? నేను నిన్నెంత గాఢంగా ప్రేమిస్తున్నానో!

లలిత : (కొంచెం జంకుతూ) నేను మీభార్య లలితను.

ప్రకాశ్ : (ఆదిరిపడి) నా భార్య-లలిత-అయితే నువ్వు-నువ్వు

(ఆమె యెదుట జయను నుద్దేశించి మాట్లాడినందుకు సిగ్గుపడతాడు)

లలిత : (దుఃఖస్వరంతో) ఔను. మీ భార్యనే. నేను మీతో కలసి వుండడానికే. వచ్చాను

ప్రకాశ్ : (కొంచెం తేరుకొని) నీవు మట్లాడేదేమిటో నాకు బోధపడడంలేదు కొన్ని నెలలైనా కాలేదు నన్ను పూర్తిగా విడిచి పెట్టి వెళ్లి-మీతో వుండడానికి వచ్చానంటున్నావు—నమ్మదగిన మాటేనా యిది?

లలిత : గతించిన దానికి నేను చాలా చింతిస్తున్నాను.

ప్రకాశ్ : (కటువుగా) ఇప్పుడు నీకేం కావాలి.

లలిత : ఇక్కడే మీతోపాటే వుండడానికి నిశ్చయించుకొని వచ్చాను.

ప్రకాశ్ : నాతోపాటు వుండడానికా? నా హృదయంలో నీకు ఎన్నడూ స్థానంలేదని నేను నీకు ఇదివరకే స్పష్టంగాచెప్పాను. నా హృదయాన్ని ఇంకొకరికిచ్చాను. ఈ స్థితిలో నేను నిన్ను తిరిగి నా భార్యగా ఎలా స్వీకరించగలను?

లలిత : (వినయంగా) నన్ను భార్యగా మీరు స్వీకరించ నక్కరలేదు. మీ యిష్టంవచ్చిన వాళ్లను మీరు ప్రేమించవచ్చు భార్యగా కాకపోయినా పరిచారికగా నైనా నన్ను ఈ యింటిలో వుండనివ్వండి

ప్రకాశ్ : (కలవరపడి) అలా తేలిగ్గా మాట్లాడకు. నిన్ను నీవు కించపరచుకొనడం ఎందుకు? నీ స్వాతిశయం, దురహంకారం గర్వం అన్నీ ఏమయ్యాయి?

లలిత : (విచారంగా) నా పూర్వ స్వభావంలోఅని వగుణాలన్నీ అంతరించిపోయాయి. లోగడ నేను మీ పట్ల నిర్లక్ష్యంగావున్న మాట వాస్తవమే ఈ కొద్ది నెలల్లో నాకు జ్ఞానోదయం కలిగింది. నేను మీ జీవితాన్ని ఎంత దుర్భరం కావించానోనాకిప్పుడు అర్థమైంది. ఆనాటి పరిస్థితికి నేను సిగ్గుపడుతున్నాను.

ప్రకాశ్ : (పరమాశ్చర్యం తో) నీలో ఈ పరివర్తన రావడానికి హేతువేమిటో నాకు అర్థం కాకుండావుంది. ఇది నిజంగా ఒక విచిత్రమే.

లలిత : ఇందులో వింతగాని విచిత్రంగాని ఏమీలేదు

ప్రకాశ్ : అయితే ఇది ఎలా సాధ్యపడిందంటావ్ లోగడ ఎప్పుడూ చిరచిరలాడుతూవుండే నీవు ఈనాడు వినయంగా సాధువుగా వున్నావంటే....

లలిత : నేనో సౌందర్యవతిననే అహంవుండేది. అంచేత మీరు ఆ సౌందర్యానికి ముగ్ధులై నన్నెప్పుడూ కాదనలేరనీ నేనాడించినట్లల్లా ఆడతారని అనుకున్నాను, కాని మీరింకెవరినో ప్రేమిస్తున్నా నన్నప్పుడు నేను చలించిపోయాను. సహించలేకపోయాను. అంచేత మిమ్మల్ని విడిచి పోయాను. కాని ఇప్పుడు.... ఇప్పుడు....

ప్రకాశ్ : (ఆతురతలో) ఊఁ ఇప్పుడు ఏమైందట।

లలిత : ఇప్పుడు నా తప్పు నాకు తెలిసింది. నేను ఓటమిని అంగీకరిస్తున్నాను, మిమ్మల్ని సేవించడానికి సిద్ధపడే వచ్చాను. ఇక మిమ్మల్ని విడిచిపెట్టి పోలేను. కనీసం మిమ్మల్ని చూస్తూనైనా ఇక్కడే జీవితం గడుపుతాను.

ప్రకాశ్ : నీ తల్లి దండ్రుల దగ్గర ఎంతోహాయిగా వుంటానని ఒకప్పుడన్నావు. జ్ఞాపకంవుందా? ఇప్పుడు తిరిగి నా దగ్గరకు రావడంలో పొరబడుతున్నావేమో.

లలిత : (కన్నీరు కారుస్తు) ఆగితస్మృతులు తిరిగి నాకు జ్ఞాపకంచెయ్యకండి. నేను వట్టమూర్ఖురాలివి మిమ్మల్ని అర్థంచేసుకోలేక పోయాను. స్త్రీ స్థానం భర్త సాన్నిధ్యంలోనే కాని తల్లి దండ్రుల దగ్గర కాదని నేను ఇప్పుడు తెలుసుకున్నాను.

ప్రకాశ్ : (సానుభూతి పూర్వకంగా) లలితా-

లలిత : (అతని వంక ఆశాజనకంగా చూస్తుంది.)

ప్రకాశ్ : (అతను ఆమె చేతిని పట్టుకుంటాడు. ఆమె వచ్చి సోఫామీద కూర్చుంటుంది) లలితా! నీలో ఇంతటి పరివర్తన వచ్చినందుకు నాకెంతో సంతోషంగా వుంది. నీవిలా మారగలుగుతావని నేనెన్నడూ వూహించనైనా వూహించలేదు. కాని సమయం చెయ్యి దాటి పోయింది. నేను చాలా విచారిస్తున్నాను.

లలితా : సమయం చేయిదాటి పోయిందా! మీరెందుకు అలా అంటున్నట్లు?

ప్రకాశ్ : నేను జయను పెండ్లిచేకుంటానని మాట యిచ్చాను.

లలిత : అదా! దానికేమీ ఫరవాలేదు. మీరు సుఖంగా వుండాలనే నా ఆకాంక్ష. నేను మీదారికి అడ్డు నిల్వను.

ప్రకాశ్ : అదెలా సాధ్యమౌతుంది.?

లలితా : ఎందుకు కాదు? మీరు జయను పెండ్లి చేసుకోండి. నేను అందుకు అభ్యంతరం చెప్పను. నేను మీతోపాటే వుంటాను. కాని మీరు నన్ను మీ అర్థాంగిగా చూడనక్కరలేదు. మీ యిద్దరినీ నేను కని పెట్టుకుని వుంటాను, అదే నాకు ఆనందదాయకం. మీతోపాటు మీ సాన్నిధ్యంలో మీ నీడలో వుంటే చాలు. అదే నాకు పదివేలు,

ప్రకాశ్ : (ఆలోచనా మగ్నుడై) నాతో ఇద్దరు స్త్రీలు కాపరం చెయ్యడం కంటె వికృతమైనపని యింకోటి వుండదు.

లలిత : అలాకాదు నీతో కాపరంచేసేది ఒకర్తే. ఒకర్తె పూర్తిగా వుంటుంది. దానివల్ల ఏగొడవా లేకుండా మన అందరి పరిస్థితి చక్కబడుతుంది. నేనా జయకు స్నేహితురాలుగా వుంటానని మాటయిస్తున్నాను.

ప్రకాశ్ : లలితా! నేను నిన్ను ప్రశంసించ లేకుండా వున్నాను. నీవింతటి త్యాగానికి ఒడికట్టగలవని నేనెన్నడూ అనుకోలేదు. నీవొక స్వార్థపరురాలవనుకున్నాను. కాని వాస్తవానికి స్వార్ధపరుణ్ణి నేను. నీవు కాదు. ఎందుకంటే! ఇలా నా వంకచూడు నేను స్వీయ సౌఖ్యం కోసం జయను పెళ్లి చేసుకోవాలను కుంటున్నాను. కాని నీవు నీ స్వీయ సౌఖ్యాన్ని ఇతరులకోసం త్యాగంచేస్తున్నావ్. నేను నిన్ను నిజంగా అర్థంచేసుకోగలిగివున్నట్లయితే .

(ఆమె చేతిని అతను ప్రేమ పూర్వకంగా స్పృశిస్తాడు. హఠాత్తుగా జయవస్తుంది లలితా ప్రకాశ్‌లను చూచి ఆమె కొయ్యబారిపోతుంది ఆమె శరీరం కంపించిపోతుంది వచ్చినదారినే వెళ్లి పోవడానికి యత్నిస్తుంది. కాని ప్రకాశ్ లేచి ఆమె చెయ్యి పట్టుకుంటాడు. లలిత శోకదేవతలా ఒక మూల నిలబడి వుంటుంది)

ప్రకాశ్ : జయా! లోనికి రా! వచ్చికూడా నీకు కోపంగా వుందా!

జయ (మర్యాదగా వుండడానికి ప్రయత్నిస్తూ) ఎబ్బే! కోపమెందుకూ? నా రాక మీకు అంతరాయం కల్పించేమో అని అనుకుంటున్నా

ప్రకాశ్ : లేదు. లేదు. వాస్తవానికి నీవు సరిగ్గా రాదగిన సమయంలో వచ్చావు.

జయ . (కల్పితమైన ఆదరంతో) ఓ అలాగా! నేను సమయానికే వచ్చానా?

ప్రకాశ్ ఔను పరిస్థితులను చక్క దిద్దడానికి సరియైన సమయంలోనే వచ్చావు నీవు.

జయ , మీరనేది ఏమిటో నాకు అర్థంకావటం లేదు. (లలితవంక కుతూహలంగా చూస్తూ) ఇక్కడ ఇక నా అవసరంలేదని అనుకుంటున్నాను

ప్రకాశ్ : (ఆమె అలా అంటుందని వూహిస్తూ) ఈమె నాభార్య లలిత మనతోపాటే వుండడానికి వచ్చింది

జయ (ఆశ్చర్యంతో) మనతోపాటు ఉండడానికా?

ప్రకాశ్ : ఔను మన స్థితిగతులన్నీ అమెకు చెప్పాను మనతో పాటు తనను వుండనిస్తే వుండాలని ఆమె అభిలషిస్తోంది.

జయ , ఆమె సౌఖ్యాన్ని నేను నాశనం చెయ్యడం న్యాయంకాదు అమెను తిరిగి స్వీకరించి నన్ను వదిలివెయ్యండి.

ప్రకాశ్ , (ఆమెను విడిచిపెట్టడానికి భయ పడుతూ) నన్ను వది లించుకొనడానికి కాదుగదా నీ యత్నం?

జయ (ఉద్రేకంతో) ప్రకాశ్! ఇంత జరిగిన తర్వాత నీవలా అనుగలుగుతున్నావంటే!

ప్రకాశ్ ! (ఆమె సమాధానానికి సంతృప్తుడై) ఔను. నీవెలా భావిస్తున్నావో నాకు తెలుసు.

లలిత . (జయ దగ్గరకువచ్చి) జయా! నేను నిన్ను ప్రేమిస్తు న్నాను నీవంటే నాకు ఏ మాత్రము అసూయలేదు. పై పెచ్చు ప్రకాశ్‌కు మనస్వాస్థ్యంకల్పించి అతణ్ణి ఆదుకున్నందుకు నీకు నా కృతజ్ఞత. నేను ఆయన్ను అర్థంచేసుకోలేక పోయాను అయన్నుఎన్నోతిప్పలు పెట్టాను ఆయన జీవితాన్ని దుఃఖ భూయిష్టంకావించాను. కాని నీవాయన్ను సుఖ పెట్టావు ఆయనకు భార్యగావుండేఅర్హతా అధికారమూ నీకేవుంది.

జయ (లలిత మాటలకు స్పందించి) లలితా! నీ స్వభావం సరళమైనదైనా విశుద్ధమైంది. పోతే ప్రకాశ్ కాంక్షించేదల్లా ఆధునికలోకపు పోకడలను అనుసరించి నీవు ప్రవర్తించాలని అయి వుంటుందని నా భావన అతను ఏదో వూహాజగత్తును సృష్టించుకొని అందులో ఆనంద మయంగా విహరించాలను కుంటాడు. అతని వూహలకు వుద్దీపన కలిగించే

14

నావంటి దానికోసమే అతని తహ తహ. అందేత నేనే అతనికి స్నేహితురాలుగా వుంటాను.

లలిత ; కాదు అలా జరగడానికి వీలులేదు.

జయ ; (దృఢస్వరంతో) ప్రకాశ్, నేను జీవితాంతమూ నీకు స్నేహితురాలుగా వుంటానని మాటయిస్తున్నాను. నీవు లలితను నీభార్యగా స్వీకరించి సుఖపెట్టు. కాల్పనిక జగత్తునుండి క్రిందికి దిగివచ్చి కొత్త మానవ మాత్రుడవుగా వ్యవహరించడానికి యత్నించు.

ప్రకాశ్ ; నేను నిన్ను ప్రేమిస్తున్నాను. లలితను ప్రేమించలేను

జయ : ఔను నాకు తెలుసు. కాని అలా అనకు. లలిత తిరిగి నీ సాంగత్యం అభిలషించి వచ్చిన తర్వాతకూడా నీవు నాపై పెంచుకున్న ప్రేమకు ఎందుకు స్వస్తిచెప్పలేవో చెప్పు. మన మిద్దరమూ మేధావులం మన పరస్పరా కర్షణకు ఆధారం కేవలం శారీరక సుఖానుభూతి కాదు. బౌతిక ప్రేమ యొక్క నైజపరిణామం శారీరక సంబంధమే అనడం వాస్తవ దూరంకాదు. కాని మన పరస్పరానుబంధం అస్థితికి దిగజారవలసిన అవసరం లేదు. సౌందర్యారాధనలో మన ఐహిక వాంఛలకు దివ్యత్వం కల్పించు కుందాం. నీలో నిస్సందేహంగా భావావేశం వుంది, నీకెలా హృదయోద్దీపన కలిగించాలో నాకు తెలుసు

ప్రకాశ్ : (ప్రశంసాపూర్వకంగా) జయా! నీవొక అద్భుత వ్యక్తివి నీ అభిప్రాయాలలో నేనేకీభవిస్తున్నాను. కాని నేను నిన్ను నా భార్యగా భావించకుండా వుండలేను.

జయ : ప్రకాశ్! అవ్యక్తంగా మాట్లాడకు, నీవు నన్ను భార్య అనుకో లేక స్నేహితురాలనుకో లేక మరింకేమయినా అనుకో. కాని నేను నీకు మాత్రం తప్పక మనోల్లాసం కలిగిస్తాను. నా మాట విని నన్ను నీ స్నేహితురాలిగానే భావించి సంతృప్తి చెందు, లలిత సహజంగా నీ అర్ధాంగి. జీవితంలో నీకు నీవనుకున్నదంతా లభించదు. ప్రేమంటే త్యాగమని అర్థం.

# తిరునాళ్ల

# పాత్రలు

1. సురేష్
2. రమేష్
3. లాల్
4. రవీందర్
5. మనోహర్

---

6. రేఖా
7. ప్రేమా
8. శోభా
9. ఆశా
10. ప్రతిమా

# తిరునాళ్లు

## మొదటి అంకం - ఒకటవ దృశ్యం

న్యూఢిల్లీ కాన్స్టిట్యూషన్ క్లబ్బు. అభ్యుదయ యువజన సమాజ ప్రథమ వార్షికోత్సవం అప్పుడే అయిపోయింది. సమాజాధ్యక్షుడు సురేశ్. కార్యదర్శి రమేశ్ ఎదురుబొదురుగా నిలబడివున్నారు. సురేశ్ సమాజానికి మెదడులాంటివాడు. వయస్సు ఇరవై సంవత్సరాలుంటుంది. చురుగ్గా చలాకీగా వుంటాడు. అతన్ని చూస్తే పుట్టుకతోనే అతనిలో నాయకత్వ లక్షణాలున్నాయనే అభిప్రాయం ఎవరికైన ఇట్టే కలుగుతుంది. రవిగా గంభీరంగా వుంటాడు. కాని కొంచెం బిడియపడే స్వభావం. కాని ఆత్మ విశ్వాసం కలవాడు. ప్రఖ్యాత పారిశ్రామికవేత్త శివలాల్‌కు అతను కార్యదర్శి.

రమేశ్, సురేశ్ ఇంచు మించు సమవయస్కులే కాని రమేశ్‌లో యౌవనోత్సాహం ఎక్కువ. బైరన్ కవితోజులో ఎప్పుడూ హుషారుగా వుంటాడు. ప్రపంచపటాలు చిత్రీకరింపబడ్డ అమెరికన్ షైపు వదులు చారల చొక్కాలు తొడుగుతాడు. పొడుగ్గా నాజూగ్గావుంటాడు. ఫాలభాగం విశాలంగా వుంటుంది. మంచి సంస్కారం కలవాడు.

ప్రేక్షకులందరూ వెళ్ళిపోతూవుంటే చూస్తూ వారిద్దరూ వేదిక దగ్గరే విలబడిపోతారు. వారు ఎంతో ఉల్లాసంగా వున్నారు.

రమేశ్ : అమ్మయ్య, ఎలాగైతేనేం వార్షికోత్సవం అయిపోయింది. నాకెంతో సంతోషంగా వుంది. కాని ఓ సభను నిర్వహించడమంటే అబ్బ! ఎంతో అవస్థపడాలి.

సురేశ్ : ఔను. అదిచాలాశ్రమ సాధ్యమైన పని. ఏమైనామనం మనవిధిని నిర్వహించాలి.

రమేశ్ : (ఉత్సాహంలో) అంతేకాదు మనం ఇంకా ఎక్కువే చేశాం. ప్రేక్షకుల హృదయాల్లో అద్భుతమైన సంచలనాన్ని కలిగించాం మన సమాజానికి ఇకమటింక ప్రాధాన్యమూ గుర్తింపూ రావడం ఖాయం

సురేశ్ : రావచ్చు.

రమేశ్ : రావచ్చేమిటి ? మరీ అంత చప్పగా మాట్లాడతావేం? అదిగో! రేఖ మనల్ని కలిసికోడానికి వస్తోంది.

రేఖ వారి దగ్గరకు వస్తుంది. ఆమె రమేశ్ స్నేహితురాలు. ఆమె కేశాలంకరణ పాశ్చాత్యరీతిలో వుంది. నిగనిగలాడే చక్కని శరీరచ్ఛాయ. గోళ్ళకు పెదవులకు రంగు వేసుకుంది. రంగు పెన్సిలుతో కనుబొమలు తీర్చిదిద్దుకుంది. అంతులేని విపరీతమైన అలంకరణం చేసుకుంటుంది ఆమె. ఆధునిక నాగరికత అంతా ఆమెలో మూర్తీభవించిందని ఒక్కమాటలో చెప్పెయ్యొచ్చు. కోమలంగా వున్న పదాన్ని వెలికి ప్రదర్శిస్తూ ఠీవిగా అడుగులు వేస్తు వచ్చింది. వస్తూనే ఆమె సురేశ్‌తో కరచాలనం చేసింది. ఆమె వెంట ఆమె స్నేహితురాలు ప్రేమ కూడా వుంది.

సురేశ్ : సమావేశం ఎలా జరిగింది? మీకు నచ్చినట్లేనా?

రేఖ : ఓ ! అద్భుతంగా వుంది. బ్రహ్మాండమైన కార్యక్రమం.
(ఆమె తనస్నేహితురాలికి సైగచేస్తుంది) సురేశ్! ఈమె నాస్నేహితురాలు ప్రేమ. ఈమెను నీకు పరిచయం చెయ్యడానికి సంతోషిస్తున్నాను.

ప్రేమ నమస్కరిస్తుంది. సురేశ్ ప్రతి నమస్కారం చేస్తాడు. ప్రేమనాజూగ్గా ఎత్తుగా వుంటుంది-ఆమె శరీరచ్ఛాయ బంగారాన్ని అధఃకరిస్తూ వుంటుంది. ఆమె నేత్రాలు భావస్ఫోరకంగా వుంటాయి. బాగా చదువుకున్నది. చక్కని సంస్కారం కలది అందంగా సుకుమారంగా వుంటుంది. కవులూ, భావుకులూ తరించు వర్ణించే కళాత్మకమైన ఆకారం ఆమెది. అయినా ఆమె సరళంగా నిరాడంబరంగా వుంటుంది. అందరూ ఒకటి రెండు నిమిషాలు మౌనంగా వుంటారు.

రమేశ్ : మనం అలా కూర్చుండి కొంతసేపు ఏదో పిచ్చాపాటీ మాట్లాడుకుందాం.

సురేశ్ : మీరికేమీ తొందర లేకపోతే అలాగే చేద్దాం. (అతను ప్రేమవంక సాభిప్రాయంగా చూస్తాడు)

ప్రేమ : నాకేం తొందరలేదు. కొంతసేపు నిరభ్యంతరంగా వుంటాను.

రేఖ : అది నాకూ ఇష్టమే.

రమేశ్ : ఏమైనా శీతలపానీయాలు అభ్యమౌతయ్యేమో చూచి వస్తాను. (అందరు హాల్లో మొదటి వరస సోఫాల్లో కూర్చుంటారు. రమేశ్ పానీయాలకోసం బయటకు వెళ్తాడు)

సురేశ్ : ( ప్రేమవంక చూస్తూ ) మీరేదైనా ఉద్యోగం లో వున్నారనుకుంటాను.

ప్రేమ : ఔను నేను అధ్యాపక వృత్తిలో వున్నాను.

సురేశ్ : మీకు అధ్యాపకవృత్తి అంటే యిష్టమా?

రేఖ : ఔను. ఆమెకు ఆ వృత్తిమెద అభిమానం. పిల్లలంటే మహా మోజు.

ప్రేమ : (నవ్వుతూ) రేఖా! పరిహాసం చాలించు. (సురేశ్‌తో) నేనొకవిధంగా వుపాధ్యాయ వృత్తిని అభిమానిస్తున్నమాట నిజమే. అందులో కావలసినంత విరామం దొరుకుతుంది. అంతేకాక పసిపిల్లల సాంగత్యంలో ఎంతో నిర్వృతి లభిస్తుంది.

సురేశ్ : బాసు నేనంగీకరిస్తాను. కల్ల, కపటం ఎఱుగనిపిల్లల అమాయిక ముఖాలు మీలో జీవితంపట్ల ఆనందాన్ని రేకెత్తిస్తాయి.

రేఖ : (నవ్వుతూ) సురేశ్! నీవు కలలు కంటూంటావు. బావు కుడవు. కాని ఎప్పటికైనా నీవు నీ భ్రాంతిలోనుండి బయటపడక తప్పదు.

సురేశ్ : ఏం ఫరవాలేదు. బాధపడకు. (రమేశ్ తిరిగివస్తాడు)

రమేశ్ : ఇప్పుడే పానీయాలు తీసుకుందాం. బేరర్ తెస్తు న్నాడు. సరే. ప్రేమా! మనసమావేశాన్ని గురించి నీ అభిప్రాయమేమిటి? నీకు నచ్చినట్లేనా?

ప్రేమ : ఓ! చాలా బాగా నచ్చింది. అద్భుతంగా వుంది ఉపన్యాసాలు కూడా ఎంతో బాగున్నాయి.

రమేశ్ : (యథాలాపంగా) అవన్నీ మామూలు ఉపన్యాసాలే. వాటిల్లో విశేషంగాని వింతగాని ఏమీలేదు. కాని మన సురేశ్ వున్నాడే అతనో తమాషా మనిషి.

ప్రేమ : (కుతూహలంతో) ఏం ఆయనలో ఏం లోపంవుంది?

రమేశ్ : లోపమేమిలేదు.... కాని

ప్రేమ : కాని.... ఏమిటది?

రమేశ్ : అతనెపుడూ ఆదర్శాలు వల్లిస్తాడు. తిండిలేక మాడుతూన్నప్పుడు ఎవరికైనా ఆదర్శాలంటూ వుంటయ్యా చెప్పు.

సురేశ్ : నిజమే వుండకపోవచ్చు. కాని ఎప్పుడూ తిండి గుర్తా ఈ గోలేనా ?

వేకర్ ప్లేటులో శీతల పానీయాలు తీసుకువస్తాడు అవి వాళ్ళ కందించి వెళ్ళిపోతాడు.

రమేశ్ : (సురేశ్‌ను ఉడికిస్తూ) ప్రేమా! సురేశ్‌కు ఆడవాళ్లంటే గిట్టదు.

రేఖా : (ఆశ్చర్యపడి) అలాగా ! నిజమా ?

సురేశ్ : (నవ్వుతూ) రమేశ్ ఆమెకు దురభిప్రాయం కలిగించకు (ప్రేమతో) దాపరికం లేకుండా చెప్పావంటే ఆడవాళ్ల దగ్గర నాకంత చొరవ లేదనిమాట నిజం.

ప్రేమ : లేదని ఎవరంటారు ? మీరెంత కలుపుగోలుగా వుంటారు. (కొంచెం ఆగి) ముచ్చటగా అందంగా కూడా

రేఖా : (అతణ్ణి ఉడికిస్తూ) ప్రేమా ! జాగ్రత్త - నీవనేది నేను వింటూనే వున్నా. సురేశ్ అందంగా కలుపుగోలుగా వుంటాడని నీ ఊహ కామా ?

ప్రేమ : కానా .. ఆయన సరదాగా వుండే మనిషి.

రేఖ : భేష్ ఇంకా ఏమైనా .

ప్రేమ : నన్ను బాధించకు నీవు నా నుంచి ఏం రాబట్టదలచుకున్నావో నాకు తెలుసు.

రమేశ్ : (వినోదంగా) బాబూ సురేశ్. నీ ఆనందమయ దినాలు అయిపోయాయి. నిన్ను చూస్తుంటే నిజంగా నాకు జాలికలుగుతోంది. నిన్నో కోమలాంగి ప్రేమిస్తోంది. బోనుకూడ సిద్ధంగా వుంది.

సురేశ్ : (నవ్వుతూ) చిలిపితనం కట్టిపెట్టి. నీవో కొంటె కోనంగివి. ఎప్పుడూ ఇలాగే అల్లరిగా మాట్లాడుతూ వుంటావు.

రమేశ్ · లేకపోతే వేదాంతిలాగా మాట్లాడమనా నీవూహ ?

సురేశ్ · అక్కర్లేదు. పెద్ద మనిషివిగా వుంటే చాలు.

రమేశ్ : (కోపం నటిస్తూ) రేఖా చూస్తున్నావుగా. నేను పెద్దమనిషినికాదు. ఇక నీవు నాకు దూరంగావుండు

సురేశ్ : ఇకవూరుకోవోయ్. మనం ఇలా కొంటెగా మాట్లాడుకుంటూ వుంటే ప్రేమకు మనమీద చిన్నచూపు ఏర్పడవచ్చు (ప్రేమతో) పెద్దమనిషి తరహాకు భిన్నంగా మేం ఏదో సరదాకు స్వేచ్ఛగా మాట్లాడినందుకు నీవు మమ్మల్ని క్షమించాలి.

ప్రేమ · (సైగచేస్తు చేతులుఆడిస్తు) లేదు లేదు. మీరుబాధపడేకంటె మీరందరూ వ్యవహరించే తీరు నాకు ముచ్చటగానే వుంది. లాంఛనాలన్నా కల్పిత సాంప్రదాయాలన్నా నాకు ఆదరభావం లేదు.

సురేశ్ : నీవలా అన్నందుకు నాకు సంతోషంగా వుంది.

రేఖా : ప్రేమ, ప్రెసిడెంటు గారికి నీపంటే సదభిప్రాయం ఏర్పడినట్లుంది. కనుక నీవుయిప్పుడు మాసంగంలో సభ్యురాలివి కావాలి.

ప్రేమ : (నవ్వుతూ) నీకు నా అభినందనాలు.

రేఖ : నన్నింతగా అభినందించడం కంటే ప్రెసిడెంటుగారిని అభినందించు. ఇంకా నీ అదృష్టాన్ని అభినందించుకో.

సురేశ్ · (నవ్వుతూ) రేఖా, మాకు నీలాగా కలుపుగోలు తనంకల ఆడవాళ్ళు కావాలి నీవు అందరి మనస్సూ ఇట్టే ఆకట్టుకుంటావు అదో సమాజ ప్రతిభ. అది అందరికీ వుంటాయి.

రేఖ , (కొంచెంసిగ్గుపడి) సురేశ్ ! నీకు నా ధన్యవాదాలు.

రమేశ్ . (సురేశ్‌ను ఉడికిస్తూ) సురేశ్. వళ్ళుదగ్గర పెట్టుకుని మాట్లాడు. నీవు నా గరల్ ఫ్రెండ్‌తో మాట్లాడుతున్నావు. ఆమెను అలా పొగిడే అధికారం నీకులేదు. ఆమె ఇదివరకే పొంగి ఉబ్బితబ్బిబ్బయి పోయింది. భావుకులనుకునే వాళ్ళలో వచ్చే చిక్కేయిది. మీరు లోకాన్ని రంగుటద్దాల్లోనుంచి చూస్తారు ఆడవాళ్ళంతా మీకు అందంగా అద్భుతంగా సుకుమారంగా. .

సురేశ్ : (సంతోషిస్తు) ఊఁ ఇంకా ..

రమేశ్ · నీవు స్త్రీలను మల్లెల్లాగా గులాబీల్లాగా భావిస్తావు. కాని ఈ మల్లెలు గులాబీలు ఎందుకు? వాటితో ఏం ప్రయోజనం వుంది. ఇంతకూ అందమంటే ఏమిటి? పెదవుల రంగు, ఫేస్ పౌడరు ప్లస్ తన ప్రియురాలి అలౌకిక సౌందర్యాన్ని గూర్చి ప్రియుడుకనే తియ్యని కలలూ

సురేశ్ : (నవ్వుతూ) అయితే నువ్వు స్త్రీల సౌందర్యాన్ని అభివర్ణించరాదంటావు వారిని స్తుతించ రాదంటావు. అంతేనా?

రమేశ్ , వారిలో ఏదైనా విశేషార్హతవుంటే పొగడు కాదనను కాని దయుంచి దేవతలనీ రంభలనీ, తిలోత్తమలనీ వారిని ఊరికే ఆకాశానికి ఎత్తివెయ్యకు

సురేశ్ : రేఖా! నువ్వు ఇతనితో ఎలా వేగుతున్నావో నాకు అర్థంకావటం లేదు. ఎప్పుడైనా ఇతడు చిన్న మాటవరసకైనా అభినందిస్తూవుంటాడా.

రేఖ . తప్పక కాని తనలో విశిష్ట గుణాలు కొన్ని ఉన్నాయని మాత్రం అంగీకరించడు అతను పారిశ్రామికుడు. అందుచేత అతనిలో సౌందర్యారాధనమృగ్యం. కాని మనకేమో సౌందర్యపిపాసవుంది అది అతను గుర్తించడు.

సురేశ్ : నిజం నిర్దృష్టిపథంతో చూచినా సౌందర్యం యొక్క ప్రభావం మనమీద ప్రగాఢంగావుండి తీరుతుంది. అది మనం కాదనలేం దైవమంటాం.

ప్రేమ : సౌందర్యం అంటే పరిణతి అన్నమాట. ఆ పరిణతినే మనం దైవమంటాం. ఏదైనా సుందర వస్తువును చూచి మెచ్చుకుంటున్నామంటే భగవత్సృష్టిని మనం అభినందిస్తున్నామన్న మాట. భగవంతుని సృష్టి నైపుణ్యం స్త్రీల శారీరక సౌందర్యంలో వ్యక్తం కావచ్చు. లేక సుందరమైన ఒక ప్రకృతి దృశ్యం గోచరం కావచ్చు. లేదా మానవునకు తనతోటి మానవుల యెడల వుండే సానుభూతి పూర్వక దృక్పథంలో కనబడవచ్చు. కాని మనమందరమూ మానవ జీవితంలోని సామరస్యాన్ని మెచ్చుకోకుండా వుండలేం.

రమేశ్ : మీరంతా సౌందర్య మయమైన మరో ప్రపంచంలో వున్నట్లున్నారు. సంతోషంతో తన్మయత్వం చెంది పోదగ్గ ఉల్లాసజనకమైన ఘట్టం నాకేమీ దృగ్గోచరం కాదు. ఫ్యాక్టరీ పిలుపూ, శ్రామికుల రొదా, కార్యవహితా ఉత్పత్తికి సంబంధించిన ఉద్దీపనా-ఇవే ఇవే నన్ను ఆకర్షించే వస్తువులు,

సురేశ్. మన అందరి ఆశయం ఒకటే. విభిన్న మార్గాల్లో ఒకే లక్ష్యాన్ని సాధించడానికే మనం సతమతమౌతూ వుంటాం. తరతరాలగా మానవుడు ఆర్జించుకున్న ఉదాత్త సంస్కృతిని నిలబెట్టుకొనడమే కాక పెంపొందించుకొనాలని కూడా మనం అంతా విశ్వసిస్తాం.

ప్రేమ : (నవ్వుతూ) ఇక వెళ్ళిపోదాము.

సురేశ్ : (తనగడియారం వంక చూచుకుని) ఛీ. చాలా ఆలశ్యమైంది వెళ్ళిపోదాం.

(అందరూ ఉల్లాసంగా వెళ్ళిపోతారు)

## మొదటి అంకం-రెండో దృశ్యం

కొన్నిమాసాల అనంతరం.

మఫల్ గార్డెన్సులో సురేశ్ ప్రేమా ఇద్దరూ ప్రక్క ప్రక్కగా నడుస్తూవుంటారు. అవి ఫిబ్రవరి చివరి రోజులు - ఆ సుందర వనం మనోజ్ఞంగా దేదీప్యమానంగావుంది - స్త్రీలూ పూరుకుంటూ ఉల్లాసంగా అటూ ఇటూ తిరుగుతున్నారు. సుందర సుమనోవీధులనుండి మధుర పరిమళాలు గుబాళిస్తున్నాయి. ఆ ఉద్యానంలో కనువిందుచేస్తున్న ఆకు జొంపాలు వసంతాగమనాన్ని సూచిస్తూన్నాయి. ప్రేమా, సురేశ్ ఒక గులాబీ తీగె వంక చిత్రంగా చూస్తూ నిలబడ్డారు.

ప్రేమ : సురేశ్ ఈ తీగె చూడు ; వివిధ వర్ణాలలో ఈ పూలు ఎంత మనోజ్ఞంగా వున్నాయో!

సురేశ్ : అవును ఎంతో మనోహరంగావున్నాయి. ఈ విభిన్న వర్ణాలకలయికను ప్రపంచానికి పరమావశ్యకమైన శాంతి సామరస్యాలకు సంకేతంగా భావించవచ్చు.

ప్రేమ : (అతనివంక కొంటెగా చూస్తూ ప్రతి విషయాన్ని సామాన్యీకరించి చెప్పే అద్భుతమైన తెలివి తేటలున్నాయి నీకు కాని తమాషా ఏమిటంటే నీ విషయము నాదగ్గర బయట పెట్టావు.

సురేశ్ : ప్రేమా ; మనం ఆరు మాసాలనుంచి స్నేహంగా వుంటున్నాం. మన స్నేహం ప్రగాఢమైందికూడాను. ఇంత మాత్రంలో నీకు సంతృప్తి లభించడంలేదా?

ప్రేమ : లభిస్తోంది. కాని

సురేశ్ ; కాని.... ఇంకేమిటి ?....

ప్రేమ : నిన్ను గూర్చిన కొన్ని వివరాలు తెలుసుకోవాలని నాకు కుతూహలం.

సురేశ్ , నాకు సంబంధించిన ప్రతి విషయము నీకు తెలుసు. నీ దగ్గర నాకు దాపరికం అంటూ ఏమీలేదు జీవితం యెడల నా దృక్పథం ఏమిటో నీకు బాగా తెలుసు నీకు ఇంకా కావాలసింది ఏమిటి?

ప్రేమ : నీ భవిష్యత్తుని గూర్చి నీ ఆలోచన ఏమిటో తెలుసు కుందామని.

సురేశ్ ; నేను మాతృదేశానికి సేవా చేయంనుకుంటూన్నాను.

ప్రేమ : పరిహాసాలాడకు.

(కొన్ని అడుగులు ముందుకు వేస్తారు - ఒక వృక్షాన్నిఅలంబనం చేసుకునివున్నా ఒకలేదీపను చూస్తుంది ప్రేమ ఆమె వంక గర్వంగా సురేశ్‌వంక చూచి అంటుంది.)

ఒంటరితనాన్ని నీవు ఎలా సహిస్తున్నావ్ నాకు అర్థంకాకుండా వుంది

సురేశ్ , ఒంటరి తనమేముంది? నీవు నా సాన్నిధ్యంలోలేవు?

ప్రేమ . అవును వున్నాను కాని మనం ఎప్పుడూ ఇలాగే వుంటామనే నమ్మకం ఏమిటి ? లోకంలో ఏదీ ఒంటరితనాన్ని సహించదు. ఆ వృక్షాన్ని పెనవేసుకునివున్న లతను మాడ సహచరత్వానికి అది సంకేతం కదూ ?

సురేశ్ · (నిర్లక్ష్యంగా వున్నాట్లునటిస్తూ) ఔను నిజమే

ప్రేమ , ఔను నిజమే అది ఏదో నిర్లిప్తంగా అంటే కాదు నీవింకా వివరించి చెప్పాలి

సురేశ్ (ఆశ్చర్యంతో) ప్రేమా ఇవ్వాళ నీ చిత్తవృత్తి ఏదో

విచిత్రంగా వున్నట్టుంది ఏమిటి విశేషం? నాతో ఏమైనా తగాదాపడాలని యత్నిస్తున్నావా?

ప్రేమ . లేదు - లేదు నీవు అలా ఎందుకు భావిస్తున్నావు.

సురేశ్ . నేను ఏమన్నా నీకు సంతృప్తి కలగటంలేదు, నీకు నే చేయ దగ్గది ఏమైనావుందా?

ప్రేమ . ఏమీలేదు .

సురేశ్ : అయితే మనం కూర్చొండి మన సమాజాన్నిగూర్చి కొంచెం మాట్లాడుకుందాం.

ప్రేమ . (కోపంతో ఎప్పుడు నీ సమాజము నువ్వు! వయసులో వున్నా ఆడదాన్ని ఆవేదన నీకెప్పుడైన అనుభూతమైందా! ప్రేమా భాష నీ కసలు అర్థమౌతుందా? నీవు మనిషివేనా?

సురేశ్ : ప్రేమా కొంటెతనం మాను

(అతను ఆమెను సమీపంలోవున్నా ఒక బల్ల దగ్గరికు తీసుకొని వెళ్తాడు ఇద్దరూ బల్లమీద కుర్చుంటారు దగ్గరలో ఒక జలయంత్రం నీటి తుంపర్లను నలువైపులా విరజిమ్ముతూ మధురంగా ధ్వనిస్తూంటుంది. ప్రియ ప్రణయులకు మత్తెక్కిస్తూ కవి కిశోరాలకు ఆవేశాన్ని కల్పిస్తూ ఆ ప్రదేశమంతా ఒక మనోహర స్వర్గధామంలవుంది. అటువంట ప్పుడు ప్రేమ రెచ్చిపోయి ఉద్రేంకతో తమకు చెమటలు పట్టెదాకా సురేశ్‌తో ఏవేవా అవడంలో ఆశ్చర్యంలేదు. కాని అతను మాత్రం మంద హస్యంచేస్తు ఆమెను నిశితంగా పరిశీలిస్తున్నాడు. కాని పైకిమాత్రం నిశ్చలంగావున్నాడు ఒకటీరెండు నిమిషాలు గడచిన తర్వాతఅక్కడనుండి లెచి వెళ్ళడానికి ఉద్యుక్తురాలవుతుంది ప్రేమ. కాని అతనుకూర్చోమని అర్థిస్తాడు)

ఇప్పుడు విను. నీ అభీష్టం ఏమిటో నాకు తెలుసు. వాస్తవానికి నీవంటే నాకు అమితానురాగంవుంది. కాని నేను నిన్ను సుఖపెట్టగలనా లేదా అని నా సందేహం.

ప్రేమ : (ఆతృతతో) ఏం? అలా ఎందుకంటూన్నావు !

సురేశ్ : నన్నెవ్వరూ అంతసులభముగా మెప్పించలేరు. నేను ప్రతీదీ విరుద్ధంగా వుండాలనుకుంటాను. నా దృష్టిలో పెండ్లి జూదం లాంటిదికాదు.

ప్రేమ : నీవు దీప్తి భావాలు నాకు ఆనందదాయకంగావున్నాయి

సురేశ్ ; నేను వివాహాన్నిగూర్చి తలపోసినప్పుడు భాగస్వామ్యం అనే భావని నాకు సహజంగా స్ఫురిస్తుంది. పెండ్లంటే సాహచర్యం అది అత్యుక్తికాదు.

ప్రేమ : నీ భావన నాకు అర్థమైంది (నవ్వుతూ) అయితే నీ కాబోయే భార్యకు ఏయే యోగ్యతలుండాలో నేను తెలుసుకోవచ్చా ?

సురేశ్ : (గంభీరంగా) ప్రేమా? నా వూహలను ఆల వోకేగా తీసుకొని వింధించడానికి యత్నించకు. నేనేంచెప్పినా అరమరలేకుండా నిరాప్యజంగా చెప్తాను. నా భార్య వ్యక్తిత్వంగలదై వుండాలి. నిస్సహాయంగా ప్రతిదానికి నామీదే కేవలం ఆధారపడి వుండరాదు.

ప్రేమ : అంటే ఆమె స్వతంత్రిగా ఏదైనా ఉద్యోగంచేసుకోవాలనా ?

సురేశ్ : లేదు అటువంటిదేమీ కాదు – కాని ఆమె చదువూ సంస్కారం కలిగి నాఅంత సానుభూతి కలిగివుంటేచాలని నా ఊహ.

ప్రేమ : (అతనివంక కొంటెగా చూస్తూ)

అటువంటి ధన్యాత్మురాలు ఇప్పటికి ఎక్కడైనా నీ కంటబడిందా?

(ఆమె అతనివంక తదేకంగాచూస్తుంది. సురేశ్ ఆమె దృష్టిని తప్పించుకుంటాడు)

సురేశ్ : (ఆకాశంవంక చూస్తూ) ఆసూర్యాస్తమయ దృశ్యం చూడు - ఎంతమనోజ్ఞంగావుందో !

ప్రేమ : (కోపం పట్టలేక) సురేశ్ - ప్రశ్నకు సమాధానం చెప్పు లేకపోతే నేను నిన్ను విడిచిపెట్టి ఇప్పుడే వెళ్ళిపోతా.

(ప్రేమ వెళ్ళిపోవడానికి సిద్ధమై లేచి నిలబడుతుంది.)

సురేశ్ : (కల్పితము రాధ చూపుతూ) దయయుంచి కూర్చో.

(అతను ఆమె చేయిపట్టుకుని లాగుతాడు. ఆమె కూర్చుంటుంది. అతను ఆమెవంక మధురదరహసంచిందిస్తూ చూస్తాడు)

ప్రేమా : ఏమిటి రభసఅంతా ?

ప్రేమ : సురేశ్ ? నీవు నా ప్రశ్నకు ప్రత్యుత్తరం యిచ్చి తీరాలి నేనొక చిన్నపిల్లననుకుంటూన్నావు నీవు.

సురేశ్ : లేదు - నీవు చిన్నపిల్లవుకాదు. నాకది తెలుసు కాని నీవు చిన్నపిల్లలా ప్రవర్తిస్తూన్నా.

ప్రేమ : ఇదిగో నేను మళ్ళీ అడుగుతున్నా ఆ పెళ్ళికూతు రెవ్వరో చెప్పు.

సురేశ్ : (తొణకకుండా నెమ్మదిగా) ఆరుమాసాల క్రితం నా దగ్గరకు ఒక అందాలరాశి వచ్చింది. ఆమె నన్ను చూచిన తొలిక్షణంలో నేనెంతో అందంగా అకర్షణీయంగా వున్నానంది. అక్కడనుంచి ఆమె దయాదాక్షిణ్యం ఏమాత్రము లేకుండా నన్ను వెంటాడింది. ఇప్పుడు నేను ఆమెచేతులో బందీని.

ప్రేమ : (నవ్వుతూ) లేదు. నువ్వేమీ బందీవికావు. నాదగ్గర

నుండి నీవు చాలా దూరంగానే కూర్చున్నావు. నేను నిన్ను నా బాహువుల్లో కూడా ఎన్నడూ బంధించలేదు. నీవు అప్పుడే బందీవైనట్లు భావిస్తున్నావు

సురేశ్ : కొంపదీసి నీవునన్ను ఇక్కడ కౌగిలించుకునేవ్‌!

ప్రేమ భయపడకు. నేను ఆపనిచేయ్యలేను.

సురేశ్ : (జాతువిశ్వంతో) ప్రేమా! తొలిరోజున నిన్ను చూడగా నేనేను నిన్ను ప్రేమించాను. కాని నా ఆశయాలు ఆవేశాలు ఎంత వరకు నిలకడగా వుంటయ్యో పరీక్షించి చూచుకోవాలనుకున్నా.

ప్రేమ : పోనీ ఇప్పటికి కుదిరిందా నిలకడ?

సురేశ్ : ఓ. నిశ్చయంగా (సొనారాగంగా) నా హృదయాన్ని నీకు అర్పిస్తున్నాను. జీవితాంతమూ నీకు విశ్వాస పాత్రంగా వుంటానని మాటయిస్తున్నాను.

(ప్రేమ అతనికి కొంచెం దగ్గరగా జరిగి అతని చేతిని తనచేతిలోకి తీసుకుంటుంది)

ప్రేమ : (అరమోడుకనులతో) ప్రపంచంలో నా వంటి సుకృతాత్మురాలులేదు.

సురేశ్ , నేను నిన్ను పచ్చిగా ప్రేమిస్తున్నాను. అబ్బ! ఇన్నాళ్ళు నుంచి నా ప్రాణాలు కొరికేశావు.

సురేశ్ : (మృదుస్వరంతో) జాన్, నేను నిజంగా ఎంతో చింతిస్తున్నాను. కాని అదంతా గతించిన చరిత్ర. ఈ క్షణంలో మనపాణిగ్రహణం అయింది పెండ్లికి ఏదోకొంత తంతు అవసరమని నేభావించనా స్త్రీపురుషులిద్దఱూ అన్యోన్యం హృదయపూర్వకంగా ప్రేమించుకొని చేసుకుంటేవాలు. నేను అలా నిలబడివుంటాను

ప్రేమ సురేశ్. నా హృదయం ప్రణయభావంతో నిండిపోయింది. నేను నా ఆనందాన్ని వ్యక్తం చెయ్యలేను.

సురేశ్ : నీతో నేను సుఖమయమైన ప్రశాంత జీవితం గడవడానికి కుతూహలపడుతూ వుంటాను.

ప్రేమ : నిశ్చయంగా మనజీవితం సుఖమయంగా వుంటుంది- విశాలి ప్రేమ మానవునకు ఉదాత్తస్థాయిని కల్పిస్తుంది. అది అతనిలో త్యాగాన్ని ఔదార్యాన్ని ఉద్దీప్తంచేస్తుంది.

సురేశ్ : మనం శక్తిపంచన లేకుండా మానవజాతికి అర్హత సేవచెయ్యడానికి యత్నిద్దాం.

ప్రేమ : తప్పక సురేశ్! ఈరోజున మన వివాహానికి సంబంధించిన ప్రతిపాదన నీనుంచి పొందాలని నాకోరిక.

సురేశ్ : అమ్మా! ఎంత తెలివిగలదానవు! కాని నీవు ఒత్తిడి మాత్రం చెయ్యలేవు. నా అంతట నేనే ప్రతిపాదించేవాణ్ణి.

ప్రేమ : అటూఇటూ తేలకుండా ద్వైధీభావంతో కాలం గడవవలసిన అవసరం తీరింది. ఇపుడు నీవు నావాడవు. నా ప్రియమైన సురేశ్‌వు.

సురేశ్ : నీవు-నీవు నా ప్రియమైన చిన్నారి ప్రేమవు.

ప్రేమ : "నిన్నొకరు ప్రేమిస్తున్నారనీ, నీకోసం తపించిపోతున్నారనీ" ఉత్కంఠతతో నీకోసం ఎదురుచూస్తున్నారనీ తెలుసుకోవడం ఎంతటి ఉజ్జ్వలమైన భావన!

సురేశ్ : ఔను. నిజంగా అదొక ఉజ్జ్వలమైన భావన! స్త్రీ పురుషుల పరస్పరాకర్షణ కేవలం శారీరక సంబంధంమీద ఆధారపడి వుంటుందని నేననుకోను. దానికంటె ఉత్కృష్టమైనదీ, ఉజ్జ్వలమైనదీ ఇంకేదో వుంటుంది.

ప్రేమ : ఔను-ఉంది. నేనిప్పుడో క్రొత్త జీవితంలో అడుగు

పెట్టగల్గుతున్నాను. అందులో నాకు ఇంకొకరి సాహచర్యం సన్నిహితత్వం లభించినట్లు భావిస్తున్నాను.

సురేశ్ : ప్రేమ మనల్ని కర్తవ్యోన్ముఖులినిగా చేస్తుంది. నేను నిన్ను కలుసుకున్నందుకు ఎంతో ఆనందిస్తున్నాను. నా వాంఛలకు ఉదాత్తత లభించిందని నేను భావిస్తున్నామ.

ప్రేమ : (నవ్వుతూ) నీవు నన్నిప్పుడు హృదయపూర్వకంగా ప్రేమిస్తున్నావని నా విశ్వాసం. (అటూఇటూ చూచి) అందఱూ వెళ్ళిపోయినట్లున్నారే. ఇక్కడ మనం ఎన్నో యుగాల నుంచి వున్నట్లుంది.

సురేశ్ ; ఔను. మఱి మనం ఈలోకంలో వుంటేకదా: మఱో లోకంలో ఎక్కడో వున్నామయ్యే.

## రెండోఅంకం - మొదటిదృశ్యం

కొన్నిరోజుల అనంతరం

పారిశ్రామికవేత్త శివలాల్‌కుమార్తె ఇరవైమూడో జన్మదినోత్సవ సందర్భంగా శివలాల్ ఇంట్లో గార్డెనపార్టీ, శావ్యసంగీతం శ్రవణను భగంగా వినబడుతూ వుంటుంది. శివలాల్ కార్యదర్శి సురేశ్ అతిధులను ఆహ్వానించడంలో నిమగ్నుడై వున్నాడు. పట్టణంలోని నాగరికులందఱూ అక్కడే వున్నారు. స్వచ్ఛమైన తెల్లని టోపీలు ధరించిన పెద్దలుకూడ కొద్దిమంది వున్నారు.

చిత్ర విచిత్ర దుస్తులు ధరించి స్త్రీలు అటూయిటూ హడావిడిగా తిరుగుతున్నారు. కొంతమంది ఒళ్ళంతా కనబడేటట్లు సన్నని సిల్కుచీర్లు కట్టుకున్నారు. కొందరు పంజాబీ పద్ధతి దుస్తుల్లో వున్నారు. అక్కడా అక్కడా పాశ్చాత్య రీతిలో వస్త్రాలంకరణ చేసుకుని వచ్చినవార్లు కొందరున్నారు. మఱి కొందఱు ధినమెడలతో వచ్చారు.నైష్టికులకు అదృశ్యం

దున్సహంగా వుంది. ఇక కేశాలంకరణాలు ప్రాశ్య ప్రాశ్చాత్య రీతుల్లో ఎన్నెన్నయ్యో చెప్పడం సాధ్యంకాదు. ఏమైనా మొత్తంమీద అది అద్భుత దృశ్యం. గార్డెన్‌లో లేబిల్సు నిలువుగా అడ్డంగా వేశారు. వాటి పైన చక్కని గుడ్డ పరచారు. వాటిమీద పళ్లాల్లో స్వాదిష్ట పదార్థాలు. ఎన్నో అమర్చారు. ఒక టేబిల్ కొసను శివలాల్ నిల్చొని వున్నాడు. అతని చుట్టూ అతని అభిమానులెందరో వున్నారు. అతను ఎత్తుగా అందంగా బట్టతలతో ఎంతో ఆకర్షణీయంగా వున్నాడు. అతనికి యాభై సంవత్సరా లుంటాయి. కాని చురుగ్గా బలిష్ఠంగా వుంటాడు. అతనికి భార్యలేదు. ధనకాంక్ష, అధికారకాంక్ష ఎక్కువ. అతనికి అపార సంపత్తి వుందని ప్రతీతి. అతణ్ణి అందరూ కోటీశ్వరుడంటారు.

అతని ప్రక్కన అతని కుమార్తె శోభ నిలబడి వుంది. ఆమె పలచగా కోమలంగా వుంటుంది. ఆమె జుట్టు పాశ్చాత్యరీతిలో కత్తిరించు కుని వుంది. ఎత్తుమడమల చెప్పులు తొడుక్కొని వుండడంచేత ఆమె కొంచెం పొడగరిగా కనబడుతుంది. ఆమె నడుము సన్నగా వుంటుంది. చేతులు నాజూగ్గా వుంటాయి. ముక్కు పొడవుగా కొనతేలి వుంటుంది. పెదవులు అందంగా తీర్చినట్లుంటాయి. ఆమె ప్రక్కగా ఆమె స్నేహితు రాలు ఆశ, ఉంది. ఆశ సరదాగావుండే పిల్ల కాని ఆమెకు దర్పమెక్కువ. ఎప్పుడూ వాగుతూ వుంటుంది. కాని ప్రకృతి ఆమెపట్ల నిర్దయంగా వుందనే చెప్పాలి. ఆమె ముఖం అందంగా వుండదు. అయినా ఆమె బుగ్గలకూ పెదవులకూ ఎఱ్ఱ రంగు వేసుకుని అలోటు ఏమీ కబడకుండా చూచుకుంటుంది.

ఆహూతుల్లో మఱో ఇద్దఱు ప్రముఖులున్నారు. రవీందర్ మనో హర్, రవీందర్‌కు ముప్పై ఏళ్ళుంటాయి. అతను ధనవంతుడు. పెట్టుబడి దారుల కోవకు చెందినవాడు. అనాకారి మాత్రంకాదు. ఇక మనోహర్ వున్నాడంటే ఇక ఊరంతా అతనిదే. అతనికి ఉద్యోగం సద్యోగం ఏమీ లేదు. అతని వయసు ముప్ఫయిదాటుతుంది. అప్పుడే బట్టతల వచ్చేసింది.

అతనిది పరువు ప్రతిష్ఠలుగల మధ్యతరగతి కుటుంబం. కాని అతను ధనవంతుడు కాదు. అంచేత ఆ పారిశ్రామికునికి ఆ పెట్టుబడిదారుని భక్తిపూర్వకంగా సేవిస్తూ ఆశ్రయించుకుని వుండడమే అతని పరమ లక్ష్యం.

లాల్ : నా అందాల శోభా! ఇలానీకింకా ఎన్నో జన్మదినోత్స వాలు తిరిగి తిరిగి రావాలని నాసుభాకాంక్ష.

రవీందర్ · శోభా! నీకు అదృష్టంమీద అదృష్టం కలిసిరావాలని నాఅభిలాష.

మనోహర్ : నీకు నాజన్మదిన శుభాభివందనాలు.

శోభ : మీశుభాకాంక్షలకు మీకందరికీ నాధన్యవాదాలు. నాకు మహానందంగా వుంది.

లాల్ : (తీవిగా హుందాగా) రవీందర్! పార్టీఎలావుంది. ఏర్పా ట్లన్నీ సంతృప్తికరంగా వున్నాయా?

రవీందర్ : -సంతృప్తికరమా! అంతకు మించేవున్నాయి.

మనోహర్ : నేను నాజీవితంలో ఇంతవరకు ఇంతఅద్భుత మైన పార్టీచూడలేదు. సంఘంలోవుండే ప్రముఖులంతా ఇలా ఇక్కడకలి యడం అద్భుతం అమోఘం!

లాల్ : ఈ ఖ్యాతి అంతా మాకార్యదర్శికి దక్కాలి. ఈ ఏర్పాట్లుచెయ్యటానికి అతను రెండువారాలుగా సతమతమౌతున్నాడు.

రవీందర్ : అతను ఏదిచేసినా మనఃపూర్వకంగా చేస్తాడు.

లాల్ : ఔను అదుగో, అతనిపంక చూడు రకరకాల వ్యక్తులతో అతనెంత సౌజన్యంతో సభ్యతతో వ్యవహరిస్తున్నాడో!

(అతిథుల అవసరాలను పరామర్శిస్తు విరామం లేకుండా అవైపున అటూ, ఇటూ తిరుగుతున్న మరేశ్‌ను చూపిస్తాడు.)

లాల్ : (అతని పొగడ్తకు ఉబ్బిపోయి) ఔను, నిజం. నిజం. అయినా అతనిలో కొంత వ్యక్తిత్వము స్వయం ప్రతిభా కూడా వుండాలికదా!

(శోభా,ఆశా ఒకరికొకరు ఏవోచెవిలో చెప్పు కుంటారు)

శోభ : ఆశా, ఈ జన్మదినోత్సవాన్ని సురేశ్ నిర్వహించిన తీరు నాకు ఎంతో నచ్చింది.

ఆశ : నీవంటి సుందరాంగికి ఈమాత్రపుసేవ ఒకలెక్కా!

శోభా! నీ సౌందర్యం నిరుపమానం. సురేశ్ నిన్ను....

శోభ : (ఆమెనువారించి) అవ్యక్తంగా మాట్లాడకు. ఆశా! అటు చూడు సురేశ్ ప్రక్క ఆ అమ్మాయి ఎవ్వరో ఎంత అందంగావుందో?

ఆశ ; ఆమె ప్రేమ. అతనిస్నేహితురాలు.

శోభ : (ఆశ్చర్యపడి) అతని స్నేహితురాలా! అంటే అతను ఆమెను ప్రేమిస్తున్నాడనా నీవుహ?

ఆశ : నేనలాభావించలేదు. కాని కొన్ని నెలలుగా ఆమె అతని వెంట పడటం నేను కళ్ళారాచూస్తున్నాను.

(కొన్నిస్వాదు పదార్థాలు తీసుకుని ఇద్దఱూ నెమ్మదిగా సావకాశంగా తింటూవుంటారు)

లాల్ : శోభా! ఏవోతీసికొన్ని తీసుకో! రవీందర్! సిగ్గుపడకు మనోహర్! మాకుకొంచెంతే అందుకుంటు.

(మనోహర్ బల్లమీదవాలి నాలుగు కప్పులలో వారందరికీ అందిస్తాడు)

మనోహర్ : నాకు టీ అంటే వల్లమాలినప్రేమ. ఎందుకో కాఫీ అంటేగిట్టదు. అదిచేదుగా వుంటుంది

లాల్ : నేనుకాఫీ తీసుకొనటానికె సందేహించను. కాని ఎప్పుడో ఒక్కొక్కసారి మార్పుకోసం........

శోభా : దక్షిణదేశంలో కాఫీ వాడకం ఎక్కువా.

ఆశ : ఇక్కడ అందరికీ టీ సామాన్య పానీయం.

(కొంచెందూరంలో లాల్ హఠాత్తుగా ఒక పరిచిత వ్యక్తిని చూస్తాడు)

లాల్ : రవీందర్! అదిగో అక్కడున్న ఆమెనుచూడు, ఆమె మిసెస్ ప్రతిమ, అంతటి సౌహార్ద్యము, సౌందర్యము గల యువతిని నేనింత వరకు చూడలేదు. నేనువెళ్ళి ఆమెను పలకరించి రావాలి, క్షమించు.

(అతను వెళ్ళిపోతాడు)

ఆశ : (రవీందర్‌తో) ఈరాత్రినృత్య ప్రదర్శన వుంది.

రవీందర్ : శాస్త్రీయ నృత్యమా?

ఆశ : ఔను. శాస్త్రీయ నృత్యమే నర్తకి చాలా పేరు ప్రఖ్యాతులు కలది.

శాస్త్రీయ నాట్యంలో ఆమె అందెవేసిన చేయి. నీకు చూడాలని కుతూహలంగా వుందా?

రవీందర్ : (సంతోషంతో) ప్రత్యేకించి అంత ఆసక్తి ఏమీ లేదనుకో! కాని మీవంటి జవరాండ్ర కోర్కె కాదనమే కదా!

ఆశ : ధన్యవాదాలు. మీరలా అంటుంటే వినడానికి ఆనందిస్తున్నాను.

రవీందర్ : సహజంగా నాకంత స్త్రీ వ్యామోహం లేదని నీకు తెలుసు. కాని ఎందుకనో నా ఆశయాలకు అనుగుణమైన ఉత్తమగుణాలు గల యువతిని నీలో నేను చూడగలుగుతున్నాను. వస్త్రాలంకరణలో నీవు చూపించే అభిరుచి వివేచనా అద్భుతంగా వుంటుంది.

ఆశ : నీవు మాట్లాడేతీరు ఎదుటివాళ్ళను మంత్రముగ్ధుల్నిచేసి వేస్తుంది. అలాంటి ఉపజ్ఞ ఏ కొద్దిమందికో వుంటుంది. కాని వారికి ఎగసి పాటెక్కువ. అటువంటివాళ్ళను చూస్తే నాకు మంట. నీవంటి వాళ్లు అరుదుగా వుంటారు.

రవీందర్ : నీకు నా అభివందనాలు.

ఆశ : కొంతమంది పేలవంగా విస్పారంగా ఎందుకు మాట్లాడతారో నాకు అర్థంకాదు. అటువంటివారి సాంగత్యంలోనేను వుండవలసి వచ్చినపుడు నన్ను నేను నిందించుకుంటాను. కాని నీ సంగతి అలాకాదు. ఎంతో ఉల్లాసంగా వుంటావు.

రవీందర్ : ఆశా! నా ప్రియమైన ఆశా! నీవెంతో అందంగా ఆకర్షణీయంగా వుంటావు నిజంగా నేను నిన్నెంతో ప్రేమిస్తున్నాను.

ఆశ : (సంతోషంతో ముఖం ఇంతచేసుకుంటూ) అమాటవినడానికి నేనెంతో ఆనందిస్తున్నాను.

(శివలాల్ మిసెస్ ప్రతిమతోనూ, సురేశ్‌తోనూ మాట్లాడతాడు. ప్రతిమ లావుగా బొద్దుగా వుంటుంది వయసు నలభై లోపుంటుంది. ఆమె వితంతువు. అయినా ఆమెపై మోజు పెంచుకుని ఆమె వెంటపడేవాళ్లు ఇంకా కొంతమంది లేకపోలేదు. ఆమె ధనవంతురాలు. అదే ఆమెకు సంతృప్తి.)

లాల్ : హల్లో ప్రతిమా! మీరు వచ్చారు. చాలా సంతోషం. సురేశ్, నేను నిన్నుచూచి గర్విస్తున్నాను. నీ ఏర్పాట్లన్నీ అమోఘంగా వున్నాయి.

సురేశ్ : మీకు నా ధన్యవాదాలు. ఇంకా కొందరి అవసరాలు చూడవలసి వుంది. వెళ్లిరానా?

లాల్ : తప్పక వెళ్లు. ప్రతిమ మంచీ మర్యాదా నేను చూస్తూ వుంటాను.

(సురేశ్ వెళ్ళిపోతాడు)

ప్రతిమా: రా. మనం అక్కడకు వెళ్ళి శోభావాళ్లను కలుద్దాం.

(అతను మిసెస్ ప్రతిమను శోభ దగ్గరకు తీసుకునిపోతాడు)

శోభా: ఈమె ప్రతిమ. నా స్నేహితురాలు. ఆశా: ప్రతిమను కలుసుకో. ప్రతిమా: వీరు నామిత్రులు రవీందర్, మనోహర్

(వారు ఆమెకు నమస్కరిస్తారు)

ప్రతిమా: నీకు ఈపార్టీ నచ్చిందనుకుంటాను.

ప్రతిమ : ఓ: పార్టీ అమృతంగా జరిగింది.

మనోహర్ : లాల్ వంటి శ్రీమంతుడు ఇవ్వడమూ-అందులో మీవంటి మహిళామణులు అభిమానంతో వచ్చి పాల్గొనడమూ-అద్భుతంగ కాక ఇంకెలా వుంటుంది?

ప్రతిమ : (అతని వంక సానురాగంగా చూస్తు) మిమ్మల్ని నేనొక మనోరంజకమైన వ్యక్తిగా భావిస్తున్నాను.

మనోహర్ : (పూర్వం యోధులుచేసే అపూర్వపద్ధతిలో సాగి నమస్కరించి) మేడమ్: ధన్యవాదాలు మీకు నా కృతజ్ఞత.

లాల్ : (నవ్వుతూ) ప్రతిమా: మనోహర్ చాలా స్నేహశీ అతను అందరికీ మిత్రుడే. ఎవరిని కలుసుకున్నా నవ్వుతూ పలకరిస్తా

ప్రతిమ : (లాల్‌తో) అతణ్ణి కలుసుకున్నందుకు నాకు సం షంగా వుంది.

(మనోహర్‌తో) కాలక్రమంలో మన పరిచయం మరింత వృ ద్ధిచెందాలని నా ఆశయం.

మనోహర్ : తప్పక మిమ్మల్ని సేవించడానికి నేనెప్పుడూ సంసిద్ధంగా వుంటాను.

ప్రతిమ : నీవంటి చొరవ చురుకుతనమూ గల యువకుణ్ణి నేనింతవరకు చూడలేదు.

(అవతలవైపున సురేశ్, రమేశ్, ప్రేమా, రేఖా కలిసి ఉల్లాసంగా మాట్లాడుకుంటూ వుంటారు)

రమేశ్ : (యాదాలాపంగా) సురేశ్ ఇక నీవు వెళ్ళి నీ యంమనిని కలుసుకోరాదూ! అక్కడ నీకింతకంటె మంచి సాంగత్యం లభిస్తుంది.

సురేశ్ : నాకిక్కడ ఏమితక్కువైందని- ఆ గుంపులో జేరటం నా అభిమతం కాదు.

రమేశ్ : ఇదుగో! నే చెప్తున్నాను విను. శోభ నిన్ను నిశితంగా చూస్తోంది. బహుశా ఆమె కన్ను నీమీద పడ్డదని నా అనుమానం.

సురేశ్ : అవ్యక్తంగా మాట్లాడకు.

రేఖ : ఈరోజు శోభ ఎంతో అందంగా వుంది.

ప్రేమ : అది సహజం. ఆమె శ్రీమంతుని కూతురు. అలంకరణ కళలో ఆరితేరిన వారంతా ఆమె "కో" అంటే చాలు పరుగెత్తుకు వస్తారు.

రేఖ : కాని కొంత సహజ సౌందర్యం కూడా ఉండాలికదా!

ప్రేమ : కాని కృత్రిమత్వం సహజంలో వున్న చాలవాటిని కప్పిపుచ్చుతుంది.

(ప్రతిమా, మనోహర్ ఏదో ఎడతెగని సంభాషణలో నిమగ్నులై వుంటారు)

ప్రతిమ : మనం కలుసుకున్నందుకు నాకు సంతోషంగా వుంది. జీవితం అదో తమాషా బొత్తిగా పరిచయంలేని వ్యక్తులుకూడా ఇట్టేకలుసుకుంటూ వుంటారు.

మనోహర్ : బహుశా మన జన్మానుబంధం అనుకుంట మిమ్మల్ని చూసిన క్షణంలోనే మీరంటే నాకు ఏమిటో అమితానురాగం ముంచుకొచ్చేసింది,

ప్రతిమ : నాకూ అలాటి అనుభూతే కలిగింది.

మనోహర్ . బహుశా మన ఈ అనూహ్య సమావేశానికి విధి కారణం అని నావూహ.

ప్రతిమ ; జీవితంలో నీకేమీ బాదరబందీలు లేపనుకుంటాను.

మనోహర్ : ఏమిలేవు. నేను సర్వ స్వతంత్రుణ్ణి.

ప్రతిమ . అయితే ఇద్దఱిపనీ సులభమే నీవు నా ఎస్టేటు యజమానిలాగా నావద్దనే వుండవచ్చు

మనోహర్ : మీదయ మీరే యిక నాపోషకులు. నేను విధేయ సేవకుణ్ణి.

(అతిధులతో మాట్లాడుతూ అటూఇటూ తిరుగుతూన్న లాల్ తిరిగి శోభవాళ్ళ దగ్గరకు వస్తాడు)

శోభ : డాడీ: మనం లోపలికి వెళదాం. నేను అలసిపోయాను.

లాల్ : (అనురాగంతో) అలాగే తల్లీ వెళ్ళిపోదాం

(లాల్ శోభ చేతిని తనచేతితో పట్టుకుని అక్కడనుండి వెళ్ళిపోతాడు)

రవీందర్ · (శోభనమెచ్చు కుంటూ) ఎంత అందమైనపిల్ల

ఆశ . (అతనివంక తీవ్రంగా చూస్తు) నీవు నన్ను మరచిపోలేదను కుంటా.

రవీందర్ : (సంభాళించుకొని) అబ్బే, నిన్ను మరచిపోవడమా? ఆశా, నేను నిన్ను ప్రాణాధికంగా ప్రేమిస్తున్నాను. ఆశా! నిన్నుఎలా మరచి పోగలననుకున్నావు మనం వెళ్దాం పద.

(రవీందర్ ఆశా అక్కడనుండి కదలి వెళ్ళిపోతారు.)

మనోహర్ : మేడమ్, మనం వెళ్దామా?

ప్రతిమ . ఓ. వెళ్లిపోదాం.

(వాళ్ళిద్దఱూ అక్కడనుండి ఉల్లాసంగా వెళ్ళిపోతారు. అక్కడ సమావిష్టులైన వారందఱూ నెమ్మది నెమ్మదిగా విడిపోతారు. పార్టీవిజయవంత మైంది. అందరూ వెళ్ళిపోయేదాకా వుండి సురేశ్ కూడ చివరికి నిర్గమిస్తాడు)

## రెండో అంకం-రెండో దృశ్యం

[గార్డెన్ పార్టీ అయిపోయిన కొన్నాళ్ళకు :-శోభ డ్రాయింగ్ రూమ్, ఆరూమ్‌కు సంబంధించిన ప్రతిదీ విలాసమయంగా భోగపరాయణంగా విలువైన సామగ్రితో వుంటుంది. అది చక్కగా అలంకరింపబడి వుంది కవాటాలకు, కిటికీలకు చిత్ర విచిత్రాలంకరణాలతో మనోజ్ఞంగా వున్న తెరలు అమర్చబడి వున్నాయి. నేలమీద అంతటా దట్టమైన తివాచీ పరచబడివుంది శోభ సుకుమారంగా సోఫాను అనుకునికూర్చునివుంది. ఆమె ఎవరికోసమో నిరీక్షిస్తున్నట్లుంది. ఆమె పరధ్యానంగా ఆ కోమల భంగిమలో ఆమె ఎంతో ఆకర్షణీయంగావుంది. ఆమె పయోధరాలు ఆమె ఉచ్ఛ్వాశించినపుడు ఉబ్బుతూ నిశ్వాశించినపుడు పడిపోతున్నాయి. ఆకదలికలలో వాటి వంపు సొంపులు మనోహరంగా ప్రదర్శితమౌతున్నాయి. సురేశ్ తలుపు నెమ్మదిగా తట్టి లోనికి ప్రవేశిస్తాడు. ఆమె నిశ్చలంగా వుంటుంది. కాని అతని వంక సానురాగంగా మాత్రం చూస్తుంది.]

శోభా : సురేశ్. కూర్చో.

(సురేశ్ దగ్గరున్న ఒకమంచంమీద కూర్చుంటాడు. అక్కడి పరిస్థితి అంతా ఆతనికి అయోమయంగా వుంది. కొంతకలవరపడతాడు. శోభ అతని వంక తదేకదృష్టితోచూస్తూ నవ్వుతుంది సురేశ్ మరింత తబ్బిబ్బయిపోతాడు)

సురేశ్ జీవితం ఎలావుంది?

సురేశ్ : జీవితానికేం, బాగానేవుంది. కాని మార్పేముంటుంది? ఏదో అలాగే లాక్కొస్తువుంటాం.

శోభ : నీవంత ఉల్లాసంగా లేనట్లున్నావే! ఎందుకని?

సురేశ్ : ఏమిలేదు.-(కొంచెంసేపుఆగి) మీ స్నేహితురాలు ఆశ మిమ్మల్ని చూడమని అన్నదే!

శోభ : (నవ్వుతూ) ఔను నిజమే, నేనునిన్ను చూడాలని కుతూహలపడ్డాను. నాజన్మదినంనాడు పార్టీకి నీవుచేసిన అద్భుత కృషికి నిన్ను స్వయంగా అభినందించాలని ఆకాంక్షించాను. సురేశ్! నీకునాహార్దికధన్యవాదాలు.

సురేశ్ : (నవ్వుతూ) అదినావిధి. నన్ను అభినందించ వలసిన అవసరంలేదు. నేను అదంతా ఊరికేచేయలేదుగదా! జీతభత్యాలు తీసుకుంటూ మీఉద్యోగంలో——

శోభా : సురేశ్! డబ్బుకోసమే నీవిదంతా చేశావంటే నేను నమ్మను.

సురేశ్ : అదినిజం. మీరంటేనాకు ప్రేమాభిమానాలు కూడాలేకపోలేదు. అంచేతనే అంత శ్రమపడి ఆఉత్సవాన్ని విజయవంతం చెయ్యాలని యత్నించాను.

శోభ : (కృతజ్ఞతాభావంతో) చాలాసంతోషం ఆమాటవినడానికి ఎంతో హర్షిస్తున్నాను. నాపట్లనీకు ప్రేమాభిమానాలున్నాయంటే నేను

గౌరవింపబడ్డట్టే భావిస్తాను, ఆరోజు అనుక్షణం నేనునిన్ను నిశితంగా పరీక్షిస్తునే ఉన్నాను. ఆత్మవిశ్వాసంతో నీవు వ్యవహరించటం నాకెంతో నచ్చింది.....డాడ్ నిన్నుచూచిగర్విస్తున్నాడు. నేనూ,అలాగే,

సురేశ్ : మీరునన్నుఆకాశానికిఎత్తి,లేనిభారం నామీదమోపుతున్నారు.

శోభ : (ఉపాయంగా) సురేశ్, నీప్రక్క నేనో అందమైన అమ్మాయిని చూచాను. నీ వామెనుఏమీ——

సురేశ్ ; (నవ్వుతూ) ఆమెప్రేమ. నాస్నేహితురాలు.

శోభా : స్నేహితురాలు మాత్రమేనా!........

సురేశ్ : ఔను, అంతే....

శోభా : (అతనివంక అనురాగంతో చూస్తు) ధనికస్త్రీ ఎవరైనా నిన్ను పరించి నీకు భార్యగా వుంటానంటే నీకుఇష్టమేనా?

సురేశ్ ; భార్యగానా! నాకు అటువంటి ఆలోచనే ఎప్పుడూ రాలేదు. స్త్రీలను గుఱించి తల బద్దలు కొట్టుకొనేందుకు అంత తీరికలేదు,

శోభ ; (కొంటెగాచూస్తు) మహాయోగివైనట్లు మాట్లాడకు.

సురేశ్ , లేదు. నేనుయోగిని కాదు. కాని జీవితం అంటే నాకో ప్రత్యేకమైన దృక్పథంవుంది. ఏదోఒకవిశిష్ట ప్రయోజనం కోసమే భగవంతుడు మనల్నిసృష్టిస్తాడు. ఆప్రయోజనాన్ని మనం సాధించాలి. జీవితాన్ని ఒకతిరునాళ్ళగా లేక ఆటవిడుపుగా నేను భావించను. మహత్వాకాంక్షతో గూడిన జీవితమే జీవితం. నాను కావలసింది అదే.

శోభా ; అయితే ఏమిటీ నీఆకాంక్ష?

సురేశ్ ; దానికి సమాధానం చెప్పడం సులభంకాదు. జీవితం ఎన్నోచిక్కులతో కూడుకునివున్న ప్రహేళిక లాంటిది. ముందుదాన్ని నేను

అర్థంచేసుకోవాలి. తర్వాత ఇతరులకు వ్యాఖ్యానించిచెప్పాలి. చాలా మందికి జీవితం జూదం. కొందరికి శాపగ్రస్తమైన విధినిర్ణయం. మరికొందరు జీవితాన్ని అంధప్రాయంగా అనాలోచితంగా స్వీకరిస్తారు. కాని నేనుమాత్రం సౌందర్యం, ప్రేమ, న్యాయం వీటిమీద జీవితం ఆధారపడి వుంటుందని భావిస్తున్నాను. ఇంకో విధంగా చెప్పాలంటే ప్రబలమైన ఈశక్తి త్రయం యొక్క కలయిక వల్లనే మానవుడు సమతాబుద్ధితో ధర్మసమ్మతంగా వుండగలుగుతాడు.

శోభ : అన్యాయం, అనాకారితనం, అసూయ—ఈ మూడూ మనిషిని కుదిపివేసే ప్రతికూల శక్తులు. వీటిని నీవెలా అన్వయిస్తావు?

సురేశ్ : నిజం చెప్పాలంటే అటువంటి వ్యతిరేక శక్తులంటూ అసలుఏవీలేనేలేవు, సత్యం-శివం, సుందరం—వీటి విచ్ఛిన్నత్వమే అప్రతికూల శక్తులకు దారితీసి దోహదం చేస్తాయి. ఇవి ప్రత్యేక పరిస్థితులను బట్టి తలెత్తేవే కాని మానవుని సహజ ప్రకృతిలో భాగంమాత్రం కావు. వంశక్రమగతమైన అతని ఉదాత్త సంస్కృతి మలినమై ఒక్కసారి పరిసరాల ఎరలో చిక్కుకుని పోయిందంటే పోయిందన్నమాటే. కాని ఎప్పటికైనా అతని నైసర్గిక లక్షణం తిరిగి వ్యక్తంకాక తప్పదు. ఎందుకంటే ఏవో విశేషపరిస్థితుల్లో మానవుడు చేసేతప్పులు అతణ్ణిఎప్పుడూ శాసించవు. అంచేతనే అపరాధి పట్టుబడకుండా ఒకవేళ యీ నిర్ణయంనుండి తప్పించుకున్నా ఆత్మహత్యకు పాల్పడతాడు. అతనిలో సజీవంగావున్న న్యాయబుద్ధికి అది తార్కాణం.

శోభ : ఈ ప్రపంచంలో న్యాయం అంటూ ఒకటుందని నీవనుకుంటున్నావా? ప్రాపంచిక రీతులు నాకంతగా తెలియవు. కాని న్యాయం ఎక్కడుందని కొందరు అంటూవుండడంమాత్రం విన్నాను.

సురేశ్ : ఔను. నిజమే మానవులు అన్యాయాన్ని గూర్చి తరుచూ మాట్లాడుతూవుంటారు. అదీఒకసార్వజనీనమైన భ్రాంతి అనే భావన. మనంచేసే ప్రతీకర్మకు మూల్యం చెల్లించాల్సిందే. ఎవ్వరూ

యథేచ్ఛగా తప్పించుకు తిరగటానికిలేదు. ముందో వెనకో విధిగా అనుభవించక తప్పదు. నిరాశా నిస్పృహల వల్లనో, అసహన భావంతోనో ఈ గుడ్డి ప్రపంచంలో న్యాయం లేదని తీవ్రంగా విమర్శిస్తాం. కాని నిన్ను వంచించిన వాడుతప్పక ఎప్పుడో తానువంచింప బడతాడు. కాబట్టి మనకు జీవితంలో తటస్థించే ఓటమినిగాని వంచననుగాని ఆధ్యాత్మిక దృష్టిలో అంగీకరించడమే ఉత్తమపద్ధతి. ఎందుకంటే నిన్ను వంచించినవాడు కూడా అపాయానికి లోనుకాకుండా సుఖంగా వుండలేడు.

శోభ : నీవుచెప్పింది వాస్తవమే. కాని అందరికీ అంతసహనం వుండదు. కాని అదివీరోచితమైన త్యాగమని నేనంటాను.

సురేశ్ : అందులో త్యాగం అంటూఏమీలేదు జీవిత సమస్యల్ని అర్థంచేసుకొనడంలో మనం అనుసరించే ఆరోగ్య ప్రదమైన తార్కిక పద్ధతి మాత్రమే.

శోభ : (అనురాగంతో) సురేశ్, ఇతరులకు నీకు ఎక్కడా సామ్యం లేదు. ఎవరితో నైనా నాకు పరిచయం ఏర్పడిందంటే నాశారీరిక సౌందర్యాన్ని గూర్చి తప్పితే వారికి అన్యాలోచనలు ఏవీవుండవు. వాళ్ళతోనేను విసిగివేసారిపోయాను నేనునీకు అంతే వాసిని కావాలని కుతూహల పడుతున్నాను.

సురేశ్ : (సరదాగా) దానికేం, ఇప్పుడైనా మించిపోయింది ఏమీలేదు.

శోభ : (ఉల్లాసంతో) అంటే ఇప్పుడైనా సరే నన్ను నీ శిష్యురాలినిగా నీవు అంగీకరిస్తావన్నమాట. ఎంతఅద్భుతం ? జీవితాన్ని గూర్చి నీవుమాట్లాడినప్పుడు నేను భౌతికమైన అస్తిత్వం నుండి దివ్యస్థితికి నాకు తెలియకుండానే పురోగమించినట్లు అనుభూతి కలిగింది. (ఆవేశంతో) మనుష్యులెంత మూర్ఖులు! స్త్రీలను వారి ఆనందం కోసం ఆటవస్తువులుగా

భగవంతుడు సృష్టించాడనే తప్ప మరో దృష్టితో చూడలేరు. స్త్రీలను భోగ్యవస్తులుగా భావించడం అవమానకరంకాదూ? అదీనంతసేపు ఆడి కోపం వచ్చినపుడు పసిపిల్లవాడు బొమ్మలను గిరాటువేసినట్లు మీరుకూడా అనుభవించినంతవరకూ అనుభవించి స్త్రీలను ఇట్టే విసర్జించివేస్తారు.

సురేశ్ : (నవ్వుతూ) నీ ఆశయం నా కర్థమైంది. భౌతిక బంధాల నుంచి విముక్తి పొందిన జ్ఞానివిలాగా గోచరిస్తున్నావు నీవు.

శోభ : సురేశ్! నేను నిన్ను ప్రేమిస్తున్నానని నీవెన్నడైనా వూహించావా? (అతని వంక ఆశతో ఆవేశంతో చూస్తుంది)

సురేశ్ : (నిశ్చలంగా) లేదు. అది సాధ్యమని నేనెన్నడు వూహించలేదు.

శోభ : (కొంచెం దిగాలుపడి) ఎందుకని? అలా ఎందుకంటున్నావు? నేను అందగత్తెను కానా? నీకు తగినదాన్ని కాదా?

సురేశ్ : లేదు. లేదు. నా ఆశయం అదికాదు. నీ అందచందాలు నాకుతెలియనివికావు. కాని నీవో శ్రీమంతుని కుమార్తెవు. అంచేత నిన్ను కాంక్షించి నీకు పాదాక్రాంతులయ్యేవాళ్లు ఎందరో వుంటారు.

శోభ : (కొంత సంతోషించినట్లయి) అది నిజమే. కాని వాళ్లెవరూ నాలో అంతర్నిహితంగా వున్న ప్రణయ భావాలను స్పందింపజేయలేక పోయారు. వాళ్లంటే నాకు ఈషణ్మాత్రం కూడా ఆదరభావం లేదు. వారి పొగడ్తలకు నేను ఉబ్బిపోయి ఆనంద తన్మయం చెందినమాట కాదనను. వాళ్లు నావెంటపడుతూ వుంటే నిజంగానే గర్వపడేదాన్ని. అంతేకాని వారినెవ్వరిని గూర్చి నేనంతగా పట్టించుకోలేదు. అంతమంది నాపై మోజు పెంచుకుంటున్నారంటే నాలో స్త్రీ సహజమైన దంభమూ దర్పమూ పరిపుష్టమయ్యేవి. కాని నీలాంటివ్యక్తిని నేనింతవరకు కలుసుకోనైనా కలుసుకోలేదు.

సురేశ్ : (సఖ్యంగా వుండాలని యత్నిస్తూ) శోభా! నీకు నాపై ఎంత దయా దాక్షిణ్యమో!

శోభ : నీవు కూడా నామీద అలాగే దయా దాక్షిణ్యం చూపించ గలవా?

సురేశ్ : (ఆమెవంక సందేహాస్పదంగా చూస్తూ) తప్పక. కాని నీవునన్ను అలా ప్రశ్నించడానికి హేతువు? నీకు నా సేవలందియ్య డానికి నేనెప్పుడూ సిద్ధమే.

శోభ ; నేను నిన్ను ధనవంతునిగా చేస్తాననుకో....

సురేశ్ : నాకు ధనాశలేదు. దేశం అంతా దారిద్ర్యంలో మునిగి తేలుతున్నప్పుడు నేను ధనవంతుణ్ణి కావాలనే అభిలాష నాకులేదు.

శోభ : సిరి వస్తూంటే మోకాలు అడ్డుపెట్టడం వివేకంగల పని అనే భావిస్తున్నావా నీవు? ఆర్థిక వ్యత్యాసాలను సరిదిద్దడానికి ఉత్తమ మార్గం పేదలను ధనికులనుగా చెయ్యడం కాని ధనికులను పేదలుగా మార్చడం కాదు.

సురేశ్ . అది నిజమే. కాని ఎందుచేతనో నేను ధనానికి ఆశక్తి తుణ్ణి కాలేను.

శోభ : సురేశ్! నిన్ను ఇక్కడ చాలాసేపు కూర్చోపెట్టా ననుకుంటా.

(మౌనంగా వుంటుంది)

సురేశ్ ; ఔను. శోభా! నేను నీకు చేయదగ్గది ఏమైనా వుంటే చెప్పు. హర్షంగా చేస్తాను.

శోభ ; (కొంచెం సిగ్గుపడుతూ మెల్లగా) నేను నిన్ను....
(హఠాత్తుగా ఆగిపోతుంది)

సురేశ్ : (అమెవంక కంగారుగా చూస్తాడు) ఊం. చెప్పండి ఆగారెందుకు?

శోభ : (ధైర్యం పుంజుకొని) నేను నిన్ను వివాహమాడాలనుకుంటున్నాను.

సురేశ్ : (తెల్లబోయి) శోభా! అది విన్నందుకు నాకు గౌరవ కారణమే. కాని....

శోభ : (చేసైగతో) దయయుంచి నిరాకరించవద్దు.

సురేశ్ : ఈ విషయంలో నేను నిన్ను సంతోషపెట్టలేనని నా భయం. నేను ఇదివరకే....

శోభ : (అడ్డు పచ్చి) నాకు తెలుసు. నీవు ప్రేమను పెండ్లి చేసుకోవాలనుకుంటున్నావని. కాని నేను నిన్ను ప్రేమించినంత గాఢంగా ఇంకెవ్వరూ ప్రేమించలేరు. మావద్గర నీవు రెండేండ్లుగా వున్నావు ఇన్నాళ్ళనుంచీ నేను నీమీద ప్రేమ పెంచుకుంటూనే వున్నాను. క్రిందటి రోజున నీవు ప్రేమా కలిసి వుండడం చూచి ఇక నీకు నాహృదయం విప్పి చెప్పడం అవసరమని నిర్ణయించుకున్నాను. ఈ విషయం డాడీకు చెబితే మండిపడిపోతాడు. కాని నాకేమీ భీతిలేదు. ఏది ఏమైనా నేను నిన్ను పెండ్లి చేసుకోవడమా? లేక ఆజన్మాంతం అవివాహితగా వుండిపోవడమో? ఇదే నా నిర్ణయం.

సురేశ్ : శోభా, నీవు ఆవేశంలో వున్నావు. ఇది ఒక తాత్కాలిక భ్రాంతి. అది తొందరలో తొలగిపోతుంది.

శోభ : (కోపంతో) సురేశ్! నీవు నన్ను నా ప్రేమను తిరస్కరించకు. ధనికులంటే నీకు ఆదరభావం లేదని నాకు తెలుసు. కాని మేమూ మానవులమే అని నీవు గ్రహించలేకుండా వున్నావు. నిరుపేద ప్రేమించినంత మనస్ఫూర్తిగా ఒక శ్రీమంతురాలు కూడా ప్రేమించగలదనేది అసంభవమైన విషయంకాదు. పేదవాళ్ళకు మాత్రమే

శీలం వుంటుందని పెద్ద పెద్ద అక్షరాల్లో వ్రాయడం కవులూ, వేదాంతులూ అయిన వారు చేసే అవ్యక్తపు పని. వాస్తవంగా పేదరికం ఒక నేరం. అదో వ్యాధి. అది మానవుణ్ణి శారీరకంగా మానసికంగా ఆధ్యాత్మికంగా పనికిమాలిన వానినిగా చేస్తుంది.

(పొందాతో కూడిన ఆగ్రహంతో శోభ లేచి అటూ ఇటూ పచార్లు చేస్తుంది. ఆమె మనస్సు మనస్సులో లేదు. సురేశ్ కూడా లేచి ఆమె కభిముఖంగా నిలబడతాడు)

సురేశ్ : (క్షమా పూర్వకంగా) శోభా! నేనలా అన్నందుకు చింతిస్తున్నాను. నీ మనస్సును గాయపరచి వ్యధకల్పించడం నా అభిమతం కాదు. అనూహ్యంగా నేను అలాంటిది చేసివుంటే నేను క్షమాభిక్ష వేడుకుంటున్నాను. క్షమించు. నీవంటే నాకిప్పుడు అర్థమైంది. సహజంగా ధనికవర్గాలకు చెందిన స్త్రీలకూ నీకూ చాలా అంతరంవుందని నేను గ్రహించాను. నీకు స్వతంత్ర భావాలున్నాయి. సంప్రదాయాలనూ, అర్థరహితమైన ఆచారాలనూ నీవు తిరస్కరించగలవు. నేను నిన్ను పరిపూర్ణంగా ప్రశంసిస్తున్నాను. కాని వివాహ విషయంలో మాత్రం నేను నీకు ఆశాభంగం కలిగిస్తానేమో అని నా భయం. నాకు ప్రేమమీద మోజుంది.

శోభ : (కొంచెం వ్యధచెంది) ప్రేమమీద నీకు మోజున్నదని నాకు చెప్పకు. మగవాళ్ళు సహజంగా ఎందరినో ప్రేమిస్తున్నారు. కావాలనుకుంటే నీవు నీ మనస్సు మార్చుకోగలవు. (అతని దగ్గరకు వెళ్ళి) ఈ సుందర భవనాన్ని ఈ మహైశ్వర్యాన్ని చూడు. అవ్యక్తంగా వ్యవహరించకు. అయితే ఈ భౌతిక సంపదను నీకు ఎరచూపి నిన్ను ఆకర్షించడానికి యత్నిస్తున్నానని మాత్రం అనుకోకు. నేనే నిన్ను ప్రేమిస్తున్నాను. నేను మనసారా ప్రేమించిన వ్యక్తిని పొందాలనే ఉత్తదా వాంఛకంటే నాకు కావలసింది ఇంకేమీలేదు.

సురేశ్ : శోభా ! నీవు మాటకారివి. నీ ఎదుట నాకు నోరాడడంలేదు. నీ ప్రతిపాదన అంగీకరించడానికి నేను నిస్సహాయుడనైనా అందుకు నీకు కృతజ్ఞుణ్ణిగా మాత్రం వుండకుండా వుండలేను.

శోభ : ఆలోచిస్తానని మాట యిస్తావా ?

సురేశ్ : తప్పక....

(శోభ ముఖంలో సంతోషం వెల్లి విరుస్తుంది. ఆమె అతనివంక ఒకసారి అర్ధ్రంగా చూస్తుంది. ఆనాడు పరిస్థితులు అలాగు ఉదారంగా మాతినందుకు తికమకపడి అతను ఆమె నుండి సెలవు తీసుకుని బయటపడతాడు. సురేశ్ నిర్గమనానంతరం శోభ ఆనందంతో నిండుగా విశ్వసిస్తుంది).

## రెండో అంకం - మూడో రంగం

(శోభ డ్రాయింగ్ రూమ్. సాయంత్రం నాలుగు గంటలవుతుంది. శోభా ఆశా మాట్లాడుకుంటూ వుంటారు. వారో సోఫామీద కూర్చున్నారు పరస్పర సాంగత్యంలో సంతోషంగా వున్నట్లున్నారు.)

శోభ : ఆశా! క్రిందటి తడవనేను సురేశ్‌ను చూచినపుడు కొంతవరకు అతణ్ణినేనో దారికి తీసుకువచ్చినట్లు నీకుతెలుసు.

ఆశా. (ఉత్సాహంతో) కొంతేమిటి? మరీ అంత వినీతభావం పనికిరాదు. ప్రేమను ఆమె విధికి ఆమెను వదలివేసి అతను నిన్ను తప్పక వివాహం చేసుకుంటాడు.

శోభ ; చూద్దాంగా!

ఆశ ; కాని రవీందర్ మీద నా ప్రేమ మాత్రం అమోఘం. అతణ్ణి నీ పార్టీలో చూచాను, అంతే. వెంటనే అతనిమీద వలపు కలిగింది.

శోభ : అతను నీకు ప్రియుడుగా లభించడం నిజంగా నీఅదృష్టం.

ఆశ : ఔను నేను నిజంగా అదృష్టవంతురాలినే. అతను శ్రీమంతుడు. ఆతనితో నాకుసరదాగా కాలక్షేపం అవుతుంది. జీవితం ఆనందమయంగాగడుస్తుంది. ఆతని సాంగత్యాన్ని ఎంతగా కాంక్షిస్తున్నానో ఏం జరుగుతుందో ఏమో!

(తలుపు తట్టినధ్వని, లాల్ ప్రవేశిస్తాడు)

లాల్ : నేను అనుచితంగా ప్రవేశించి మీకు—

శోభ : లేదు–లేదు.

ఆశ : శోభా! మనం మళ్ళీకలుసుకుందాం. బై. బై.

(ఆశ వెళ్ళిపోతుంది. లాల్ శోభకు అభిముఖంగా సోఫామీద కుర్చుంటాడు.)

శోభా : డాడీ ఒక శుభవార్త.

లాల్ : ఏమిటదీ ?

శోభా : ఆశ రవీందర్‌ను పెళ్ళిచేసుకోబోతోంది.

లాల్ : (అదిరిపోయి) ఓరి దేవుడా! రవీందర్‌ను పెళ్ళిచేసుకుంటుందా?

శోభ : (ఆశ్చర్యంతో) ఔను.ఏం. అందులో అనౌచిత్యంఏముంది?

లాల్ : ఆశా రవీందర్‌కూ పెళ్ళి! అసంభవం, కేవలం అసంభవం

శోభ : (కలవరపడి) డాడీ! నీఅభిప్రాయమేమిటో నాకుఅర్థం కావటం లేదు.

లాల్ : (అనురాగంతో) ఔను.నీకుఅర్థంకాదు. నీవుచిన్న పిల్లవు' నీపై నీవు ఆధారపడి వుండడాన్ని గూర్చి ఆలోచించేముందు నీవు నేర్చు

కావలసింది ఎంతోవుంది. నీవువట్టి ముగ్ధవు లోకపు పోకడలు నీకు అర్థం కావు.

శోభ : (నివ్వెరపడి) ఔను ప్రాపంచకరీతులు నాకు తెలియవు. నేనుఒప్పుకుంటాను. కాని ఈ ప్రత్యేక విషయంలో నీవింత కలవరపడడం ఎందుకో నాకు తెలియకుండావుంది.

లాల్ : (ఆమెనువారిస్తూ) లేదు. కలవరపడడం అనడంకంటె, గుండెబద్దలైపోవడం అంటేబాగుంటుంది. నీమాటలువిని నేను నిజంగా నిశ్చేష్టుణ్ణయ్యాను.

(ఉద్రేకంతో) రవీందర్‌ను వివాహం చేసుకునేందుకు ఆశ పడుమంత్రపు నటనలు నేర్పిందన్నమాట. లేదు. లేదు. ఇదినాకు సహించరానివిషయం

శోభా : ఎందుకని? అందులో తప్పేముంది?

లాల్ : తప్పేమిటా? అందులోవున్నదంతా తప్పే, శ్రీమంతులమైన మనకు కొన్ని ప్రత్యేక సంప్రదాయా లుంటాయి. ఒకప్రత్యేకమైన సంస్కృతి వుంటుంది. జీవితంవల్ల ఒకప్రత్యేకమైన దృక్పథం వుంటుంది. మన అంతస్తుకు తగనివాళ్ళతో మనం సంబంధాలు చూసుకుని మనల్ని మనం కించపరచుకోవడం అసంగతం.

శోభ : (నవ్వుతూ) హాస్యాస్పదం. డాడీ! నీవేదో వింతగా మాట్లాడుతున్నావే.

లాల్ : (గంభీరంగా) శోభా! లేదు. నేనేమీ వింతగా మాట్లాడడంలేదు. మన సంప్రదాయాలను పరిరక్షించుకొనడం మనవిధి. ఇంచుమించుఅన్నిదేశాల్లోనూ కులభేదాలో వర్గభేదాలోవుంటూనేవుంటాయి. ఈ విభేదాల అన్నింటికీ వెనుకఉండే మూలసిద్ధాంతం ఒకటే. అది ఎవరి సంస్కృతిని వారునిలబెట్టుకొని పరిపోషించుకోవటమే. ఈ విభేదాలు వూరికే ఏర్పడలేదు.

శోభ    ఆ విధానాన్ని నేను ప్రశంసిస్తాను కాని ఇరువురు వ్యక్తులుపరస్పరం ప్రేమించుకున్నప్పుడు అదివారికి అవరోధం ఎందుకు కల్పించాలి?

లాల్    (ఏహ్యభావంతో) ప్రేమ: అదో భ్రాంతి. అదొకవెఱ్ఱి వానిపూహ పనీపాటలులేని సోమరిపోతుల పైశాచికభావన అంతకంటె మరేమీలేదు నీమేలు కోరి చెప్తున్నాను నీవు మాత్రం అపిచ్చి వ్యామోహంలో పడకు.

శోభా . డాడీ: ఏమిటి ఈరోజున నీవుఇంత అసహనశీలంగా వున్నావు?ఎందుకనో నీవుమామూలుగా లేవు.

లాల్    శోభా: మన వివాహవ్యవస్థకు ఒకవిశిష్టతవుంది విభిన్న జాతుల వర్గాలూ సమరసంగా సుఖంగావుండాలనేఒకవిశిష్ట లక్ష్యంలోఆదిఏర్పడింది కొన్నిప్రయోజనాల్ని దృష్టిలో వుంచుకునే అవాంఛనీయ సంబంధాలను నిషేధించారు-ఆశ రవీందర్‌తో ఎప్పుడూ సుఖపడలేదు. రవీందర్ జీవితాంతం తనకు విశ్వాసనీయంగా వుంటాడని ఆమె భావించటం కూడా అవ్యక్తమేఅవుతుంది.

శోభా : వారి వివాహం సంప్రదాయబద్ధమైనదికాదు, అది ప్రేమ వివాహం

లాల్ , లేదు లేదు నీవు పొరపడుతున్నావు. కేవలంభౌతికవాంఛ కాంక్షించే స్త్రీలూ పురుషులూ కలిసి మెలసి వుంటున్నారు. ఆదర్శం అనేది ఒక వ్యర్థపదం. అనుదిన జీవితంలో ఊహాజనిత వాంఛలకు తావులేదు.

శోభా    నాకుతెలుసు. కాని ప్రేమ ఉదాత్తమైనది. ఈఆధునిక యుగంలో మనం ఏదోకొత్తను కాంక్షిస్తాం. పాతను సంస్కరించాలని భావిస్తాం.

లాల్ : ఛీఛీ, ఛీఛీ, నాకడుపున పుట్టినబిడ్డే నామీద తిరుగుబాటు చేస్తోంది.

శోభా . (అభ్యర్థిస్తున్నట్లు) డాడీ! దయయుంచి నీవునన్ను అపార్థంచేసుకోకు. జీవితంలో కొన్ని విషయాలను గూర్చి నాఅభిప్రాయ మేమిటోవ్యక్తంచేశాను అంతే. వివాహన్ని గూర్చి సురేశ్‌కు కూడా తమాషాగాఇలాంటి భావాలేవున్నాయి.

లాల్ , (కలవరపడ) సురేశ్‌కు నీకు సంబంధం?

శోభా : డాడీ! అతనో అద్భుతవ్యక్తి అతిస్లాంటివాణ్ణి నేను ఎక్కడా చూడలెదు అందియూ నాబుట్ట చెడకొట్టినన్ను వేధించేవాళ్ళే. కాని అతనుమాత్రం నన్ను మంత్రముగ్ధంచేసి వదలిపెట్టాడు.

లాల్ నిస్సందేహంగా అతను తెలివిగలవాడే కాని అతను నీదగ్గరకువచ్చి నీతో మాట్లాడవలసిన అవసరం ఏమీలేదు. ఇంతకూ అతను మనకార్యదర్శి మాత్రమే. నాకార్యదర్శి నాకుమాత్రె ప్రేమభిక్షకోసం చేయిచాస్తున్నాడంటే నేను సహించలేను.

శోభా (ఉడికిస్తు) నీకుమాత్రే నీకార్యదర్శి ప్రేమభిక్షకోసం చేయిచాస్తే?

లాల్ : (వ్యాకులపడ) శోభా! ఏదోనివు అన్నారని అంటున్నావు. కదూ?

శోభా . (గంభీరంగా) డాడీ. కాదు నేను మనస్ఫూర్తిగా అంటున్నా. అతనిమీద నాకు అపారమైన మోజుంది.

లాల్ . (కలవరపాటుతో నడుస్తూ) అతనంటేమోజా? నీకు పిచ్చెక్కింది. శోభా నీకునిజంగా పిచ్చెక్కింది. సిగ్గుచేటు (ఆమెకుఅభిముఖంగా నిలబడి) శోభా. సహేతుకంగా ప్రవర్తించు. సురేశ్‌తో నీవు

ఎలాంటి జీవితాన్ని ఆశిస్తున్నావు? నీజీవితంలో నీవింతవరకు అనుభవిం చిన మహాభోగాలు నీకతను సమకూర్చగలడా?

శోభా, అతనితో మామూలుగా సంసారజీవితం గడపడానికి అభ్యంతరం లేదు కావలసిందల్లా పరస్పర సదవగాహనాసానుభూతి. సురేశ్ దగ్గరనాకవి పుష్కలంగా లభిస్తాయి.

లాల్ (అడ్డువచ్చి) అవివేకంగా మాట్లాడబోకు. జీవితం ఒ పండుగ వినోదభరితమైన తిరునాళ్ళ లాంటిది, వనభోజనం వంటిది. ఆనందమయమైన ఆటవిడుపులాంటిది భోగపరాయణమైన జీవితం అనుభవించడమనేది శ్రీమంతులకు విధాయకం. మనస్సంపదలే మనకు సుఖహేతువులు.

(లాల్ వెళ్ళి తన కూతురు ప్రక్క సోఫామీద కూర్చుంటాడు)

(అనురాగంతో) శోభా! నీతోడిదే నాకిలోకమంతా. నీ జీవితం నాశనమైపోతుంటే నేను చూచి సహించలేను జాను. నీవు దురదృష్ట వశాత్తు సురేశ్‌ను వివాహం చేసుకుంటే నీ వినాశాన్ని నీవు చేచేతా కొని తెచ్చుకున్నట్లే నీకు అణుమాత్రంకూడా సుఖమనేది వుండదు.

శోభా : సురేశ్ పరమయోగ్యుడు అతను నన్ను తప్పక సుఖ పెడ్తాడు

లాల్ , సురేశ్ యోగ్యుడే సందేహంలేదు కాని ఏం ప్రయో జనం. అతనుఅగర్భ దరిద్రుడు. డబ్బుంటేనే ఏదైనా. విశ్రాంతిలేని ఈ ఆధునిక ప్రపంచంలో ఆధ్యాత్మిక విలువలూ, ఉన్నతాదర్శాలు ఎవరికి కావాలి ? వాస్తవానికి ఎవడూ పేదరికాన్ని కావాలని కోరి తెచ్చుకోడు. పేదలను సముద్ధరించడమే మాజీవిత లక్ష్యమని ఘోషించే సామ్యవాదులు కూడ వాళ్లతోపాటు నిరుపేద జీవితం అనుభవించడానికి వాంఛించరు. ఆకాశాన్ని అంటే హర్మ్యాల్లోవాళ్ళు సకలభోగాలూ అనుభవిస్తూనే పేదలకోసమని మొసలి కన్నీరు కారుస్తారు. బిడ్డా ! వ్యక్తితంలో

వ్యవహరించడం నేర్చుకో. సురేశ్‌గూర్చి కలలుకనడం మానెయ్యి. రవీంద్రను గూర్చి ఆలోచించు. అతను నీకు అన్నివిధాలా అనురూపమైనవాడు.

శోభా. కాని అతను ఆశ ప్రేమలో పడ్డాడు కదా!

లాల్ (మృదులంగా ఆమె వీపు నిమురుతూ) ప్రేమ ప్రేమిస్తున్నాననే వాణ్ణి ఎన్నడూ నమ్మకు. అందులో శ్రీమంతుడైన వాడు ఎవరి ప్రేమలోనైనా పడ్డాడంటే అసలు నమ్మకు. రవీందర్ ఆమెను తన ప్రియురాలుగా అంగీకరిస్తే అంగీకరించవచ్చు కాని అర్ధాంగిగా మాత్రం ఎన్నడూ అంగీకరించడు.

శోభా. డాడీ! ఇవ్వాళ నీ ధోరణి ఏదో తమాషాగా వున్నది.

లాల్. నేనేమీ తమాషాగా మాట్లాడంలేదు. ప్రపంచపు పోకడలే తమాషాగా వున్నాయి. ధన ప్రలోభాన్ని ఎవ్వడూ తప్పించుకోలేడు. లక్షలకు అధికారిణివైన నీవు చేపట్టనున్నావంటే రవీందర్ ఆనంద తన్మయంతో ఎగిరి గంతులేస్తాడు.

శోభా (నవ్వుతూ) అయితే రవీందర్ ప్రేమించేది నా లక్షల్ని కాని నన్ను కాదు.

లాల్ (కలవరపడి) లేదు, కేవలం అందుకే కాదు. అయినా నీకు సంక్రమించనున్న అపార సంపదే నీ వివాహ విషయాన్ని నిర్ణయించడంలో ఎవనికైనా ప్రధానాంశం కాకమానదు.

శోభా. సురేశ్‌ను మాత్రం కాదు. అతను నన్ను వివాహమాడడానికి నిర్మొహమాటంగా నిరాకరించాడు. అయినా నేనింకా ఆశ వదులుకోలేదు,

లాల్ ఎందుకొచ్చిన బాధ! అతణ్ణి వదిలెయ్యి. తన అంతస్తుకు తగ్గ పిల్లను చూసుకుని హాయిగా వుంటాడు. నేను కూడా అతనికి తొందరలోనే స్వస్తి చెప్పేస్తాను.

శోభా : నేనా రవీంచర్‌ను పెండ్లి చేసుకోను. వట్టి మొద్దు మొహం. ఏమీ బాగుండడు.

లాల్ : ముద్దు తల్లీ! నీవు జాగ్రత్తగా ఆలోచించాలి. అతనితో మంచిగా మృదువుగా వ్యవహరించాలి. నీ తండ్రికి ఈ వార్ధక్యంలో ఈమాత్రం సంతోషం కలిగించలేవా?

శోభా : నేను నిన్ను తప్పక సంతోషపెడ్తాను. కాని ఈ పరిస్థితుల్లోమాత్రం అది అసంభవం.

లాల్ : లేదు. అసంభవం ఎన్నడూ కాదు. అనుభవంతో నే చెపుతున్నా విను. నిన్ను సురేశ్ అణుమాత్రంకూడ సుఖపెట్టలేడు ఇంతకూ అనుభవాన్ని మించింది ఇంకేమీ లేదు. ఇతరులకు తగిన హెచ్చరిక చెయ్యడానికి మనం మన జీవితాలనుండే ఎంతో నేర్చుకుంటాం.

శోభ ; నేను నీ హెచ్చరికను పాటిస్తాను. నీ స్వీయానుభవం కొంత నన్నుకూడా గడించనియ్యి.

లాల్ ; లేదు శోభా - లేదు. ఎగుడుదిగుడు దారిలో నీవు పయనిస్తుంటే నాకు దుస్సహంగా వుంటుంది. నీ జీవితమంతా ఒకే రీతిగా మధురంగా గడవాలి.

శోభా ; రెండు రోజులు నన్ను ఆలోచించుకోనియ్యి,

లాల్ ; తప్పక - కాని నాకు ఆశాభంగం మాత్రం కల్పించకు

శోభా : ప్రయత్నిస్తాను.

## మూడో అంకం - ఒకటో దృశ్యం

కొన్నాళ్ళ అనంతరం ప్రాతస్సమయం.... ఎంతో మనోరంజకంగా వుంది. లాల్ తన గదిలో వున్నాడు. సిగరెట్ కాలుస్తూ వికలమనస్కంగా అటూఇటూ తిరుగుతున్నాడు. సిగరెట్టు పీలుస్తున్నకొద్దీ అతనికి

ఇంకా మత్తెక్కిపోతోంది. ఉండుండి సిగరెట్టు వదలిన ధూమతరంగాలను పరికిస్తూ ఇంటి కప్పువంక చూస్తున్నాడు. తలకు మించిన ఏదో చిక్కు సమస్యతో అతను కళవళపడుతున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. మనోహర్ లాల్‌ను చూడ్డానికి వస్తాడు. ప్రస్తుతం ప్రతిమదగ్గర వుద్యోగిగావున్న మనోహర్ మహోల్లాసంగా వున్నాడు. అతను ఉత్సాహంతో గదిలోకి అడుగు పెట్టగానే లాల్ అతనికి సాదరంగా స్వాగతమిస్తాడు.

లాల్ : హల్లో మనోహర్ ! ఎలా వున్నావు ? ప్రతిమ ఎలా వుంది ?

మనోహర్ . ఆమెకేం ? సలక్షణంగా నిక్షేపంగా వుంది. కాని చాలా ఆశ్చర్యకరమైన వ్యక్తి, ఆమెదగ్గర నేనెంతో హాయిగా వున్నాను. మీమాట వస్తేసరి ఆమె తన్మయం చెందిపోతోంది.

లాల్ : (సంతోషించి) ఆమాట వినడానికి నాకెంతో ఆనందంగా వుంది. ప్రతిమ ఎంతో మనోజ్ఞంగా వుంటుంది.

మనోహర్ : శోభ ఎలా వుంది ? ఆమెను గురించి మీరేదో కొంచెం బాధపడుతున్నట్లు విన్నాను; ప్రతిమకూడా ఎంతో బాధపడుతోంది. వాస్తవానికి ఆమే స్వయంగా వచ్చి మిమ్మల్ని చూడాలనుకుంటోంది.

లాల్ ; అది నిజంగా నాకు గౌరవహేతువు. అమెను చూడడానికి నేనూ ఉవ్విళ్ళూరుతున్నాను. సురేశ్ మీద శోభకు ఏర్పడ్డ వెర్రి వ్యామోహాన్ని గురించి ఏమీ అంత భయపడవలసిన అవసరం లేదు. ఆది నేను చూసుకుంటాను. నా ఆలోచనా ధోరణికి అనుకూలంగా ఆమెను ఒప్పించడంలో నేను ఇంచుమించు సఫలీకృతుడనయ్యాననే అనుకుంటున్నాను.

మనోహర్ : మీకు తప్పక విజయం కలుగుతుందనీ ఆ వ్యవహారం అంతటితో ముగిసిపోతుందనీ నేను అభిలషిస్తున్నాను. రవీందర్ ఆశను అణుమాత్రంకూడా లక్ష్యం చెయ్యడు. నన్ను నమ్మండి.

లాల్ , (ఎంతో ఆసక్తితో) ఏమిటేమిటీ ? కూర్చో. కూర్చో. ఏమంటున్నావ్? ? (పరస్పరాభిముఖంగా) వారు రెండు సోఫాలమీద కూర్చుంటారు)

మనోహర్ , (తడబడి కూర్చుని) చూవారూ! రవీందర్‌కు ఆశలంటే అంత ప్రత్యేకమైన మోజు ఏమీ లేదు.

లాల్ , అయితే ఈ ప్రేమకథలు అల్లి ప్రచారం చెయ్యడంలో ఆమె ఆశయం ఏమిటి ?

మనోహర్ (కులుకుతూ) ఆడవాళ్ళ హృదయం నాకంటె మీకే ఎక్కువ తెలియాలి ఏమైనా మీతో మాటాడడానికి రవీందర్ ఇక్కడకు వస్తున్నాడు. ఏక్షణంలో వచ్చినా రావచ్చు.

లాల్ రేష్. అద్భుతం. మనోహర్ నువ్వు అసాధ్యుడవోయి! నీవెప్పుడూ చక్కని వార్తలు మోసుకువి వస్తావు. కాని ఒక విషయం చెప్పు నాకు ? ఆశను వదలించుకొనడం ఎలా? ఆమె శోభ స్నేహితురాలు. నీకు తెలుసుగా?

మనోహర్ , తెలుసు. తెలుసు. కాని ఆశతో వ్యవహరించడం చాలా సులభం. జీవితంలో ఆమెకు కావలసింది కేవల వినోదం. అది ఆమెకు రవీందర్‌నుంచి లభించినా మీనుండి లభించినా ఒకటే.

లాల్ : (ఆశ్చర్యంతో) నానుండా? ఏమిటి నీఆశయం?

మనోహర్ . ఆమెను మీరైనాసరే వివాహమాడవచ్చని నావూహ.

లాల్ (విరగబడినవ్వుతూ) నేను ఆమెను పెళ్లిచేసుకోనడమా? మనోహర్ నీవుతమాషా మనిషివిలాగా వున్నావే!

మనోహర్ : ఏం. మీరెందుకు చేసుకోకూడదో నాకు బోధపడడం లేదు. ఏఆడదైనా, మీకోసం పిచ్చెక్కినట్లు తహ తహ లాడిపోతుంది ఆశ రవీందర్ వెంటఎందుకు పడుతుందనుకుంటారు. అతని సంపద చూచి, అదే ఆమెతొలి-కాదు ఏకైకాశయం.

లాల్ : ఔను. అందులో సందేహంలేదు. అయినా ఈ వయస్సులో నేను పెళ్ళి చేసుకోవడం ఏంబాగుంటుంది? (కొంచెంసేపుఆగి) ఆఁ, నాకో వూహతట్టింది. మనోహర్, నీవే ఆమెను ఎందుకు పెళ్లిచేసుకోరాదు.

మనోహర్ : (తెల్లబోయి తేరుకుని) నేను చేసుకోవడానికేం. చేసుకుంటా. కాని ఆమె ఒప్పుకోదు.

లాల్ : అంటే. ఆమెను ఆకర్షించడానికి తగిన ధనంనీదగ్గర లేదనా?

మనోహర్ : ఒకవిధంగా ఆమెకు అదే ప్రధానమైన అభ్యంతరం కాగలదు.

లాల్ : మీదగ్గరికీ సరిపడ ధనం నేను సమకూరుస్తాను ఇంతకూ ప్రపంచంలో డబ్బుతో కాని పనిఅంటూ ఏమీలేదు. చూద్దాం పరిస్థితులెలా పరిణమిస్తాయో!

(తలుపు తట్టినచప్పుడు. రవీందర్ ప్రవేశిస్తాడు. లాల్ అతణ్ణిపట్ల ఎంతో ఆప్యాయత కనబరుస్తాడు)

హల్లో రవీందర్! నేనునిన్ను చూడాలని తపించిపోతున్నాననుకో. ఇప్పుడు నాకు ఆనందంగావుంది. రా, కూర్చో-విశ్రాంతి తీసుకో.

(రవీందర్ కొంచెంసిగ్గుతోపాటు కలవరపడతాడు. అతనుసోఫా మీదకూర్చుంటాడు, లాల్ అతనికి అభిముఖంగా నిలబడతాడు.)

మనోహర్ రవీందర్‌ను నిశితంగా పరిశీలించి చూస్తూంటాడు.

మనోహర్ : (కొంటెగానవ్వుతూ) నీఆశాదేవి ఎలావుంది?

రవీందర్ : (నత్తి, నత్తులు కొడుతూ) ఏమిటీ నా ఆ-శా....
మనోహర్ : ఔను నీఆశ,

రవీందర్ : నీవుద్దేశం ఏమిటి?

మనోహర్ · నీవు ఆమెను పెళ్లి చేసుకోవాలను కుంటునట్లు విన్నాను.

(లాల్ రవీందర్ సమాధానంకోసం ఆత్రంగా ఎదురుచూస్తూ వుంటాడు)

లాల్ ; ఔను. ఆశ మాతో అలాగే చెపుతోంది.

రవీందర్ : ఆమెవరి చిలిపిపిల్ల, అరె ఎలాసాధ్యం? అయితే ఒకటి నేను ఆమెకు అటువంటి భావన కల్పించి నందుకు చింతిస్తున్నా అయితే నా భావం విడమరచిచెప్పాలి.

లాల్ : (అహంకార భావంతో) తప్పకుండాను. ఎందుకంటే ఇదో క్లిష్టసమస్య. ఈ విషయంలో నీతెలివి తక్కువతనాన్ని గూర్చి నేమట్టుకునేను ఎంతో బాధపడ్డాను.

రవీందర్ : నామాటవినండి నేను తొలిసారిగా ఆమెను, చూచింది శోభ జన్మదినోత్సవంనాడు మీరిచ్చిన పార్టీలో, ఆ సంగతి మీకు తెలుసు.నేనప్పుడుఏదో వుల్లాసంగావున్నా. ఆమె (ఆశ) నన్నుఅమితంగా పొగడ్తలతో అభినందించింది. నేను ఆమెకు సానురాగంగానే సమాధానం చెప్పాను. ఉదాత్తబుద్ధితో నేనలాచేశానేకాని ఆమెమీద నిజంగా నాకు అనురాగభావంవుండికాదు. నామాటలన్నీ కేవలం నిజమని భావించేడంత అమాయకురాలు కాదు ఆమె.

లాల్ : అయితే ఎక్కడో ఏదోలోపం వుందని నావూహ–నిజంగా అది దురదృష్టం. ఏమైనా నీవామెమీద మోజు పెంచుకోలేదనడంలో సందేహం లేదుగా?

రవీందర్ , (ఉద్రేకంతో) నేను–ఆమెమీద మోజుపెంచుకొనడమా? అసంభ. ఆమె వన్నెవలలో పడడానికి నేను మూర్ఖుణ్ణికాదు డబ్బేఆమెకు ప్రధానలక్షణ.

లాల్ : అందరినీ ఆకర్షించేదిఅదే. అదితప్పేమీకాదు. ఒకవిధంగా ఆశకోర్కెలవల్ల నాకు సానుభూతివుంది–నేను ఆమెను శ్రీమంతురాలినిగా చేస్తాను.

రవీందర్ : తప్పక. అలాగే చేయండి. అయినా ఆమెమాత్రం నన్నెప్పుడూ వేధించదు. నా ప్రేమధనం శోభ నన్ను గూర్చి ఏమనుకుంటుందో? ఆశ మాటలు ఆమెను అపమార్గం పట్టించవచ్చు.

లాల్ : ఔను ఆమె కొంతకలవరపాటుపడ్డ మాటనిజం. ఆమె సురేశ్‌మీద మోజు పెంచుకుంటుంది.

రవీందర్ ; సురేశ్! ఆమె అంత దిగజారి తనను తానెలా అవమానించుకుంటుంది?

లాల్ : రవీందర్! నీవు శోభనుగూర్చి ఏ విధమైన సందేహాలు పెట్టుకోనక్కరలేదు. ఆమె చాలా వినయ విధేయతలుగల పిల్ల. నీవు విశ్వాసపాత్రంగా వుంటానని మాటయిస్తే మాత్రం ఆమె తప్పక నిన్ను పెళ్ళి చేసుకుంటుంది.

రవీందర్ : ఏదో వేళాకోళానికి నేను అవివేకంగా ఆశకు మరులుగొలిపినందుకు చింతిస్తున్నాను. నా అందాలరాశి శోభను నేనెలా విడిచిపెట్టగలనండి శోభముందు ఆశ ఏపాటి? ఎందుకూ పనికిరాదు. మనోహర్! నీవు నాకు సహాయపడి ఆశ పీడ వదలిపోయేటట్లుచూడాలి.

నేను నీకు తగిన బహూకృతి యిస్తాను–మనం స్నేహితులం. నీవు నాకు ఆశాభంగం కల్పించవని భావిస్తాను.

మనోహర్ . (నవ్వుతూ) నేనెంత అదృష్టశాలిని? ద్విగుణీకృతంగా నేను ధన్యుణ్ణి. నాకు వద్దంటే డబ్బు ప్రతిమ నామీద ధనం గుప్పుతోంది. లాల్ నాకు వర్షాశనం క్రింద కోరిన డబ్బు ఇస్తానంటున్నాడు ఇప్పుడు నీవూ పెద్దమొత్తాన్ని ఆశచూపుతున్నావు ఎటుచూచినా కంటికి డబ్బు-డబ్బు కనబడుతోంది. షేక్స్పియర్ అన్నాడే ఆమాట ఏమిటీ? (తలగోక్కుంటూ) ఆఁ, జ్ఞాపకం వచ్చాయి "కొందరు సహజంగా గొప్పవారిగా జన్మిస్తారు. కొంతమంది గొప్పతనాన్ని సాధిస్తారు. కొంతమందిని అందరూచేరి గొప్పవాణ్ణిగా చేస్తారు" నేను ధనికుణ్ణేకాక గొప్పవాణ్ణి కూడా, అయిపోతానన్నమాట.

లాల్ : (విరగబడి నవ్వుతూ) నీవు "మచియవెల్లీవి" చాలా తెలివి తేటలుగల టక్కరివి.

రవీందర్ : మనోహర్! నీకు నా హార్దికాభివందనాలు. ఆశ నీకు తప్పక సరియైన సహచారిణి కాగలదు.

లాల్ : మనోహర్! నీవు వెళ్ళి శోభనూ, ఆశనూ నేనోసారి చూడాలనుకుంటున్నానని చెప్పి తీసుకురా.

(వంగి నమస్కరించి మనోహర్ అక్కడనుండి వెళ్ళిపోతాడు)

రవీందర్! మన కుటుంబాలకు మనోహర్ ఒక అమూల్యమైన వ్యక్తికాదు! అతనికి ఎలాగైనా ఆశను అంటకట్టాలని నాకోరిక. దానితో శోభనూ ఆశకూ సాంగత్యమూ చెడదు. మనోహర్ కూడా మనలో ఒకడుగా నే వుండిపోతాడు.

రవీందర్ : (సంతోషంతో) చక్కని ప్రతిపాదన, మీరు అసాధ్యులు, చాలా తెలివిగలవారు.

లాల్ : (ఉబ్బిపోయి) ఔను నీవన్నది నిజమే. లేకపోతే నేను ఈ ప్రపంచంలో ఎలా నెట్టుకు వస్తున్నాననుకున్నావ్? నీవు పొత్తిగా అనుభవశూన్యుడవు. ధనం ఆర్జించాలని యత్నించడానికి ముందు నీవు నేర్చుకోవలసింది చాలా వుంది.

రవీందర్ : అపారమైన మీ మేధాసంపత్తికెంతో విలువైనది. కాని మీ సెక్రటరీ సురేశ్‌ను గురించి మీరేమనుకుంటున్నారు? అతణ్ణి వెంటనే ఉద్యోగంలో తొలగించడం అవసరమని మీరుభావించడంలేదూ?

లాల్ : పిచ్చివాడా! నీవేమీ బాధపడకు. నేను ఆపని ఇదివరకే చేశాను.

(శోభా, ఆశా మనోహర్‌తో కలిసివస్తారు. శోభ రవీందర్ వంక ఓసారి అప్రియంగా చూస్తుంది రవీందర్ అక్కడ వుండటం చూచి ఆశ కొంచెం తెల్లబోతుంది.)

నాప్రియమైన శోభా. రా. నీడాడీ దగ్గరకురా. ఇదిగో నీప్రియుడు రవీందర్ ఇక్కడవున్నాడు.

(ఆశ రవీందర్ వంక సాసూయంగా చూస్తూంది)

శోభ : డాడీ! నీవేమంటున్నావో నాకు అర్థంకాకుండా వుంది.

లాల్ : నీకూ రవీందర్‌కూ తొందరలోనే వివాహం జరుగుతుంది.

శోభ : (మండిపడి) నాయిష్టం లేకుండానే అనుకుంటా!

లాల్ : ఇప్పుడు- ఇప్పుడు-నీవు మర్యాదగా, మృదువుగా వ్యవహరించాలమ్మా! నీవిలా కన్నెఱ్ఱజేస్తే నేనునిన్నెలా చూడగలను. నీకోపం నన్ను మృతప్రాయుణ్ణి చేసేస్తుంది.

ఆశ : (లాల్‌తో) రవీందర్ నన్ను ప్రేమిస్తున్నాడు. అతను శోభను ఎలా వివాహమాడగలడు?

లాల్ : తల్లీ నీవుబాధపడు తున్నావు. శ్రీమంతులమైన మేము జీవితాన్ని ఎప్పుడూ వాస్తవిక దృష్టితో చూస్తాం. ప్రేమ అనీ, శృంగార మనీ-అర్థం పర్థం లేని మాటలకు మేము మోసపోయి రవీందర్ నిన్నెప్పుడూ ప్రేమించలేదు.

ఆశ : (రవీందర్ వంక ఏహ్యభావంతో చూస్తూ లాల్‌తో) ఇతరుల భావాలు మీరెలా వ్యక్తీకరించగలరు? రవీందర్‌ను మాట్లాడమనండి- అతని సమాధానంతో నేను తృప్తిపడతాను.

రవీందర్ : (క్షమాభిక్ష కోరుకుంటూన్నట్లు) ఆశా! దురదృష్టవశాత్తు నీవుచేసిన తప్పుకు నేనుచాలా చింతిస్తున్నాను. నేను వినోదంగా అన్నవన్నీ నీవు నిజమని భావించకు. నీవిలా లోతుగా భావిస్తావని నేనెప్పుడూ అనుకోలేదు నేను—

ఆశ : వారించి చాలు, చాలు, నీ ప్రేమ అద్భుతం. నేనేదో సరదాగా ఉల్లాసంగా ఉండే అల్పురాలనని భ్రాంతిపడ్డావు. నేను సరదాగా కనబడవచ్చు. కాని నీఆశయాలు మాత్రం నిశ్చలంగా వుంటాయి.

లాల్ : ఆశా! నిరుత్సాహపడకు. నీకు శోభఅంటే ప్రేమ వుంది. ఆమెను రవీందర్‌కు ఇవ్వాలని అనుకుంటున్నామని నీకు తెలుసు. కనుక నీవు నీస్నేహితురాలి పట్ల వుదారంగావుండాలి.

ఆశ ; (కొంచెం చలించి) తప్పకుండా నేను నాస్నేహితురాలు శోభకు తోడ్పడతాను. నాశోభకోసం నేనేమైనా చేస్తాను. కాని ఆమె రవీందర్‌ను ప్రేమించడంలేదు.

లాల్ : (వెంటనే) ఇక నామాటవినండి. మీరేం మాట్లాడుతున్నారో మీకే అర్థం కాకుండావుంది. శోభ ప్రేమను గురించి వుపన్యసిస్తుంది. నీవేమో ప్రేమలో మునిగి తేలుతున్నానంటావు. మీకందరికూ పిచ్చెక్కినట్లుంది. ప్రపంచమంటే డబ్బు-దానివల్ల లభించేసుఖసంతోషాలు అసలు అదీ వాస్తవ విషయం.

ఆశ : (అది తనకు నచ్చినట్లు) ఔను, అది కొంతవరకు నిజం కావచ్చు —

లాల్ : (గట్టిగా) కొంతవరకేమిటి అది పచ్చి నిజం. పాక్షికంగా నిజమనడంలో అర్థంలేదు. ఇకనీ సమస్య. నీవు మనోహర్‌ను వివాహం చేసుకోవచ్చు. నేను నీకు కొంతధనం ఇస్తాను. రవీందర్ మనోహర్‌కు పెద్ద మొత్తం ఇవ్వడానికి సిద్ధంగా వున్నాడు మీరుమాతో ఇక్కడే సుఖసంపదలతో తులతూగుతూ వుండవచ్చు'

మనోహర్ : ఆశా! నేను నిన్ను హృదయ పూర్వకంగా ఆరాధిస్తున్నాను ఆవిషయంలో నీవు నన్నేమీ సందేహించవద్దు. పేదరికం మూలాన కాకపోతే నిన్నె పెండ్లిచేసుకోవాలనే ప్రబల వాంఛను నీకు ఏనాడో వ్యక్తం చేసుకునేవాణ్ణి. ఇప్పుడు మనం సుఖజీవనంచెయ్యడానికి అభ్యంతరంలేదు.

ఆశ: నేను అలాగే భావిస్తున్నాను. అయినా నిన్ను అర్థంచేసుకుని నీమీద ప్రేమపెంచు కొనడానికీ నాకు కొంతవ్యవధి పడుతుంది.

లాల్ : (సంతోషిస్తూ) అలాగేకానీ. కాలక్రమంలో అది అద్భుతంగా పనిచేస్తుంది. హైందవవివాహ వ్యవస్థలోవుండే అందమే అది-ముక్కూ ముఖం ఎరగని ఇద్దఱు స్త్రీపురుషులకు వివాహం చేసేస్తారు. ఏవైనా విభేదాలుంటే అవి కాలక్రమంలో అంతరించిపోయి అఖరికి వారో ముచ్చటయిన జంటగా తయారవుతారు.

ఆశ : (సందేహిస్తు) లేదా గాడిలో పడినబండిలాగా జీవితాన్ని ఏదోలాక్కుపోతారు.

లాల్ : ఇప్పుడు మాశోభ ఏమంటుంది?

శోభ : (ఇంకా నిర్లక్ష్యంగా చిరచిరలాడుతూనే) లేదు. డాడీ. నీవు చాలా తెలివిగలవాడవు? నీ ఐశ్వర్యం కొద్దిమందినే ఆకర్షిస్తుంది అందఱినీకాదు.

లాల్ : శోభా! అలా మూతిముడుచుకుని చిర చిర లాడకు బుద్ధిగల పిల్లలాగా రవీందర్‌ను పెండ్లి చేసుకో.

శోభ : డాడ్! ప్రేమన్నా, పెండ్లన్నా నీకుండే విచిత్ర. వూహలవల్ల నాకు ఎంతమాత్రం కూడా గౌరవంలేదు. సర్వజ్ఞుడైన? దేవుణ్ణనుకుంటావు. నీవు ఎగతాళిమాను- పరస్పరం తెలియని ఇద్దరు వ్యక్తులను భార్యా భర్తలుగా ఎలా బంధించగలవు? వాళ్ళకు వారిసొంత ఆశలు ఆశయాలు ఉంటాయని నీకు తెలియదు. (ఏహ్యభావంలో) నువ్వు నీడబ్బా --(కొంచెం ఆగి) అదృష్టవశాత్తు ప్రపంచం నీవనుకున్న పేద స్థితిలో లేదు.

లాల్ : (ఆశ్చర్యపడి) నా కూతురేనా-నాలో నేనా ఇలా మాటడేది అంతే! ఇదినిజమా ? లేకనేను కలకంటున్నానా ? మూర్ఖురాలా? మళ్ళీ పెళ్ళిచేసుకోకుండా విధురుణ్ణి వుండిపోయింది ఎవరికోసం? నీకోసం కాదా! మీ అమ్మ గొత్తెపిల్ల లాంటిది. ఎంతో సున్నితమైన స్వభావం ఆమెది. నీకీ మొండితనం దురహంకాం ఎలావచ్చిందో మరి-

శోభ : తనకే సర్వాధికారాలు వున్నట్లు నిరంకుశంగా. దాంభికంగా వ్యవహరించే మానాన్ననుండి.

లాల్ : (కోపంతో) చాలు ఇక కట్టిపెట్టు. నీ మొరటుతనం నాదగ్గర ఇక పనికిరాదు. నీవు రవీందర్‌నైనా పెళ్లి చేసుకోవాలి. లేకపోతే నాయింట్లో నుంచి వెళ్ళిపోనన్నా వెళ్ళిపోవాలి.

శోభ, నాకేమీ లక్ష్యంలేదు.

లాల్ : (బెదిరిస్తూ) నీకేమైనా లక్ష్యంలేదే:

(అతను ఆమె దగ్గరకువెళ్ళి, గట్టిగా ఆమె భుజాలు పట్టుకుని కుదుపుతాడు)

శోభ : (హుందాగా) మీరు నన్ను ముట్టుకోకండి. చేతులు తీసేస్తారా తీసెయ్యరా?

మనోహర్ : శోభా! మీ డాడీను వ్యధపెట్టకు.

రవీందర్ : (ముందుకు వచ్చి) శోభా! దీనికంతకూ నేను చాలా చింతిస్తున్నాను. నేను నిన్ను బలవంతంగా పెండ్లి చేసుకోవాలని నాకు ఏకోశానా లేదు. నేను మూర్ఖుణ్ణికాదు. నీ ప్రేమభిక్షకు పాత్రుణ్ణి కావడానికి యత్నిస్తున్నాను. కొంత వ్యవధి ఇయ్యి. వివాహాన్ని గూర్చి నీ అభిప్రాయమేమిటో నేను అర్థంచేసుకున్నాను. నీవంటే నాకు సానుభూతి వుంది. మీ డాడీకు నీమీద పిచ్చిప్రేమ. అంచేత తన ఏకైక పుత్రికవైన నీవు సుఖపడాలనే ఆయన తహతహ. నీ ప్రియమైన ఈ తగాదాకంతకూ కారకుణ్ణి నేనే. నేను క్షమార్పణ కోరుకుంటున్నాను. ప్రస్తుతము నేను నిన్ను వివాహమాడడానికి అర్హుణ్ణి కాదని గుర్తిస్తున్నాను. సంపదనుబట్టి కాక అర్హతనుబట్టి నేను పొందకలిగేదాకా సహనభావంతో నిరీక్షిస్తు వుంటాను.

శోభ : (ఆశ్చర్యంతో) రవీందర్! నీవు మానవతాదృక్పథంలో సమస్యను అర్థంచేసుకొని చేపట్టినందుకు నేను సంతోషిస్తున్నాను. నీ యత్నంలో నిన్ను ప్రోత్సహించడానికి నేనూ ప్రయత్నిస్తా. కాని ప్రస్తుతానికి మాత్రం మనం స్నేహితులుగా మాత్రమే వుందాం,

రవీందర్; (ఉల్లాసంతో) శోభా! నేను నీతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. (ఆశా మనోహర్‌లతో మీరుభయులు కూడ వివాహం చేసుకొనడానికిముందు పరస్పర సదవగాహన కోసం యత్నించండి.

(తనఅహం దెబ్బతిన్నందుకు ఇంకా బాధపడుతూ లాల్ కొంచెం మారంగా నిలబడి వున్నాడు. ఈ సరికి చల్లబడిపోయిన శోభ ఇంకా అసహనంగానేవున్న తండ్రి దగ్గరకు వెళ్ళుతుంది)

శోభ : (తండ్రిచేయి పట్టుకుని) డాడీ! జరిగినదానికి నేను చాలా చింతిస్తున్నాను. నన్ను క్షమించు.

లాల్ : (సంతోషంతో పొంగిపోతూ) నాముద్దుబిడ్డా (చేయిచాచి ఆమెను పట్టుకుని) నువ్వు అప్సరసలా ఎంత అందంగా వున్నావు?

ఇప్పుడు నిన్ను చూస్తుంటే మీ అన్న నావృత్తిపథిలో మెరుస్తోంది (నవ్వుతూ) మీ నాన్న మంచివాడు కాదు. అతణ్ణి అనుసరించకు. (ఇతరులతో) ఈ సంతోష సమయాన్ని మనం ఎలా జరుపుకుందాం.

మనోహర్ : బేష్. నేను కొన్ని పానీయాలు తెస్తాను.

(అతను సహోల్లాసంతో అక్కడనుండి వెళ్తాడు)

ఆశ : (శోభచెవిలో) అతనుచాలా మంచివాడు కదూ!

శోభ : (నవ్వుతూ) అయితే నీకు ఇదివరకే అతనిమీద మోజున్నదన్నమాట. ఓయిదేవుడా! కాని అమ్మాయ్! మరీ తొందరపడకు. నెమ్మదిగా ముందడుగువెయ్యి.

(చక్కని దుస్తుల్లో ముచ్చటగావున్న ఒకనౌకరు ద్రాక్షరసం తెస్తాడు అతని అనంతరం మనోహర్ వస్తాడు. శోభకుతొలిగా ఆమె ఆరోగ్యన్ని ఆకాంక్షిస్తు ద్రాక్షరసం అందిస్తాడు.)

(అందరూ, ,శోభ స్వాస్థ్యంకోసం, ఆనిముక్త కంఠంతో అభినందిస్తారు.)

కొన్ని గంటల తర్వాత సాయంత్రం నాలుగవుతుంది. సురేశ్ ప్రేమతో తన డ్రాయింగ్ రూమ్‌లో వున్నాడు. ఎవరో తలుపు మృదువుగా తట్టిన చప్పుడవుతుంది. రేఖా-రమేశ్ ఉల్లాసంగా లోపలికి వస్తారు. రేఖ ప్రేమ దగ్గరకు పరుగు పరుగున పోయి కౌగిలించు కుంటుంది సురేశ్ రమేశ్‌తో కరచాలనం చేస్తాడు. అందరూ కూర్చుంటారు.

రమేశ్ . ఎలావున్నారు?

సురేశ్ : బాగానేవున్నా.

రేఖ : (ప్రేమవైపిరో) వచ్చేవారం నేనూ, రమేశ్ పెళ్ళిచేసుకో బోతున్నాం.

ప్రేమ : (మహోల్లాసంతో) అద్భుతం. నాకెంతో సంతోషంగా వుంది సురేశ్! రేఖా, రమేశ్ పెళ్ళిచేసు కుంటున్నారు, చాలా బాగుంది కదూ?

సురేశ్ : ఓ-చాలా బాగుంది. (రేఖా రమేశ్‌లకు) మీకు నాహార్దిక శుభాభివందనాలు.

రమేశ్ : (ప్రేమా సురేశ్‌ల వంక చూసి) మీ ఇద్దరి సంగతి ఏమిటి? మీ వివాహం ఎప్పుడు?

ప్రేమ : (దిగులుగా) మేం కొంచెం చిక్కుల్లో పడ్డాం.

రమేశ్ : మీరేమీ పోట్లాడుకోలేదనుకుంటా.

ప్రేమ : లేదు. అటువంటిదేమీ లేదు. మాలో ఏ కలతలూ లేవు

రమేశ్ : ఇక....

ప్రేమ : లాబ్ దగ్గరనుండి ఇప్పుడే ఉత్తరం వచ్చింది సురేశ్‌ను ఉద్యోగంలో నుంచి తీసివేసినట్లు.

రమేశ్ : (ఆశ్చర్యంతో) నిజంగానా?

ప్రేమ : ఔను.

రమేశ్ : ప్రేమా, నేను ఎంతో చింతిస్తున్నాను. కాని అతణ్ణి ఎందుకు తీసివేసినట్లో?

ప్రేమ : తనకు మూర్తి శోధను వలలో వేసుకునేందుకు సురేశ్ యత్నిస్తున్నాడని లాబ్ అనుమానం.

రమేశ్ : సిగ్గుచేటు. అతను అతను అలా ఎందుకు అభిప్రాయ పడాలి?

సురేశ్ : దానికి మనం అంత తలబద్దలు కొట్టుకోవడం దేనికి పోనివ్వండి. టీ సంగతి ఏమిటి? ప్రేమా నువ్వువెళ్ళి అదేదో చూడు.

(ప్రేమ నౌకరుకు టీ తెమ్మని చెప్పడానికి లోపలకు వెళ్ళుతుంది)

రమేశ్ : సురేశ్ నీవు పూర్తిగా మారిపోతున్నావు. ఈ దిక్కుమాలిన ప్రపంచంలో న్యాయంగా వుండడం నిష్ప్రయోజనం.

సురేశ్ : అలాఅనకు. ప్రపంచంలో న్యాయం లేక పోవడ మేమిటి? వుంది. దాన్ని మనం కాదనలేం. మంచీ చెడూ సమానంగా వుంటాయి.

రమేశ్ : అయితే నీకిప్పుడు జరిగిన అన్యాయాన్ని ఎలా సమర్థించ గలవు?

ప్రేమ : (తిరిగి వస్తుంది)

సురేశ్ : జరిగినదాన్ని గూర్చి నేనేమీ బాధపడడం లేదు. ఇవ్వాళ నన్నొకడు వంచిస్తే రేపు అతణ్ణి మరొకడు వంచిస్తాడు. మన మందఱమూ విశ్వ తత్వాన్ని అంగీకరిస్తాం. మనమెవ్వరమూ సహజంగా అన్యాయాన్ని సహించలేం.

రేఖ : అయితే ప్రపంచంలో అసలు దుర్న్యాయం అనేది ఎందుకుండాలి?

సురేశ్ : నేరం చేసేవాడిలో కూడా న్యాయగుణం వుంటుంది. నీదృష్టిలో అది అంత బద్ధంగా తోచవచ్చు. కాని న్యాయం అంటే అతనికి కూడా లక్ష్యం వుంటుంది. లోకమో లేక తనకు ప్రేమపాత్రమైన వ్యక్తో తనను అన్యాయం చేసినట్లు అతను భావిస్తాడు. దాంతో సహనం కోల్పోయి ఏదో దురంతానికి పాల్పడతాడు.

రమేశ్ : ఒక్కొక్కప్పుడు నేరం చేసినవాడు శిక్ష తప్పించుకొనడం కూడా కద్దు.

సురేశ్ : ఔను అది అసంభవం కాదు. మానవునిలో సహజంగా వున్న న్యాయదృష్టి తనదుష్కృత్యాలను తానే ఒప్పించుకొనేలా చేస్తుంది. నేర స్వభావంగల వాడుకూడా న్యాయానికి భయపడతాడు. అందుచేతనే అతను ఆత్మ హత్యకు పాల్పడి తనను తానే శిక్షించుకుంటాడు.

ప్రేమ : (నవ్వి) ప్రతిదాన్ని సమర్థించగల శక్తి నీకుందని నాకు తెలుసు.

రమేశ్ : (ప్రేమతో) అతనెప్పుడూ కలలుకంటూ వుంటాడు. అందులో సందేహం ఏమీలేదు. ఐతేతమాషా మనిషి. అపరాధికూడా అందరిలాంటి సాధారణ వ్యక్తి అనే అతనివిశ్వాసం.

సురేశ్ : (గట్టిగా) ఔను. అతనూ అందరి లాంటివాడే. అతను మనందరితో పాటు సామాన్యమైన వ్యక్తే. అందులో వింత ఏమీలేదు.

(నౌకరు ఒకట్రేలో కప్పులూ సాసర్లు తెచ్చి ఒక టేబిల్ మీద టీ వుంచి వెళ్ళిపోతాడు)

ప్రేమ : మనం టీ తీసుకుందాం.

(టేబిల్‌దగ్గర అందరూ కూర్చుండి టీ, బిస్కట్లు తీసుకుంటారు రేఖా, ప్రేమ సాయం చేస్తారు)

రేఖ : (టీ చప్పరిస్తు) ఔనంటే కాదనీ కాదంటే ఔననీ వాదించడం చాలా సులభమని నాకు తెలుసు. కాని సురేశ్! నీవిప్పుదేమి చెయ్యాలనుకుంటున్నావ్? లాల్ నిన్ను ఉద్యోగం నుండి తీసివేసినందుకు నీవతణ్ణి ద్వేషించడం లేదా?

సురేశ్ : (మొండిగా) నేనెందుకు ద్వేషించాలి. అది కాకపోతే నాకు ఇంకో చోటే ఏదైనా ఉద్యోగం వస్తుంది. మనలో యోగ్యత వుండాలి కాని మనం ఎక్కడైనా చెలామణీ కాగలం.

రేఖ : (అసహనంగా) జీవితంపట్ల నీకున్న విరక్తతను నేను మెచ్చుకోలేకుండా వున్నాను. ప్రపంచంలో అన్యాయం, అక్రమం వుందని నీవెందు కంగీకరించవు?

సురేశ్ : నేను అంగీకరించను. అంగీకరించలేను.

రమేశ్ : అయితే లాల్ నిన్నెందుకు శంకించాడో చెప్పు.

సురేశ్ : (ప్రేమ వంక చూచి నవ్వుతూ) ఈ మధ్య శోభ నన్ను వివాహమాడతానన్నది. నన్ను ఒప్పించడానికి సర్వశక్తులూ వినియోగించింది.

రమేశ్ : (ఉడికిస్తు) నీవు నిరాకరించావు. ఏమి తెలివోయ్! ఒక లక్షాధి కారిణి నిన్ను ప్రేమించి పెండ్లిచేసు కుంటాననడమా! నీవు నిరాకరించడమా? భేష్. ఇది మానవ సమాజానికే సిగ్గుచేటు. జీవితాన్ని అనుభవించడం చేతకాని నీవంటి వాళ్ళు అసలు ప్రపంచంలో ఎందుకు పుట్టినట్లో?

సురేశ్ : పరిహాసం చాలించు.

రమేశ్ : లేదు. నేను పరిహాసానికి అనడంలేదు. నిజంగా మనస్ఫూర్తిగనే అంటున్నాను నీవొక అదృష్ట శాలివైన మూర్ఖుడవు.

ప్రేమ : (ఆశ్చర్యంతో) సురేశ్ శోభప్రతిపాదనను అంగీకరించాల్సిందని నీఅభిప్రాయం?

రమేశ్ : (పరిహాసంగా) ఔను. మనకు కావలసింది ఇంకేమిటి? నాకో లక్షాధి కారిణిని చూపెట్టు. ఆమెను పెండ్లాడ డానికి నేనే మొట్ట మొదటివాణ్ణిగా నిలబడతాను.

రేఖ : ఏయ్, రమేశ్. జాగ్రత్త. నీవు బుద్ధిలేకుండా మట్లాడుతున్నావు. లక్షాధి కారిణి కోసం నీవు నన్ను విడిచిపెట్టలేవు.

రమేశ్ : (ఆమెను ఉడికిస్తూ) తప్పక విడిచిపెట్టాను. రేఖా, నేను సురేశ్‌లాగా కోఅంటే కోఅనడానికి కోయిలను కాను. నాకు డబ్బే సర్వస్వం, డబ్బుంటే జీవితాన్ని అద్భుతంగా గడుపుతాను. ప్రపంచమంతా పర్యటిస్తాను. దర్శనీయ ప్రదేశాలన్నీచూచి ఆనందిస్తాను. అదీ నాకు జీవితమంటే. అలసంగావుండే ఈ నియత చర్యకాదు.

సురేశ్ : (నవ్వుతూ) రమేశ్. నీవు ఇంతమహా వ్యక్తివని నాకు తెలియదు. ఎంత చక్కని ఊహలు? కాని నేచెపుతున్నావిను. జీవితం అంటే వినోదాలతో కూడిన తిరునాళ్ళ వంటిదికాదు. దానికో లక్ష్యంవుంది. ఒక ప్రయోజనంవుంది. ఆలక్ష్యాన్ని మనలో ప్రతిఒక్కడూ సాధించాలి. జీవితాన్ని మనం తేలిగ్గా తీసుకొనడానికి వీల్లేదు. జీవితంలో చివరిక్షణం దాకా మనం పోరాడుతూనే వుండాలి. హృదయాన్ని జలదరింప జేసే ఎడతెగని ఆనందం కూడా అలసంగా దుస్సహంగానే వుంటుంది. జీవితంలో తటస్థించే నష్టాలను లోపాలను కూడ మనం అంగీకరించి వ్యక్తిగతమైన ప్రయత్నాలద్వారా వాటినికూడా సద్వినియోగపరచు కోవాలి.

ప్రేమ : సురేశ్. నేను నీతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కాని ఎవ్వరూ కేవలం డబ్బుకోసమే వివాహమాడరు.

రమేశ్ : డబ్బుకోసం కాకపోతే వివాహం చేసికొన్న సుఖమే ముంది? అదోవ్యాపారం. డబ్బుగల ఆడది దొరికితే మగవాడికి ఇంకేం కావాలి?

రేఖ : ఇంత దురంతమా?

సురేశ్ : రమేశ్ నీఊహలు నాకు బాగా తెలుసు. నీవంటేనాకు సానుభూతివుంది.

రమేశ్ : నాకు సానుభూతి చూపిస్తున్నావా? జీవితం అంటే నీకు పిచ్చి పిచ్చి వూహలకు నీకునేను చూపించాలి సానుభూతిని.

సురేశ్ : రమేశ్, చాలామంది డబ్బుకు ఆశపడి పెండ్లిచేసుకుంటారనడం సమంజసం కావచ్చు. కాని మానవునకు అనివార్యమైన కోరిక వుంటుంది. ఎవరినైనా ప్రేమించడమూ— స్వార్థాన్ని నిర్జించడమూను బహుశా సంతానరూపంలో వివాహానంతరమైనా అది వ్యక్తం కావచ్చు. ప్రేమ అనేది ఒక ఉదాత్తగుణం. దాన్ని ఎవ్వడూ కాదనలేడు. ఈగుణం దొంగల్లోకూడా వుంటుంది.

రమేశ్ : దొంగల్లోనా? హాస్యాస్పదం; వాళ్లలో ప్రేమభావమే వుంటే అసలు వాళ్ళుదొంగతనం ఎందుకు చేస్తారు?

సురేశ్ : వాడికి డబ్బులేదుగనక చేస్తాడు. తాను పేదవాడుగా వుండడానికి సంఘంలో పెద్దలు చేసిన అన్యాయమే కారణమని నాభావన. కాని అతనిలోనూ ప్రేమభావం వుంటుంది. అతను ప్రేమించేది మానవుణ్ణి కాకపోవచ్చు. అది ఓ కుక్కయినా లేక ఇంకో పెంపుడు జంతువైనా సరే అయి యుండొచ్చు.

ప్రేమ : అతని ఊహలకు అతణ్ణి వదిలెయ్యండి. అతనితో వాదించడం దుర్ఘటం. సోఫామీదకు పోయి కూర్చుందాం పదండి.

(వాళ్ళందరూ వెళ్ళి సోఫాలమీద కూర్చుంటారు)

రేఖ ; ఈ సాయంత్రం మనకు సరదాగానే కాలక్షేపం అయింది.

ప్రేమ : ఔను. సంభాషణ ఉత్తేజకంగా వుంది. సురేశ్‌తో వచ్చిన బాధంతా ఏమిటంటే అతనేదో స్వాప్నిక జగత్తులో విహరిస్తు వుంటాడు వాస్తవికతకు ఎప్పుడూ దూరంగా వుంటాడు.

రేఖా : రమేశ్‌తో వచ్చినబాధ ఏమిటంటే ఆతను మితి మీరిన వ్యవహార జ్ఞానం కలవాడు.

ప్రేమ : (నవ్వుతూ) మనం ఏదో మధ్యదారి తొక్కుదాం. మనం కేవలం స్వర్గలోకంలో వుండలేం.

రేఖా, సత్యం-శివం-సుందరం లాంటి జీవిత సత్యాలను కూడా మనం కాదనలేం. ప్రపంచంలో ధనమే సర్వస్వం కాదు. కేవలం ధనానికి దాసిలాగ్గే ప్రపంచం పట్ల నీచం.

(సురేశ్, రమేశ్ నవ్వుకుంటారు)

సురేశ్ : మాకు మార్గదర్శకులుగా మీవంటి సంస్కారం గల ఆడవాళ్ళుండాలి.

రమేశ్ : (తమాషాకోసం అలాగే గాంభీర్యాన్ని కనబరుస్తూ కాని నేను నావ్యూహాలను అణుమాత్రం కూడా మార్చుకోను. నాదృష్టిలో విలువయిన దొక్కటేవుంది. అది డబ్బు వల్ల లభించే భౌతిక సుగుణాలు సిద్ధాంత పరమైన ఊహలు నేను సహించలేను. ఒక ఉదాహరణ చెపుతాను వినండి. నాకు అన్యాయం చేసినవాడు ఏదో రోజున దానికి తగిన ప్రతిక్రియ చేస్తాడనే ఊహనాకు అంగీ కార్యంకాదు. అలాఅని అన్యాయం చేసిన వాడికి తగినబుద్ధి చెప్పకుండా విడిచిపెట్టడం అవివేకం.

సురేశ్ : లేదు. నీవు బాధపడుతున్నావు. నీవు నావాదనలను సరిగా అర్థంచేసుకోలేదు మనం చేసిన దుష్కృత్యాలకు అనుగుణమైన శిక్ష మనకు ఎప్పుడూ తప్పదు. నియమ యోగమూ వికృతమూ అయిన ప్రతివానినీ న్యాయమే నిర్మూలిస్తుంది.

రమేశ్. భేష్ ఇంకా....(వ్యంగ్యంగా నవ్వుతాడు)

(బయట తలుపు చప్పుడవుతుంది. ఆశ లోపలికి తోసుకుని రావడం చూచి అందరూ ఆశ్చర్యపోతారు)

సురేశ్ : హల్లో! ఆశా! నిన్ను చూడడానికి సంతోషంగావుంది

ఆశ : నేను నీకో మంచివార్త తీసుకుని వచ్చాను.

సురేశ్ : (ఆశ్చర్యపడి లక్షాధికారి దగ్గరనుండి ;మంచివార్త నమ్మను.

ప్రేమ : వ్యంగ్యంగా కొద్ది గంటల క్రితం అదే మాట అంది.

ఆశ : అదికాదు, ఇప్పుడు నీవు ఆహ్లాదాన్ని కలిగించే ఆశ్చర్యకరవిషయం వింటావు

రేఖా : ఏదో ఆశగానే వుంది!

ఆశ : ఔను. నిజంగా అది ఆశాజనకమైనదే. లాల్ నిన్ను ఉద్యోగం నుండి తీసివేసినట్లు కోకిలకు తెలిసింది. ఆమె చాలా బాధపడ్డది. తిరిగి నిన్ను తీసుకుని నీ ఉద్యోగంలో చేర్చుకుంటేనే తప్ప అతని ముఖంచూడనన్నది. ఇకచేసేది ఏమీలేక అతని నిన్ను మళ్ళీ తన కార్యదర్శిగా తీసుకోవడానికి అంగీకరించాడు.

రమేశ్ : సురేశ్! నీవు అదృష్టవంతుడవు.

ఆశ : కోకిల ఆవార్తవిని ఆనందించింది. వెంటనేవెళ్ళి నన్ను నీకు చెప్పమంది.

సురేశ్ : ఆమె నిజంగా కరుణాస్వభావం కలది. ఆశా! నీకు ధన్యవాదాలు.

(అతను ఆనందంతో ఇంటు మింటు గంతులేస్తాడు. రమేశ్ వంక అతను విజయగర్వంతో చూస్తాడు. ప్రేమ నవ్వుతూ సురేశ్ వంక వింతంగా చూస్తుంది)

